



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

గురువారం | 5 జూన్ 2025 | హైదరాబాద్

సంపుటి 18 | సంచిక 223

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్

నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్

కరెంట్ అఫైర్స్

నమూనా ప్రశ్నాపత్రాలు

విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - వసంత ఋతువు, జ్యేష్ఠ శుద్ధ అష్టమి రా.12.44, పుబ్బ తె.3.52 వర్జ్యం ఉ.11.02 నుంచి 12.43 వరకు
రాహుకాలం మ.3.00 నుంచి 4.30 వరకు దుర్ముహూర్తం ఉ.8.03 నుంచి 8.55 వరకు తిరిగి రా.10.51 నుంచి 11.35 వరకు

## ఉద్యోగుల సమస్యల పరిష్కారం
# మా బాధ్యత



2 లో

- రేపు క్యాబినెట్ సమావేశంలో నివేదిక సమర్పిస్తాం, పరిష్కారం కనుగొంటాం
- ఉద్యోగ సంఘాల జేఏసీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

ఉద్యోగుల సమస్యల పరిష్కారం మా ప్రభుత్వం బాధ్యత, సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కరించాలని సీఎం రేవంత్ రెడ్డి మంత్రుల సబ్ కమిటీని, అధికారుల కమిటీని నియమించారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో సబ్ కమిటీ సభ్యులు మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు కేశవరావు తదితరులతో కలిసి సమావేశంలో పాల్గొన్నారు. ఉద్యోగుల సమస్యలపై మీ అందరితో చర్చించి సాధ్యమైనంత త్వరగా సమస్యల పరిష్కారానికి సానుకూలంగా నిర్ణయం తీసుకునే విధంగా సీఎం రేవంత్ రెడ్డి మంత్రుల కమిటీకి సూచించారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఉద్యోగుల సమస్యలపై నియమించిన త్రీమెన్ కమిటీ ఉద్యోగ సంఘాలతో పలుమార్లు సమావేశమై విజ్ఞప్తులను స్వీకరించారు.

## అవినీతి వల్ల న్యాయవ్యవస్థపై విశ్వాసం పోతుంది



6 లో

- న్యాయవ్యవస్థ చట్టబద్ధత, ప్రజా విశ్వాసాన్ని కాపాడుకోవడం రౌండ్ టేబుల్లో సిజేఐ
- పదవీ విరమణ అనంతరం న్యాయమూర్తులు పదవులు స్వీకరించడంపై వ్యాఖ్యలు
- సీజే బీఆర్ గవాయ్

## విషాదంగా మారిన విక్టరీ వేడుక

- తరలివచ్చిన ఆర్సీబీ అభిమాన తరంగం
- తొక్కిసలాటతో 11 మంది మృతి - పలువురికి గాయాలు
- క్షమాపణలు చెప్పిన కర్నాటక సిఎం, డిప్యూటి సిఎంలు



7 లో

18 ఏళ్ల తర్వాత ఐపీఎల్ ట్రోఫీ గెలుచుకున్న ఆర్సీబీ సంబరాలు చేసుకుంటోంది. ట్రోఫీతో అహ్మదాబాద్ నుంచి వచ్చిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు టీంకు గ్రాండ్ వెల్కమ్ లభించింది. అయితే ఈ సెలబ్రేషన్స్‌లో అపశ్రుతి చోటు చేసుకుంది. సంబరాలు జరుగుతున్న చిన్నస్వామి స్టేడియంలో తొక్కిసలాట జరిగింది. ఈ దుర్ఘటనలో 11 మంది మృతి చెందారు.

## చిన్నస్వామి తొక్కిసలాట ఘటన మృతులకు
# ప్రధాని మోడీ సంతాపం

- బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని ప్రధాని మోడీ భరోసా
- బెంగళూరు చిన్నస్వామి స్టేడియం వద్ద ఆర్సీబీ విజయోత్సవాల్లో అపశ్రుతి
- అభిమానుల తొక్కిసలాటలో 11 మంది మృతి, 50 మందికి పైగా తీవ్రగాయాలు
- స్టేడియం గేటు-2 వద్ద ఒక్కసారిగా తోసుకురావడంతో ఘటన
- ప్రభుత్వ వైఫల్యమే కారణమని బీజేపీ తీవ్ర ఆరోపణ

ఐపీఎల్ 2025 ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగ విక్టరీ వేడుకలు ఈ సందర్భంగా చిన్నస్వామి స్టేడియంలో ఏర్పాటు చేసిన వేడుకలు చూడటానికి అభిమానులు భారీగా తరలి వచ్చారు. దీంతో గ్రౌండ్ గేట్ల దగ్గర జరిగిన తొక్కిసలాటలో 11 మంది మృా ఎతి చెందగా మరో 50 మందికి పైగా గాయపడ్డారు. ఈ ఘటనపై భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ స్పందించారు. ఇక, బెంగళూరులో జరిగిన తొక్కిసలాటలో 11 మంది మృాఎతి చెందడం పట్ల ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.



6 లో


సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్


## జూన్ 15న కరీంనగర్‌లో పాటల పల్లకి



3 లో

జూన్ 15వ తేదీన కరీంనగర్‌లో పాటల పల్లకి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కవి గాయకులు నేర్నాల కిషోర్ తెలిపారు.జూన్ 15 తారీఖున కరీంనగర్ కళాభారతిలో జరగబోయే పాటల పల్లకిలో 12 గంటలు కార్యక్రమానికి రాష్ట్ర రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ పాటల పల్లకి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున కవులు, కళాకారులు పాల్గొననున్నారు.

## కాళేశ్వరం కమిషన్ కాదు
# అది కాంగ్రెస్ కమిషన్

- కేసీఆర్‌ను బద్నాం చేసేందుకే కాళేశ్వరం కమిషన్
- చంద్రబాబు కాలర్ ఎగరేస్తుంటే మీకు ధైర్యం రావడం లేదా?
- లేఖ రాయడానికి సీఎం రేవంత్ రెడ్డికి ఎందుకు ధైర్యం రావడం లేదు
- ఇందిరా పార్క్ ధర్నాలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



3 లో

## జిల్లాకు కొత్త
# భవనాలు

- రెండు ఆర్డీవో, ఐదు తహసీల్దార్ కార్యాలయాల నిర్మాణం
- రూ.24.50 కోట్లతో ప్రతిపాదించిన ఆర్ అండ్ బీ
- తీరనున్న ప్రజల ఇబ్బందులు

రెవెన్యూ కార్యాలయాలకు భవనాల్లేక ప్రజలు, సిబ్బంది పడుతున్న ఇబ్బందులు ఇక తొలగిపోనున్నాయి. రూ.24.50 కోట్లతో జిల్లాలోని రెండు ఆర్డీవో, ఐదు తహసీల్దార్ కార్యాలయాలకు నూతన భవనాలు నిర్మించాలని ఆర్‌అండ్బీ శాఖ ప్రతిపాదించింది. రూపొందించిన అంచనాలను ప్రభుత్వానికి నివేదించింది. దీంతో అనుమతులు, నిధుల మంజూరు జరిగిన వెంటనే కార్యాలయాల నిర్మాణ పనులు చేపట్టాలని ఆర్‌అండ్బీ అధికారులు భావిస్తున్నారు.

2 లో

## తెలుగు రాష్ట్రాలలో
# కోవిడ్ కలకలం



2 లో

తెలుగు రాష్ట్రాలలో కరోనా కలకలం రేపుతోంది. తాజాగా కర్నూలు జిల్లాలో మరో ఇద్దరికి కోవిడ్ పాజిటివ్ నిర్ధారణ అయింది. దీంతో కోవిడ్ కేసుల సంఖ్య మూడుకు చేరింది. అలాగే తెలంగాణలోని వరంగల్ ఎంజీఎం సమీపంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో మంగళవారం ఆరు కరోనా పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. దేశంలో కోవిడ్ కేసులు మళ్లీ కలకలం రేపుతున్నాయి. తాజాగా దేశంలోని పలు రాష్ట్రాల్లో కరోనా పాజిటివ్ కేసులు వెలుగుచూస్తున్నాయి. కోవిడ్ కొత్త వేరియంట్లు ఎన్బీ.1.8.1, ఎల్ఎఫ్.7లను భారత్లో గుర్తించినట్లు ఇండియన్ సార్స్-కోవ్-2 జీనోమిక్స్ కన్సార్టియం ఇదివరకే వెల్లడించింది.

## అంతా ఇంతే!



సారు పేరు మరిచిపోవద్దని నోటీసులు ఇచ్చారేమో..

## 42 శాతంకు రిజర్వేషన్లను పెంచిన తర్వాతే
# స్థానిక ఎన్నికలు జరపాలి

- రాజకీయ పార్టీలు ప్రతి పక్షాలు బీసీలకు మద్దతు ఇవ్వాలి
- ఉద్యమాలకు సిద్ధంగా ఉండండి
- 14 కుల సంఘాలు పిలుపు ముఖ్యమంత్రి లేఖ



2 లో

స్థానిక సంస్థలలో బి.సి రిజర్వేషన్లను 42 శాతంకు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేయాలని లేకపోతే పెద్ద యెత్తున ఆందోళన చేస్తామని ఊరు వాడ లో ఉద్యమం చేస్తామని రాజ్యసభ్యులు, జాతీయ బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్. కృాఎష్ణయ్య హెచ్చరించారు. ఒక వేళ పెంచకపోతే గ్రామ స్థాయి నుంచి ఉద్యమాలకు సిద్దంగా యుండాలని బి.సి ప్రజలకు పిలుపు నిచ్చారు. 42 శాతంకు పెంచిన తరువాతే ఎన్నికలు జరపాలని ఈ రోజు విద్యానగర్ బి.సి భవన్ లో 14 బి.సి సంఘాలు సమావేశమై ముఖ్యమంత్రికి లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు.వాస్తవంగా దాదాపు 12 నెలల క్రితం జరగవలసిన ఎన్నికలు బీసీ రిజర్వేషన్ గురించి వాయిదా మీద వాయిదా పడుతూ జాప్యం జరుగుతుంది.

## వైద్య సేవలకు అంతరాయం
# కలగవద్దు

రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హైదరాబాదులోని సచివాలయంలో ప్రభుత్వ ఆసుపత్రులలో నిరంతరం విద్యుత్తు సరఫరాపై ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యవసర వైద్య సేవలకు అంతరాయం కలగకుండా నిరంతరం విద్యుత్తు సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులకు దిశా నిర్దేశం చేశారు.



2 లో

## జులైలో పార్లమెంటు వర్షాకాల
# సమావేశాలు



పార్లమెంటు వర్షాకాల సమావేశాల తేదీలు ఖరారయ్యాయి. జులై 21 నుంచి ఆగస్టు 12 వరకు జరగనున్నాయి. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలోని పార్లమెంటరీ వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశమై వర్షాకాల సమావేశాల తేదీలను ఖరారు చేసింది. ఈ మేరకు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు బుధవారం వెల్లడించారు.

వివరాలు-6లో



# వైద్య సేవలకు విద్యుత్ అంతరాయం కలగవద్దు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హైదరాబాదులోని సచివాలయంలో ప్రభుత్వ ఆసుపత్రులలో నిరంతర విద్యుత్ సరఫరాపై ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యవసర వైద్య సేవలకు అంతరాయం కలగకుండా నిరంతరం విద్యుత్తు సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రస్తుతం ఉన్న విద్యుత్ ఉత్పత్తి జనరేటర్ ల పనితీరు వాటి సామర్థ్యం పై చర్చించారు, రాష్ట్రవ్యాప్తంగా జనరేటర్ సౌకర్యం లేని ఆసుపత్రులలో ఆటోమేటెడ్ జనరేటర్ లను సమకూర్చుకోవడానికి మంత్రి ఆదేశాలు జారీ చేశారు. ఆస్పత్రులలో విద్యుత్ నిర్వహణ కోసం తాత్కాలిక పద్ధతిలో ఎలక్ట్రికల్ ఇంజనీర్ లను నియమించుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. విద్యుత్ సరఫరా అవసరమైన అత్యవసర పరికరాలను, సామాగ్రిని అందుబాటులో ఉంచుకోవాలని మంత్రి దిశా నిర్దేశం చేశారు. ఆస్పత్రులలో నిరంతరం విద్యుత్ సౌకర్యం ఉండేలా చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ సూచించారు. జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రి లలో నిరంతరం విద్యుత్ సరఫరా జరిగేలా జిల్లా వైద్య శాఖ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు సమన్వయం చేసుకోవాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ సూచించారు. అనంతరం, సమీక్షలో భాగంగా వర్షాకాలం ను దృష్టిలో పెట్టుకొని సీజనల్ వ్యాధుల నిర్మూలన కు ముందస్తు చర్యలు తీసుకోవాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో సీజనల్ వ్యాధుల నిర్మూలనకు అవసరమైన మందులు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్రంలో మందుల కొరత లేకుండా లేకుండా అవసరమైన మందులను కొనుగోలు చేయాలన్నారు మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో రాష్ట్ర వైద్యారోగ్య శాఖ ప్రభుత్వ కార్యదర్శి డా. క్రిస్టినా చోంగ్తు, ఎన్హెచ్ఎం ఎండి ముఖ్ అలీ, ఎన్పీడీసీఎల్ ఎండి వరుణ్ రెడ్డి, టీజీ ఎమ్ఎస్ఐడిసి ఎండి ఫణీంద్ర రెడ్డి, కాళోజి నారాయణరావు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ నందకుమార్ రెడ్డి, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డా. నరేంద్ర కుమార్, టీవీవీపి కమిషనర్ డా. అజయ్ కుమార్ లు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారం మా బాధ్యత



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఉద్యోగుల సమస్యల పరిష్కారం మా ప్రభుత్వం బాధ్యత, సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కరించాలని సీఎం రేవంత్ రెడ్డి మంత్రుల సబ్ కమిటీని, అధికారుల కమిటీని నియమించారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో సబ్ కమిటీ సభ్యులు మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు కేశవరావు తదితరులతో కలిసి సమావేశంలో పాల్గొన్నారు. ఉద్యోగుల సమస్యలపై మీ అందరితో

● రేపు క్యాబినెట్ సమావేశంలో నివేదిక సమర్పిస్తాం, పరిష్కారం కనుగొంటాం ● ఉద్యోగ సంఘాల జేఏసీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

చర్చించి సాధ్యమైనంత త్వరగా సమస్యల పరిష్కారానికి సానుకూలంగా నిర్ణయం తీసుకునే విధంగా సీఎం రేవంత్ రెడ్డి మంత్రుల కమిటీకి సూచించారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఉద్యోగుల సమస్యలపై నియమించిన త్రీమెన్ కమిటీ ఉద్యోగ సంఘాలతో పలుమార్లు సమావేశమై విజ్ఞప్తులను స్వీకరించారు. మీ వద్ద స్వీకరించిన సమాచారాన్ని కమిటీకి పలు దఫాలుగా వివరించారు. గత కొన్ని సంవత్సరాలుగా బకాయిలు పేరుకుపోవడంతో అన్ని ఒకేసారి చేయలేకపోయాం, ఇక ఎక్కువ కాలం పెండింగ్లో పెట్టకుండా ఉద్యోగుల సమస్యలకు పరిష్కారం చూపాలనదే ప్రభుత్వ ఆలోచన అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఉద్యోగ సంఘాలకు వివరించారు. గురువారం క్యాబినెట్ సమావేశం నేపథ్యంలో అధికారుల నివేదికతో పాటు నేరుగా ఉద్యోగ సంఘాలతో చర్చించాలని నిర్ణయించినట్టు తెలిపారు. ఉద్యోగులు ప్రభుత్వంలో భాగస్వాములు గా ప్రజా ప్రభుత్వం భావిస్తుందని తెలిపారు. ప్రజలకు చేయాల్సిన పనులు, అందించాల్సిన సంక్షేమ కార్యక్రమాలు, ప్రభుత్వ ఆదాయం, వ్యయం వీటన్నిటితో పాటు ఉద్యోగ వ్యవస్థకు ఇవ్వాల్సినవి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతగా భావిస్తుందని డిప్యూటీ సీఎం వివరించారు. ఒకవైపు ప్రజలకు మరోవైపు ఉద్యోగులకు ఇబ్బందులు కలగకుండా కలిసి కూర్చుని చర్చించుకుని ముందుకు పోవాలన్న ఆలోచనతోనే క్యాబినెట్ సమావేశానికి ముందు ఉద్యోగ సంఘాలతో సమావేశమైనట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. గత పది సంవత్సరాల పాలనతో ఆర్థిక ఇబ్బందులు తలెత్తాయి అయినప్పటికీ ఉద్యోగులకు సాధ్యమైనంత మేరకు మేలు చేయాలి, వారి సమస్యలు పరిష్కరించాలన్న ఆలోచనలో భాగంగానే మా ప్రభుత్వం రాగానే మొదటి తారీకు నే జీతాలు చెల్లిస్తుందని, గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే, కొత్త పథకాలు పెద్ద సంఖ్యలో తీసుకువచ్చాం, విజయవంతంగా అమలు చేస్తున్నాం వీటికి తోడు ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించాలన్న తపనలో ప్రజా ప్రభుత్వం ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు. వనరులు సమకూర్చుకొని ప్రజలపై అదనంగా ఒక్క రూపాయి భారం పడకుండా ముందుకు పోతున్నాం అదే నేపథ్యంలో ఉద్యోగుల సంక్షేమం కోసం ఆర్థికపరమైన కసరత్తు చేస్తున్నాం ఈ కసరత్తు విజయవంతం కావాలని మనసున్న ప్రభుత్వం కోరుకుంటుందని వివరించారు. ఉద్యోగులకు మంచి చేయాలన్న ఆలోచనతోనే పలుమార్లు సమావేశాలు నిర్వహించామని వివరించారు. ప్రభుత్వ ఆదాయానికి ఖర్చుకు చేయాల్సిన పనులను బేరీజు వేసుకొని ఆర్థిక భారం ఉన్నప్పటికీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సీఎం రేవంత్ రెడ్డి బలంగా ఉన్నారని డిప్యూటీ సీఎం ఉద్యోగ సంఘాలకు భరోసా ఇచ్చారు. ఉద్యోగుల కుటుంబాల్లో పెళ్లిళ్లు, ఆసుపత్రుల ఖర్చులకు సంబంధించిన సమస్యలపై క్యాబినెట్ సహచరులం అంతర్గతంగా పలుమార్లు చర్చించుకున్నామని ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలన్న అంశంపై ఎవరికీ భిన్నాభిప్రాయం లేదని తెలిపారు. గురువారం క్యాబినెట్ సమావేశం నేపథ్యంలో ఉద్యోగ సంఘాల సమస్యలపై ఏర్పాటు చేసిన అధికారుల త్రీ మెన్ కమిటీ, ఆర్థిక శాఖ, ఇతర అధికారులతో చర్చించి ఒక నివేదిక రూపొందించి క్యాబినెట్ కు నివేదిస్తాం, పరిష్కారం కనుగొంటామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఉద్యోగ సంఘాల నేతలకు వివరించారు. సమావేశం లో అధికారులు నవీన్ మిట్టల్, లోకేష్ కుమార్, కృష్ణభాస్కర్, సందీప్ కుమార్ సుల్తానియా, మహేష్ దత్ ఎక్కా తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎంను కలిసిన అక్కినేని నాగార్జున



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను సినీ నటుడు అక్కినేని నాగార్జున కలిశారు.
తన చిన్న కుమారుడు అక్కినేని అఖిల్ వివాహ ఆహ్వాన పత్రికను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు కు అందిస్తున్న సినీ నటుడు అక్కినేని నాగార్జున.

## జూన్ 15న కరీంనగర్‌లో పాటల పల్లకి




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: జూన్ 15వ తేదీన కరీంనగర్‌లో పాటల పల్లకి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కవి గాయకులు నేర్నాల కిషోర్ తెలిపారు. జూన్ 15 తారీఖున కరీంనగర్ కళాభారతిలో జరగబోయే పాటల పల్లకిలో 12 గంటలు కార్యక్రమానికి రాష్ట్ర రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది.

ఈ పాటల పల్లకి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున కవులు, కళాకారులు పాల్గొననున్నారు. కరీంనగర్ కలెక్టరేట్ నుండి కళాభారతి వరకు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా బతుకమ్మలు కోలాటం ఒగ్గుడోలు,బోనాలు, డప్పులు అనేక కళారూపాలతో భారీ ఎత్తున ర్యాలీ ఉంటుందని ప్రముఖ కవి గాయకులు నేర్నాల కిషోర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సాంస్కృతిక సేన రాష్ట్ర అధ్యక్షులు చక్రాల రఘు గ్యార యాకన్న గడ్డమీద సంపత్ పొన్నాల విష్ణు నమిండ్ల అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

# టెక్నికల్ కోర్సులకు శిక్షణ దరఖాస్తులు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: యావత్ తెలంగాణ ఇంజనీర్లు (ఎలక్ట్రికల్ ఇంగినీరింగ్ లో డిగ్రీ లేదా డిప్లొమా) ఐ.టి.ఐ (ఎలక్ట్రీషియన్) అభ్యర్థులకు మనవి చేయుచూ ప్రభుత్వ తెలంగాణ ఎలక్ట్రికల్ లైసెన్సింగ్ బోర్డు కార్యదర్శి టీ కాంతారావు తెలియజేశారు. సూపర్ వైజర్ / వైర్ మెన్ పర్మిట్ కొరకు మొదటగా ప్రభుత్వ సంస్థ లో ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థ నందు ముందుగ అయిన సెయింటు జాన్ అంబులెన్స్ అసోసియేషన్, సుల్తాన్ బజార్, కోటి వారిచే జారి చేయబడిన పవర్ మెడిసిన్ మరియు ఫస్ట్ ఎయిడ్ సర్టిఫికేట్ ను పొంది పర్మిట్ కొరకు దరఖాస్తు చేసుకోవలసిందిగా తెలువు చున్నాము. దరకాస్తు చేసుకొనుటకు క్రిందిఅర్హతలు కలిగి ఉండవలెను. సూపర్ వైజర్ పర్మిట్ పొంధుటకు మినహాయింపు కోసం : ప్రభుత్వ గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం లేదా సంస్థ నుండి విద్యుత్ ఇంజినీరింగ్ లో డిగ్రీ మరియు డిప్లమా నందు ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులు, క్రింది పట్టిక లో తెలిపిన విధముగా విద్యుత్ ఇంజినీరింగ్ నందు కనీస అనుభవం కలిగి ఉండాలి.

సూపర్ వైజర్ పర్మిట్ మినహాయింవునకు కనీస వయో పరిమితి 22 మరియు గరిష్ట వయో పరిమితి 60 తెలియజేయడమైనది. వైర్ మెన్ పర్మిట్ మినహాయింవునకు వైర్ మెన్/ ఎలక్ట్రీషియన్ ట్రేడ్ లో గుర్తింపు పొందిన సంస్థ యొక్క పరిక్షలో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులు లేదా దానికి సమానమైన పరిక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులు కనీసం ఒక సంవత్సరము అనుభవం కలిగి ఉండవలెను. దరఖాస్తు చేసుకొనుటకు కనీస వయో పరిమితి 18 మరియు గరిష్ట వయో పరిమితి 60 తెలియజేయడమైనది.సూపర్ వైజర్ / వైర్ మెన్ పర్మిట్ పరిక్షకు హాజరు కావడానికి అడ్మీషన్ కోసం అభ్యర్థి కింది అర్హతలూ కలిగి ఉండవలెను. సూపర్ వైజర్ పరిక్షలో

| | |
|---|---|
| వోల్టేజి స్థాయి | డిగ్రీ హోల్డర్, డిప్లమా హోల్డర్ |
| | 1 సంవత్సరము |
| 2 సంవత్సరములు కే.వి. | 2 సంవత్సరములు |
| | 3 సంవత్సరములు |
| 132కే.వి. వరకు | 3 సంవత్సరములు |
| | 4 సంవత్సరములు |
| 132 కే.వి. మించి | 5 సంవత్సరములు |
| | 8 సంవత్సరములు |

ప్రవేశానికి అర్హత కోసం 10 వ తరగతిలో ఉత్తీర్ణత లేదా దానికి సమానమైన విద్యుత్ ఇన్స్టాలేషన్ పనుల సాధనలో 8 సంవత్సరముల కంటే తక్కువ అనుభవం కాకుండా లేదా ఐ.టి.ఐ వైర్ మెన్ / ఎలక్ట్రీషియన్ సర్టిఫికేట్ హోల్డర్, ఎలక్ట్రీషియన్ ఇంస్టాలేషన్ పనులలో 4 సంవత్సరముల కంటే తక్కువ అనుభవం కాకుండ ఉండవలెను.

విద్యుత్ కంట్రాక్టర్ ద్వారా జారీచేసిన అనుభవ పత్రాన్ని తెలంగాణ రాష్ట్ర ట్రాన్స్కో /జెన్కో/డిస్కం లలోని విద్యుత్ ఇంజనీర్ లేదా విద్యత్ తనికీ శాఖ లో వరుసగా అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్, ఉప విధుత్ తనిఖీ అధికారి స్థాయి కంటే తక్కువ కానీ వారు ధ్రువికరించబడి ఉండాలి. 1 వ, 2 వ సంవత్సరము అర్ధ భాగంలో జరిగే పరిక్షల కోసం సంవత్సరానికి జనవరి 1 లేదా జులై 1 నాటికి పరిక్ష కు హాజరు కావడానికి కనీస వయో పరిమితి 23 సంవత్సరాలు మరియు గరిష్ట వయో పరిమితి 60 సంవత్సరాలు. సూపర్ వైజర్ పర్మిట్ కోసం స్టేట్ బోర్డు అఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ వారు నిరవహించిన రాత పరీక్ష పేపర్ లో 20/50 మార్కులు మరియు ఓరల్తో సహ ప్రాక్టికల్ లో 50/100 మార్కులు సదించావలెను. వైర్ మెన్ పర్మిట్ పరిక్షలో ప్రవేశానికి అర్హతలు: 1. వైర్ మెన్ పర్మిట్ పరిక్షలో ప్రవేశం కోసం అభ్యర్థులు నాలుగు సంవత్సరముల అనుభవం ఉన్న వ్యక్తి అయి ఉండాలి, వారు ఒక సంస్థ లేదా లైసెన్స్ పొందిన విద్యుత్ కంట్రాక్టర్ ద్వారా ధృవీకరించబడాలి మరియు తెలంగాణ రాష్ట్ర ట్రాన్స్కో /జెన్కో/డిస్కం లలోని అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ స్థాయి కంటే తక్కువ కాకుండా మరియు విద్యుత్ ఇన్స్పెక్టరేట్ లోని విధుత్ తనిఖీ అధికారి స్థాయి కంటే తక్కువ కాకుండా వారిచే కౌంటర్ సైన్ చేయబడాలి. అతను / ఆమె 1 వ మరియు 2 వ సంవత్సరవు అర్ధ భాగంలో జరిగే పరిక్షల కోసం జనవరి 1 లేదా జులై 1 నాటికి 21 సంవత్సరాల వయసును పూర్తి చేసి ఉండాలి మరియు గరిష్ట వయో పరిమితి 60 సంవత్సరాలు. వైర్ మెన్ పర్మిట్ కోసం స్టేట్ బోర్డు అఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ వారు నిరవహించిన ప్రాక్టికల్ లో 40/80 మరియు ఓరల్ పరీక్షా లో 10/20 మార్కులు సాదించవలెను.తెలంగాణ ఎలక్ట్రికల్ లైసెన్స్ ఇన్ బోర్డ్ కార్యదర్శి టి కాంతారావు ఒక ప్రకటనలో తెలియజేశారు.

## అస్వస్థతకు గురైన బాధితులను
# పరామర్శించిన మంత్రి దామోదర



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: హైదరాబాదులోని ఎర్రగడ్డ మానసిక ఆరోగ్య కేంద్రంలో అస్వస్థతకు గురైన బాధితులను రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పరామర్శించారు. జరిగిన సంఘటన పై మంత్రి విచారం వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపడుతున్నామని మంత్రి వెల్లడించారు. ఆస్పత్రి డైట్ కాంట్రాక్టర్ ను తొలగించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. బాధితులకు మెరుగైన వైద్యాన్ని అందిస్తున్నామన్నారు. అస్వస్థతకు గురైన వారందరి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందన్నారు.

# జిల్లాకు కొత్త భవనాలు

● రెండు ఆర్డీవో, ఐదు తహసీల్దార్ కార్యాలయాల నిర్మాణం
● రూ.24.50 కోట్లతో ప్రతిపాదించిన ఆర్అండ్బీ
● తీరనున్న ప్రజల ఇబ్బందులు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రెవెన్యూ కార్యాలయాలకు భవనాల్లేక ప్రజలు, సిబ్బంది పడుతున్న ఇబ్బందులు ఇక తొలగిపోనున్నాయి. రూ. 24.50 కోట్లతో జిల్లాలోని రెండు ఆర్డీవో, ఐదు తహసీల్దార్ కార్యాలయాలకు నూతన భవనాలు నిర్మించాలని ఆర్అండ్బీ శాఖ ప్రతిపాదించింది. రూపొందించిన అంచనాలను ప్రభుత్వానికి నివేదించింది. దీంతో అనుమతులు, నిధుల మంజూరు జరిగిన వెంటనే కార్యాలయాల నిర్మాణ పనులు చేపట్టాలని ఆర్అండ్బీ అధికారులు భావిస్తున్నారు. అయితే ఉమ్మడి జిల్లాకు చెందిన కోమటిరెడ్డి వెంకట్రెడ్డి ఆర్అండ్బీ మంత్రిగా ఉండటంతో అనుమతులు, నిధులు త్వరగానే వస్తాయని ఆ శాఖతోపాటు రెవెన్యూ శాఖ అధికారులు ఆశాభావంతో ఉన్నారు. జిల్లాలో 17మండలాలు, రెండు రెవెన్యూ డివిజన్ కేంద్రాలున్నాయి. కా నీ కొన్ని కార్యాలయాల, భవనాలు శిథిలావస్థకు చేరడం, మరికొన్ని ఇరు కు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో జిల్లాలో రూ. 24.50కోట్లతో రెండు ఆర్డీవో కార్యాలయాలు, ఐదు తహసీల్దార్ కార్యాలయాలకు సొంత భవనాలు నిర్మించాలని ఆర్అండ్బీ శాఖ ప్రతిపాదించింది.

రూ. 4.50కోట్ల చొప్పున రూ. 9కోట్లతో భువనగిరి, చౌటుప్పల్ ఆర్డీవో కార్యాలయాలకు సొంత భవనాలు నిర్మించనున్నారు.

రూ. 3.10కోట్ల చొప్పున రూ. 15.50కోట్లతో భువనగిరి, భూదాన్పోచంపల్లి, మోటకొండూరు, అడ్డగూడూరు, వలిగొండ తహసీల్దార్ కార్యాలయాలకు సొంత భవనాలు నిర్మిస్తారు. అనుమతులు రాగానే ప్రస్తుతం సొంత భవనాలు ఉన్న స్థలంలోనే నూతన కార్యాలయాలు నిర్మించాలా? లేక నూతన కార్యాల యం నిర్మాణానికి స్థల సేకరణ జరపాలోనని రెవెన్యూ అధికారులు నిర్ణయించుకున్నారు. అయితే అద్దె లేదా ఇతర ప్రభుత్వ శాఖల భవనాల్లో కొనసాగుతున్న తహసీల్దార్ కార్యాలయాల నూతన భవనాల నిర్మాణానికి స్థల సేకరణ తప్పనిసరి కానుంది. ఏదేమైనా నూతన భవనాల ప్రతిపాదనలు కార్యరూపం దాలిస్తే రెవెన్యూ శాఖతోపాటు ప్రజలకు శిథిల, ఇరుకు భవనాల ముప్పు తప్పనుంది.

# 7సీస్ క్రికెట్, గుర్రపు స్వారీ కేక్ మ్యాచ్ గేమ్‌లు ప్రారంభం

● ఆన్‌లైన్ గేమింగ్ వెబ్‌సైట్ పునఃప్రారంభించబడింది ● స్నేహపూర్వక అనుభవాన్ని అందించడానికి ప్రత్యేక వేదిక
● 7సీస్ ఎంటర్‌టైన్మెంట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎల్.ఎం.శంకర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రేజ్ కారణంగా, 7సీస్ ఎంటర్టైన్మెంట్ లిమిటెడ్ తన సైట్ లో వరల్డ్ క్రికెట్ ఛాంపియన్స్ లీగ్, హార్స్ వరల్డ్ రైడ్, కేక్ మ్యాచ్, పజిల్ సార్ట్ గేమ్ అనే మూడు కొత్త గేమ్లను తిరిగి ప్రారంభించింది. వరల్డ్ క్రికెట్ ఛాంపియన్స్ లీగ్, హార్స్ వరల్డ్ రైడ్, కేక్ మ్యాచ్: పజిల్ సార్ట్ గేమ్ అనేవి ఆడటానికి ఉచిత గేమ్లు, ఇప్పుడు ప్లే స్టోర్, యాప్ స్టోర్ మరియు ఇండస్ యాప్స్టోర్తో సహా ప్రముఖ మొబైల్ ప్లాట్ఫామ్లలో డౌన్లోడ్ చేసుకోవడానికి అందుబాటులో ఉన్నాయి, ఆవిష్కరణ, సృజనాత్మకతతో నిండిన భారతీయ గేమింగ్ ప్రపంచాన్ని ప్రదర్శించడం మరియు పరికరాల్లో ఆటగాళ్లకు అధిక-నాణ్యత గేమింగ్ అనుభవాన్ని అందించడం దీని లక్ష్యం. ఈ గేమ్లు ఉత్తమ మొబైల్-ఆప్టిమైజ్ చేయబడిన గ్రాఫిక్స్, నియంత్రణలు, లీగ్లు, అన్వేషణలు, ఈవెంట్లు మరియు మరిన్నింటిని అందిస్తాయి, మంచి పురోగతి-ఆధారిత వ్యవస్థలతో. ఇవి గేమర్లను గేమ్తో మరింత కనెక్ట్ చేస్తాయి మరియు నిమగ్నం చేస్తాయి. ఈ ఫీచర్లు మొత్తం గేమింగ్ అనుభవానికి మరింత విలువను జోడిస్తాయి మరియు లీనమయ్యే వాతావరణాలతో పాటు. ప్రస్తుత గేమింగ్ మార్కెట్లో ఇవి పెద్ద గేమ్ ఛేంజర్లు. వరల్డ్ క్రికెట్ ఛాంపియన్స్ లీగ్, క్యాజువల్ ఫ్రీ-టు-ప్లే మొబైల్ క్రికెట్ గేమ్, క్రికెట్ అభిమానులకు ఉత్తేజకరమైన అనుభవాన్ని అందిస్తుంది. ఈ డైనమిక్ గేమ్లో క్యాజువల్ ప్లేయర్లు మరియు క్రికెట్ ఔత్సాహికులు ఇద్దరినీ ఆకర్షించేలా రూపొందించబడిన ఆకర్షణీయమైన గేమ్ప్లే ఫీచర్లు ఉన్నాయి. వివిధ గేమ్ మోడ్లు: వివిధ దేశాలకు ప్రాతినిధ్యం వహించే టోర్నమెంట్లు, క్విక్ మ్యాచ్లు మరియు లీగ్లు ఉన్నాయి. మొబైల్ గేమింగ్ యొక్క వేగవంతమైన ప్రపంచ విస్తరణతో, ముఖ్యంగా భారతదేశంలో క్రికెట్ యొక్క విస్తృత ప్రజాదరణతో, ఈ గేమ్ బలమైన మార్కెట్ సామర్థ్యాన్ని ప్రదర్శిస్తుంది. మొబైల్ గేమింగ్ పరిశ్రమ గణనీయమైన ఆదాయ వృద్ధికి మరియు విస్తృత వినియోగదారుల నిశ్చితార్థానికి సిద్ధంగా ఉండటంతో, పెద్ద ఉత్సాహభరితమైన క్రికెట్ అభిమానులతో గేమ్ యొక్క అమరిక వాణిజ్య విజయం దీర్ఘకాలిక వినియోగదారు నిలుపుదలకు బాగా సరిపోతుంది. హార్స్ వరల్డ్ రైడ్, ఫ్రీ-టు-ప్లే క్యాజువల్ మొబైల్ గేమ్, సరళమైన, ఆనందించే గేమ్ప్లేతో ప్రత్యేకమైన ప్లేయర్ అనుభవాన్ని అందించడం ద్వారా గణనీయమైన మార్కెట్ సామర్థ్యాన్ని కలిగి ఉంది. ఈ గేమ్ దాని లీనమయ్యే ఓపెన్ వరల్డ్ గేమ్ప్లేతో గుర్రపు ఔత్సాహికులను మరియు సాధారణ ఆటగాళ్లను ఆకట్టుకుంటుంది. గేమర్ల కోసం విస్తృత శ్రేణి గేమ్లతో వినియోగదారు-స్నేహపూర్వక అనుభవాన్ని అందించడానికి ఒక ప్రత్యేకమైన ప్లాట్ఫామ్ను రూపొందించడానికి అత్యంత ప్రజాదరణ పొందిన ఫ్రీ-టు-ప్లే క్యాజువల్ గేమింగ్ వెబ్సైట్ తిరిగి ప్రారంభించబడిందని 7 సెస్ ఎంటర్టైన్మెంట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎల్ ఎం శంకర్ అన్నారు. అవార్డు గెలుచుకున్న ఫ్రీ-టు-ప్లే ఆన్లైన్ గేమింగ్ పోర్టల్, మొబైల్ పరికరాల్లో అందుబాటులో ఉన్న 150+ కంటే ఎక్కువ వెబ్ ఆధారిత గేమ్ల సేకరణను అందిస్తుంది. సంవత్సరం చివరి నాటికి దాని గేమ్ లైబ్రరీని రెట్టింపు చేయాలనే ప్రణాళికలతో, ప్రపంచవ్యాప్తంగా ఉన్న గేమర్లకు మరింత గొప్ప అనుభవాన్ని అందించడానికి ప్లాట్ఫామ్ సిద్ధంగా ఉంది.

# తెలుగు రాష్ట్రాలలో కోవిడ్ కలకలం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలుగు రాష్ట్రాలలో కరోనా కలకలం రేపుతోంది. తాజాగా కర్నూలు జిల్లాలో మరో ఇద్దరికి కోవిడ్ పాజిటివ్ నిర్ధారణ అయింది. దీంతో కోవిడ్ కేసుల సంఖ్య మూడుకు చేరింది. అలాగే తెలంగాణలోని వరంగల్ ఎంజీఎం సమీపంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో మంగళవారం ఆరు కరోనా పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. దేశంలో కోవిడ్ కేసులు మళ్లీ కలకలం రేపుతున్నాయి. తాజాగా దేశంలోని పలు రాష్ట్రాల్లో కరోనా పాజిటివ్ కేసులు వెలుగుచూస్తున్నాయి. కోవిడ్ కొత్త వేరియంట్లు ఎన్బీ.1.8.1, ఎల్ఎఫ్.7లను భారత్లో గుర్తించినట్లు ఇండియన్ సార్స్-కోవ్-2 జీనోమిక్స్ కన్సార్టియం ఇదివరకే వెల్లడించింది. ఇతర దేశాలతో పోలిస్తే.. దేశంలో వైరస్ వ్యాప్తి తక్కువగానే ఉన్నప్పటికీ జాగ్రత్తగా ఉండాలని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో కరోనా కలకలం రేపుతోంది. కోవిడ్ చాపకింద నీరులా విస్తరిస్తోంది. కర్నూలు జిల్లాలో మరో ఇద్దరికి కొవిడ్ పాజిటివ్ నిర్ధారణ అయింది. కర్నూలు జీజీహెచ్కు చెందిన ఓ ప్రొఫెసర్కు పరీక్షలు నిర్వహించగా.. కొవిడ్ నిర్ధారణ అయింది. నగరంలోని వెంకటరమణకాలనీకి చెందిన ప్రొఫెసర్ హోం ఐసోలేషన్లో చికిత్స పొందుతున్నారు. అలాగే మంత్రాలయం మండలం పరమాన్దొడ్డి తండాకు చెందిన 25 ఏళ్ల మహిళ అనారోగ్యంతో వారం రోజుల క్రితం కర్నూలు జీజీహెచ్లో చేరింది. ఆమెకు కరోనా పరీక్షలు చేయగా.. పాజిటివ్గా తేలింది. దీంతో ఆమెకు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఇప్పటి వరకు కర్నూలు జిల్లాలో మూడు కోవిడ్ కేసులు నమోదు అయ్యాయి. కరోనా నిర్ధారణ అయిన ఎమ్మిగ నూరు మండలం కలుగోట్ల రోగిని పాతగైనిక్ విభాగంలోని కోవిడ్ వార్డుకు తరలించారు. మంగళవారం మధ్యాహ్నం మళ్లీ ఆ రోగిని వీఐపీ నెగిటివ్ ప్రెజర్ రూంకు తరలించారు. పాత గైనిక్ విభాగంలోని కోవిడ్ వార్డుకు బాత్రూంలు లేకపోవడంతో రోగిని తరలించినట్లు సిబ్బంది చెబుతున్నారు. పాత గైనిక్ విభాగంలో కోవిడ్ వార్డు ఆవరణలో ఫిమేల్ మెడికల్ వార్డులు ఉన్నాయి. అక్కడ మహిళా రోగులు ఉన్నచోట కోవిడ్ వార్డును ఎలా ఏర్పాటు చేస్తారని బంధువులు మండిపడుతున్నారు. రెండు రోజులుగా కోవిడ్ రోగిని అటు ఇటు తిప్పుతుండటంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కరోనా కేసులు పెరుగుతున్న దృష్ట్యా అధికారులు స్పందించి ప్రత్యేక కోవిడ్ వార్డును అన్ని సౌకర్యాలతో ఏర్పాటు చేయాలని రోగులు కోరుతున్నారు. వరంగల్ ఎంజీఎం సమీపంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో మంగళవారం ఆరు కరోనా పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. తీవ్రమైన దగ్గు, జలుబు, జ్వరంతో బాధపడుతున్న వారికి కరోనా పరీక్షలు నిర్వహించగా పాజిటివ్గా నిర్ధారణ అయినట్లు తెలుస్తోంది. అలాగే ఎంజీఎం ఆస్పత్రి పీజీ వైద్యురాలికి కూడా కరోనా నిర్ధారణ అయింది. నగరంలో ఒకే రోజు ఏడు పాజిటివ్ కేసులు నమోదుకావడంపై ఆందోళన వ్యక్తం అవుతోంది. ఈ విషయంపై వరంగల్ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.సాంబశివరావు స్పందించారు. నగరంలో ఎలాంటి కరోనా కేసులు నమోదు కాలేదని, ఇలాంటి ప్రచారాన్ని ప్రజలు నమ్మొద్దని తెలిపారు. కరోనా పట్ల ఎలాంటి ఆందోళన అవసరం లేదని, తాము అప్రమత్తంగా ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. కరోనా కొత్త వేరియంట్ పట్ల ప్రజలు భయాందోళనలకు గురి కానవసరం లేదని వైద్యులు సూచిస్తున్నారు.

## 42 శాతంకు రిజర్వేషన్లను పెంచిన తర్వాతే
# స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాజకీయ పార్టీలు - ప్రతి పక్షాలు బి.సి.లకు మద్దతు ఇవ్వాలి. ఉద్యమాలకు సిద్దంగా యుండండి- 14 కుల సంఘాలు పిలువు ముఖ్యమంత్రి లేఖ.స్థానిక సంస్థలలో బి.సి రిజర్వేషన్లను 42 శాతంకు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేయాలని లేకపోతే పెద్ద యెత్తున ఆందోళన చేస్తామని ఊరు వాడ లో ఉద్యమం చేస్తామని రాజ్యసభ్యులు, జాతీయ బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య హెచ్చరించారు. ఒక వేళ పెంచకపోతే గ్రామ స్థాయి నుంచి ఉద్యమాలకు సిద్దంగా యుండాలని బి.సి ప్రజలకు పిలువు నిచ్చారు. 42 శాతంకు పెంచిన తరువాతే ఎన్నికలు జరపాలని ఈ రోజు విద్యానగర్ బి.సి భవన్ లో 14 బి.సి సంఘాలు సమావేశమై ముఖ్యమంత్రికి లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు.వాస్తవంగా దాదావు 12 నెలల క్రితం జరగవలసిన ఎన్నికలు బీసీ రిజర్వేషన్ గురించి వాయిదా మీద వాయిదా పడుతూ జాప్యం జరుగుతుంది. ప్రస్తుతం బీసీ రిజర్వేషన్ల విషయం పూర్తిగా పరిష్కారం కాలేదు. ఇది పరిష్కారం కాకుండా పెంచకుండా ఎన్నికలకు ఎలా వెళ్ళడం న్యాయం కాదు. ప్రతి పక్ష పార్టీలు బి.సి రిజర్వేషన్ల విషయంలో తమ వైఖరి ప్రకటించాలని కోరారు. బీసీ రిజర్వేషన్లను 20 శాతం నుంచి 42 శాతం అసెంబ్లీలో చట్టం చేశారు. కానీ దీని ప్రకారం ఇంతవరకు ప్రభుత్వ జిఓ జారీ కాలేదు. అసెంబ్లీ చట్టం చేసిన తర్వాత కేంద్రముకు పంవుతామని ప్రకటనలు వెలువడ్డాయి కానీ ఇంతవరకు దాని అతి-గతి తెలియడం లేదు. వాస్తవంగా రాజ్యాంగ ప్రకారం స్థానిక సంస్థలలో బిసి రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి యుంది. కానీ ముఖ్యమంత్రి కేంద్రంపై నెట్టి తప్పించుకోవడానికి చేస్తున్నారు.త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరపడానికి సన్నాహాలు చేస్తున్నట్లు ప్రభుత్వ వర్గాల ద్వారా తెలుస్తుంది 42 శాతం కు బిసి రిజర్వేషన్ల పెంచే విషయంలో ఇంతవరకు క్లారిటీ ప్రభుత్వం ఇవ్వడం లేదు. ఒక్కొక్కసారి ఒక రకమైన ప్రచారం చేస్తున్నారు. ఒకసారి 42 శాతం రిజర్వేషన్లు పెంచనున్నట్లు ప్రకటిస్తున్నారు. ఇంకోసారి పార్టీ పరంగా 42 శాతం టికెట్లు ఇస్తామని ప్రకటిస్తున్నారు. ఇలా వివాదాస్పదమైన ప్రకటనలు జారీ చేస్తున్నారు. పార్టీ పరంగా టికెట్లు వద్దు ఆ బిక్షం వద్దు హక్కు కావాలి. హక్కు యుంటి అన్నీ పార్టీ టికెట్లు ఇస్తారు. పార్టీ పరంగా ఇస్తే అన్యాయం జరుగుతుంది. ఒక్కక్క పార్టీ ఒక చోట ఇస్తే అగ్రా కులాలకు డబ్బుతో బి.సి.లు పోటీ పడలేరు. ముక్తకంఠంతో బీసీలందరూ కోరేది ఒకటే 42 శాతం కు బీసీ రిజర్వేషన్లు పెంచుతూ జీవో జారీ చేయాలి. 42 శాతం రిజర్వేషన్లు పెంచడానికి ప్రభుత్వానికి ఎలాంటి అవరోధాలు లేవు.

**14 కుల సంఘాలు నాయకులు :**
ఆర్. కృష్ణయ్య అధ్యకులు- జాతీయ బి.సి సంక్షేమ సంఘం
గుజ్జ సత్యం - ఉపాధ్యకులు- జాతీయ బి.సి సంక్షేమ సంఘం
నీలం వెంకటేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర బి,సి సంక్షేమ సంఘం.
అనంతయ్య - అధ్యకులు రాష్ట్ర బి.సి కులాల ఐక్య వేదిక
రామూర్తి - అధ్యక్షులు- రాష్ట్ర బి.సి యువజన విద్యార్థి సంఘం
మోడీ రాందేవ్ కన్వీనర్ రాష్ట్ర బి.సి విద్యార్థి సంఘం
మణికంత - అధ్యక్షులు రాష్ట్ర బి.సి ప్రజా సమితి
గోరిగె మల్లేష్ యాదవ్ చైర్మన్ రాష్ట్ర బి.సి ఫ్రంట్
రాజేందర్ అధ్యక్షులు తెలంగాణా బి.సి సంఘం
నిమ్మల వీరన్న - చైర్మన్ ఎంబిసి సంఘం
అల్లంపల్లి రామకోటి అధ్యక్షులు రాష్ట్ర బి.సి ఐక్య వేదిక
కూనూరు నర్సింహా గౌడ్ అధ్యకులు రాష్ట్ర బి.సి సంఘర్షణ సమితి
బర్క కృష్ణ- చైర్మన్- రాష్ట్ర బి.సి సిన
ముత్యం వెంకన్న గౌడ్ అధ్యక్షులు రాష్ట్ర బి.సి విద్యుత్ ఉద్యోగుల సంఘం
టిఆర్ చంద్ర - అధ్యక్షులు -రాష్ట్ర బి.సి సంఘం



స్థానిక సంస్థల్లో బిసి రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది. 73-74వ రాజ్యాంగ సవరణ చేసినప్పుడు రాజ్యాంగంలోని ఆర్టికల్ 243-డా6 ప్రకారం స్థానిక సంస్థలలో బిసి రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి రాజ్యాంగబద్ధమైన అధికారం ఇచ్చింది. దీని ప్రకారం అసెంబ్లీలో చట్టం చేశారు. దీని ప్రకారం జిఓ తీసి వెంటనే ఎన్నికలు జరపవచ్చు. సుప్రీంకోర్టుకు ఎవరైనా వెళ్ళినా బీసీల కేసు గెలిచే అవకాశం యుంది. ఎందుకంటే జనాభా లెక్కలు ఉన్నవి. అసెంబ్లీలో చట్టం చేశారు. అలాగే సుప్రీంకోర్టు కేసులో 50% సీలింగ్ ఎత్తివేసింది. ఇప్పుడు అన్ని కోణాలలో చూస్తే గెలిచే అవకాశం యుంది చట్టపరమైన, న్యాయపరమైన, రాజ్యాంగపరమైన అవరోదాలు లేవు. కావున సుప్రీం కోర్టులో కేసు గెలుస్తుంది. కావున తమరు జోక్యం చేసుకొని వెంటనే జిఓ తీసి ఎన్నికలు జరుపాలని విజ్ఞప్తి చేస్తున్నాం.ఒక వేళ ఎవరైనా కోర్టుకు వెళితే గట్టిగా వాదిస్తే కేసు గెలుస్తుంది. ఒక వేళ కేసు గెలవకపోతే పార్టీ బాధ్యత లోపాలు ప్రజలు కూడా చూసుకుంటారు. ప్రజా ఉద్యమాల ద్వారా రాడో పేడో బి.సి సంఘాలు చూసుకుంటారు. జి.ఓ తీసి ఎన్నికలు జరపాలని డిమాండ్ చేస్తున్నాం...ఇక విద్యా, ఉద్యోగాలలో రిజర్వేషన్లు పెంవుకు కచ్చితంగా రాజ్యాంగ సవరణ చేయవలసి ఉంటుంది. తమిళనాడు తరహాలో రాజ్యాంగ సవరణ చేసి కేంద్రానికి పంపి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్ లో చేర్చాలి. ఇందుకోసం తమరు కృషి చేయాలి. విద్యా, ఉద్యోగాలపై 50% సీలింగ్ సుప్రీం కోర్టు విదించింది. కావున తమరు అసెంబ్లీలో బిల్లు పెట్టి రాజ్యాంగ సవరణ కోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

సూర్య
నల్గొండ
గురువారం
5 జూన్ 2025




## మున్సిపల్ ఎన్నికలకు తెలంగాణ ప్రభుత్వం సన్నద్ధం

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మున్సిపల్ ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. ఇందులో భాగంగా ఇటీవల కొత్తగా ఏర్పడ్డ మున్సిపాలిటీలు, కార్పొరేషన్లతో పాటు వీటిలో విలీనం అయిన గ్రామ పంచాయతీలకు సంబంధించి వార్డులు, డివిజన్ల పునర్విభజనపై మున్సిపల్ శాఖ అధికారి శ్రీదేవి జీవో జారీ చేశారు. మున్సిపల్ ఎన్నికలకు తెలంగాణ ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. కొత్త మున్సిపాలిటీలలో వార్డుల విభజనకు కసరత్తు చేసింది. ఈ మేరకు మున్సిపల్ శాఖ అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. వార్డుల విభజనకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 18 కొత్త మున్సిపాలిటీలు, 5 కొత్త మున్సిపల్ కార్పొరేషన్లు ఏర్పాటు కానున్నాయి. 7 మున్సిపాలిటీల్లో సమీప గ్రామాలు విలీనం అయ్యాయి. కొత్త మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో వార్డుల విభజన ప్రక్రియకు మున్సిపల్ శాఖ అధికారి శ్రీదేవి షెడ్యూల్ విడుదల చేశారు. ఈ నెల 21 వరకు వార్డుల విభజన ప్రక్రియ పూర్తి చేసేలా అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ఇప్పటికే గ్రామాల్లో, పంచాయతీల్లో వార్డుల విభజన, ఓటరు జాబితాను తయారు చేసింది. ఎంపీటీసీల విభజన, ఓటరు జాబితాను సిద్ధం చేసి ఎన్నికలకు సన్నద్ధమవుతోంది. త్వరలో ఎన్నికలకు అవసరమైన రిజర్వేషన్లు ఖరారు చేయనున్నట్లు తెలియవచ్చింది. ఈ నేపథ్యంలో పట్టణాల్లోనూ వార్డుల విభజన చేపట్టడంతో ఆ తర్వాత ఓటరు జాబితా పూర్తికానుంది. అనంతరం ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందని అధికారవర్గాలు చెబుతున్నాయి. పంచాయతీ, ఎంపీటీసీ సభ్యులు, జెడ్పీటీసీ ఎన్నికలు పూర్తి కాగానే పట్టణ స్థానిక సంస్థల (మున్సిపల్) ఎన్నికలు నిర్వహించనున్నారు. ఇందుకోసం యంత్రాంగం తగిన ఏర్పాట్లు చేస్తున్నది. స్థానిక సంస్థల ఎన్నికలు వరుసగా జరగనున్నాయి. కొహిర్, కేసముద్రం, అశ్వారావుపేట, స్టేషన్ ఘనపూర్, మద్దూర్, ఎదులాపురం, దేవరకద్ర, గడ్డపోతారం, గుమ్మడిదల, ఇస్నాపూర్, చేవెళ్ల, మొయినాబాద్, ములుగు, బిచ్కుంద, కల్లూరు, అలియాబాద్, మూడుచింతలపల్లి, ఎల్లంపేట మున్సిపాలిటీల్లో వార్డుల విభజన జరగనుంది. మహబూబ్ నగర్, మంచిర్యాల, కరీంనగర్, రామగుండం, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్లు, నర్సంపేట, పరిగి, కొల్లాపూర్, ఆలేరు, బాన్సువాడ, జగిత్యాల, హాలియా మున్సిపాలిటీల్లో విలీనమైన ప్రాంతాల్లోనూ కొత్త వార్డులు ఏర్పాటు కానున్నాయి. కొత్త మున్సిపాలిటీల్లో వార్డుల విభజన తర్వాత జూన్ నెలాఖరు వరకు రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేసి ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని భావిస్తోంది.

# ఇందిరమ్మ ఇళ్లపై అదిరిపోయే అప్డేట్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ధనిక తెలంగాణ రాష్ట్రాన్ని గత కేసీఆర్ ప్రభుత్వంలో అప్పుల్లోకి నెట్టారని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. తమ ప్రభుత్వం పేదల మేలు కోసం పనిచేస్తోందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్లలో అర్హులందరికీ న్యాయం చేస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లను మొదటి విడతలో భాగంగా అందజేస్తున్నామని ప్రకటించారు. ఇందిరమ్మ ఇళ్లను ఇస్తున్న తమ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తమ ప్రభుత్వానికి చిత్తశుద్ధి, పేదవారి పట్ల ప్రేమ అభిమానాలు ఉన్నాయని తెలిపారు. ఇవాళ(బుధవారం) ఖమ్మం జిల్లాలోని ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో గల సత్యనారాయణపురంలో ఇందిరమ్మ లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. వచ్చే నాలుగు సంవత్సరాల్లో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు కట్టాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని ఉద్ఘాటించారు. పాలేరు నియోజకవర్గంలో ప్రతి ఇంటికి పెద్ద కొడుకుగా ఉండి అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తానని హామీ ఇచ్చారు. ప్రతి ఆడబిడ్డ, తమ్ముడి కళ్లల్లో ఆనందాన్ని చూస్తుంటే భావోద్వేగానికి లోనవుతున్నామని చెప్పారు. ప్రజలకు ఉపయోగపడే మంచి పనిచేస్తే వారి నుంచి వచ్చే స్పందన గొప్పగా ఉంటుందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేక పోయినా సన్నబియ్యం ఇస్తున్నామని వెల్లడించారు. పది సంవత్సరాల్లో మాజీ సీఎం కేసీఆర్కి రేషన్ కార్డులు కూడా ఇవ్వాలనే ఇంగిత జ్ఞానం లేదని ధ్వజమెత్తారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో 19 లక్షల మంది పేర్లను కొత్తగా రేషన్ కార్డులో జమచేశామని ప్రకటించారు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి. ధనిక తెలంగాణ రాష్ట్రాన్ని గత కేసీఆర్ ప్రభుత్వంలో అప్పుల్లోకి నెట్టారని పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. ధనిక రాష్ట్రంలో రూ. 8 లక్షల 19 వేల కోట్ల అప్పు చేసి పోతే.. ప్రతి నెల రూ. 6,500 కోట్ల వడ్డీని తమ ప్రభుత్వం కడుతూ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నాయకుల మాదిరిగా పేదోళ్ల గురించి మొసలి కన్నీరుని ఇందిరమ్మ ప్రభుత్వం కార్చబోదని చెప్పారు. ఇందిరమ్మ ప్రభుత్వం గురించి మాట్లాడే హక్కు బీఆర్ఎస్ నాయకులకు లేదని మండిపడ్డారు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి. ఊకదంపుడు ఉపన్యాసాలు, కాలయాపన చేసే కబుర్లు చెపితే ప్రజలు నమ్మరని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు. గత పది సంవత్సరాల కేసీఆర్ పాలనలో ఆయన కుటుంబ సభ్యులు కట్టుకున్న ప్యాలెస్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు నివసించే బంగ్లాల మీద పెట్టిన ఖర్చు, శ్రద్ద పేదవారి ఇంటి మీద ఎందుకు పెట్టలేదని ప్రశ్నల వర్షం



కురిపించారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో రూపాయి ఖర్చు పెడితే రాజకీయంగా ఏం లాభం వస్తోందనే ఆలోచించారని అన్నారు. పేదవారికి ఖర్చు పెట్టె ప్రతి రూపాయి వారికి అందుతుందా లేదా అని కూడా కేసీఆర్ కనీసం ఆలోచించలేదని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు.

## తొక్కిసలాట ఘటన దురదృష్టకరం

### కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి; బెంగళూరు చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెంగళూరు చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాట ఘటన చాలా దురదృష్టకరం. ఈ ఘటనకు పూర్తిగా కర్ణాటక ప్రభుత్వం, ఆ రాష్ట్ర పోలీసుల వైఫల్యమే కారణం అన్నారు. స్టేడియం వద్దకు భారీ సంఖ్యలో అభిమానులు వస్తారని తెలిసి కూడా తగిన ఏర్పాట్లు చేయకపోవడం దారుణం అని అన్నారు. అభిమానులను నియంత్రించలేకపోయామని ఆ రాష్ట్ర సీఎం, డిప్యూటీ సీఎం ప్రకటించడం వారి చేతకానితనానికి నిదర్శనం అని పేర్కొన్నారు. తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మ శాంతించాలని కోరుకుంటున్నానన్నట్లు, ఘటనలో గాయాలపాలైన క్షతగాత్రులకు సరైన చికిత్స అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

### చిన్న చేపలను కాదు..

## తిమింగలాలను పట్టుకోండి

### కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలాసీతారామన్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: స్మగ్లింగ్ నెట్వర్క్లు నిర్మూలించడానికి సిద్ధంగా ఉన్నట్లు కనిపిస్తున్న నిర్మలా సీతారామన్.., స్మగ్లింగ్ సిండికేట్ల సూత్రధారులను గుర్తించి చర్యలు తీసుకోవాలని డి ఆర్ ఐఅధికారులను కోరారు. తక్కువ స్థాయి స్మగ్లింగ్ కార్యకర్తలను పట్టుకోవడంతో సంతృప్తి చెందడానికి బదులుగా, నేరానికి మూలకారణాన్ని కనుగొని కేసును ముగింపునకు తీసుకురావాలని నిర్మలా సీతారామన్ డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారులకు చెప్పారు. ఇక్కడ, అక్కడ కేసులను గుర్తించడం మాత్రమే కాదు, మొత్తం నెట్వర్క్లు ఛేదించడమే లక్ష్యం కావాలి. నేను ఈ విషయాన్ని చాలాసార్లు చెప్పాను. మీరు చిన్న చేపలను పట్టుకోవడంలో అర్థం లేదు. మన ఫిషింగ్ లైన్ పట్టలేని పెద్ద తిమింగలాలు ఉన్నాయి అని డిఆర్ఐ కొత్త ప్రధాన కార్యాలయ ప్రారంభోత్సవంలో మంత్రి అన్నారు.
తాను రెండు కేసులను గమనించాను. మీరు వాటిని ముగింపునకు తీసుకెళ్లే వరకు నేను వేచి ఉన్నాను. ఈ ముగింపు అంటే మొదట, దోషులను శిక్షించాలి. రెండవది కేసు సూత్రధారిని కనుగొనాలి అని సూచించారు.



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: మహానగర పాలకమండలి సమావేశంలో పేదల గొంతుక వినిపించిన ఎంపీ ఈటల. అధ్యాంతం పేదలకు ఏం కావాలో విశదీకరించారు. వారు నోరు లేనివారు కాబట్టి, ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ప్రభుత్వం వినడం లేదు కాబట్టి వారి సమస్యలు విన్నవించడానికి వచ్చానని చెప్పారు. గుక్కెడు మంచినీళ్లకోసం వేసిచూసే పరిస్థితి ఉండకుండా, పేదల కాలనీలు మునిగిపోకుండా చూడాలని, రైల్వే లైన్లపై ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు నిర్మాణం చేయాలని సూచించారు. ప్రభుత్వాల చూపు పేదల అడ్డాల వైపు ఉండాలి. నోరులేనివారు మీదాకా వచ్చే అవకాశం లేదు. వారి ఆర్తనాదాలు, బాధలు లేకుండా చూడాల్సిన బాధ్యత మన మీద ఉంది. ముఖ్యమంత్రి కూడా మల్కాజ్గిరి ఎంపీగా పని చేశారు కాబట్టి సమస్యలన్నీ ఆయన దృష్టికి తీసుకొని వెళ్ళండి అని అధికారులకు సూచించారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సర్వసభ్య సమావేశంలో పాల్గొని.. ప్రసంగించిన మల్కాజ్గిరి పార్లమెంట్

## గ్రామీణ పేదరికం కంటే పట్టణాల్లో పేదవాళ్ళు ఎక్కువగా ఉన్నారు

సభ్యులు ఈటల రాజేందర్. గ్రామీణ పేదరికం కంటే పట్టణ పేదరికం ఎక్కువ ఉన్నది. గ్రామాల్లో ఉపాధి లేక పొట్ట చేత పట్టుకొని హైదరాబాద్ కి వచ్చే వారి సంఖ్య పెరుగుతుంది. ఏ ప్రాంతంలో నివసించే వారికి ఆ ప్రాంతంలోనే డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించాలి. లేదంటే వారి ఉపాధి పోతుంది. కట్టిన ఇల్లు ఇంకా కేటాయింపులు జరగలేదు. వాటిల్లో ఇప్పుడు ఉంటున్నవారికి ఉపాధి లేక ఇబ్బందిపడుతున్నారు. వేలకోట్ల రూపాయలు పెట్టి కట్టిన వాటికి..రోడ్లు లేవు, లైట్లు లేవు, డ్రైనేజీ పైప్లైన్లు లేవు, నీళ్ల కనెక్షన్ అసలే లేదు. కోట్ల రూపాయలు పెట్టి కట్టినవి నిరర్ధకంగా ఉంటున్నాయి. కమిటీ వేసి వెంటనే వాటికి కావలసిన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలి. డ్రైనేజీ వ్యవస్థను జలమండలి వారు చూస్తారు. జలమండలికి మున్సిపాలిటికి సమన్వయ లోపం ఉంది.ప్రభుత్వాల చూపు పేదల అడ్డాల వైపు ఉండాలి. నోరులేనివారు మీదాకా వచ్చే అవకాశం లేదు. వారి ఆర్తనాదాలు, బాధలు లేకుండా చూడాల్సిన బాధ్యత మన మీద ఉంది. 70% ఆదాయం హైదరాబాద్ నుంచే వస్తుంది.. జనాభా ప్రాతిపదికన హైదరాబాదులో ఎన్ని నిధులు ఖర్చు చేస్తున్నాం రాష్ట్రమంతా ఎన్ని నిధులు ఖర్చు చేస్తున్నాం రేషియో ప్రకారం చూడాలి. హైదరాబాద్ అభివృద్ధికి సరిపోయే నిధులు కేటాయించలేకపోతున్నారు. ఒకప్పుడు పదివేలు జనాభా ఉన్న కాలనీలో ఇప్పుడు లక్ష జనాభాకు చేరింది. కొత్తగా పైపులైన్లు వేసే చోట 30 సంవత్సరాల భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని పెద్ద పైపులతో డ్రైనేజీ లైన్లు వేయాలని సూచన చేస్తున్నాం. 40 శాతం స్టామ్ వాటర్ డ్రైనేజీలకు కలపడం వల్ల ఎస్ టి పి లు పని చేయడం లేదు. అన్ని ప్రాంతాల్లో వరద నీరు వెళ్లేందుకు వేరుగా లైన్ల నిర్మాణం చేయాలన్నారు. తాగునీటి పైపులైన్లు సరిపోయేంత లేకపోవడం వల్ల పేదలకు మంచినీరు అందడం లేదు. పేదలకు రోజు మంచినీరు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వరదలు వస్తే మునిగిపోయేవి పెద్దల ఇల్లు కాదు.. పేదల ఇల్లు మాత్రమే.
మునిగిపోకుండా ఉండడానికి పెట్టే ఖర్చు వంద కోట్లు ఉండొచ్చు కానీ వరదలు వచ్చి మునిగితే నష్టపోయేది వెయ్యి కోట్లు ఉంటుంది. ఒక్కసారి ఇల్లు మునిగిపోతే సంవత్సరం పాటు కూలిచేసినా బాగుపడరు. ముఖ్యమంత్రి కూడా మల్కాజ్గిరి ఎంపీగా పని చేశారు కాబట్టి సమస్యలన్నీ ఆయన దృష్టికి తీసుకొని వెళ్ళండి. మౌలాలిలో దీన్ దయాల్ నగర్ లో ఒక డ్రైన్ ఉంది ఎప్పుడు పొంగుతూనే ఉంటుంది అక్కడ ఉన్న ఇళ్ళ చుట్టూ ఆరడుగుల గోడలు పెట్టుకున్నారు. ఇంట్లోకి పోవాలంటే మెట్లఎక్కి పోవాలన్నారు. హైదరాబాదులో ఉన్న పార్కులు కనుమరుగవుతున్నాయి. కబ్జాలకు గురవుతున్న అధికారులు నిచ్చేష్టలుగా ఉన్నారు. వెంటనే ఉన్న పార్కులన్నిటిని కాపాడటానికి కఠిన చర్యలు తీసుకోవాలి. కూకట్ పల్లి జగద్గిరిగుట్టలో గుడికి పక్కన ఉన్న 200 గజాలలో గుడి కోసం షెడ్డు వేసుకుంటే హౌసింగ్ బోర్డ్ వాళ్లు వచ్చి కూలగొట్టారు అలాంటి షెడ్లు ఉంటే పేదవారు పెళ్లిళ్లు చేసుకోవడానికి పనికి వస్తాయి. మీరు సమన్వయం చేసుకొని కూలగొట్టకుండా ఉండేలా చూడాలి.
జిహెచ్ఎంసి హెచ్ఎండిఏ సమన్వయంతో చనిపోతున్నారు ముందుకు పోవాలి. రైల్వే ట్రాక్ల మీద దాటుతూ అనేకమంది చనిపోతున్నారు. రైళ్ల స్పీడు పెరగడం వల్ల అంచనా వేయలేక చనిపోతున్నారు. అవసరమున్న ప్రతి చోట ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు ఏర్పాటు చేయాలి. ఎన్నైనా ఇవ్వడానికి రైల్వే శాఖ సిద్ధంగా ఉంది.. మీరు సమన్వయం చేసుకొని నిర్మాణం చేస్తే 100 శాతం నిధులు కేంద్రం నుండి ఇప్పిస్తాం అని అన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు తొలగించడానికి సమన్వయం చేసుకోవాలి. రోడ్లమీద రోడ్లు వేయడం కాకుండా అసలే రోడ్డు లేని చోట ముందుగా నిర్మాణం చేయాలని సూచించారు.

# బీసీ రాజ్యాధికారమే లక్ష్యం

● గ్రామ గ్రామాన బీసీలను జాగృతం చేద్దాం ● బీసీ భావజాల వ్యాప్తియే ప్రధానం
● కవుల నుండి కళాకారుల వరకు ఏకం చేద్దాం ● అటెండర్ నుండి ఆఫీసర్ వరకు ప్రతి ఒకరి సలహాలతో ముందుకు
● గల్లీ నుండి ఢిల్లీ దాకా బీసీ ఉద్యమాన్ని నిర్మిద్దాం ● మాస్ ముఖ్యుల సమావేశంలో అధ్యక్షుడు కటకం నర్సింగరావు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: బీసీ రాజ్యాధికార లక్ష్యంగా పనిచేయాలని బీసీ ఉద్యమ నేత మన ఆలోచన సాధన సమితి అధ్యక్షుడు కటకం నర్సింగరావు పిలుపునిచ్చారు. బుధవారం హైదరాబాద్ కేంద్ర కార్యాలయంలో బీసీ ఉద్యమం కోసం మన ఆలోచన సాధన సమితి ముఖ్య సమావేశం జరిగింది.మన ఆలోచన సాధన సమితి (మాస్) వ్యవస్థాపకులు కటకం నర్సిగ్ రావు ఆధ్వర్యంలో గత నెల రోజులుగా గ్రామాలలో బీసీల చైతన్యం కోసం పర్యటిస్తున్న మన ఆలోచన సాధన సమితి సభ్యులతో ముఖ్యులతో మన ఆలోచన ప్రధాన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఈనెల 15 తారీకున గ్రామాలలో జరుపబోయే కార్యక్రమాన్ని గురించి మన ఆలోచన సాధన సమితి రాష్ట్ర కమిటీ ని ఏర్పాటు చేసుకోవాలని విస్తృతంగా చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా కటకం నర్సింగరావు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ తరహాలో గ్రామ గ్రామాన ప్రజలకు భావజాల వ్యాప్తి జరగాలని దీని కోసం గత నెల రోజులుగా మన ఆలోచన సాధన సమితి ఆధ్వర్యంలో బీసీ ఉద్యమ జాగృతికి శ్రీకారం చుట్టడం జరిగింది అని అన్నారు. కలిసివచ్చే బీసీల ను కలుపుకొని ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తేనే బీసీల రాజ్యాధికారం సాధ్యమన్నారు. కవులు, కళాకారులు, ఆలోచనపరులు, మేధావులను కలిసి సలహాలు తీసుకోవాలని సూచించారు. అటెండర్ నుండి ఆఫీసర్ స్థాయి వరకు అన్ని రంగాలలో ఉన్న బీసీలను ఏకం చేసి బీసీ ఉద్యమ నేపథ్యాన్ని మరింత విస్తరించాలని అందుకోసం మన ఆలోచన సాధన సమితి పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మన ఆలోచన సాధన సమితి



(మాస్) పెద్దలు గడ్డం నరసింహ గౌడ్, దొంత ఆనందం, నేరెళ్ల దేవేందర్ జి, వూస నరసింహ బెస్త, గుండ్ల ఆంజనేయులు గౌడ్, పంతంగి విటలయ్య, చుక్కల సత్యనారాయణ, రామేశ్వర్ (రిటైర్డ్ సిటిఓ), బచ్చనబోయిన శ్రీనివాస్ యాదవ్, ఆవుల వెంకట్ యాదవ్, శంకర్ గంగపుత్ర, సిలివేరు శంకర్ ప్రజాపతి, గౌటి రమాదేవి, దుర్గా రాణి (రజక), మారోజు రాజు, పెద్దపూర బ్రహ్మయ్య, జక్కుల బాలరాజు యాదవ్, సంచ వాసు, నాంపల్లి రవి, మహంకాళి సదాశివుడు, యారాల ప్రకాష్, మన ఆలోచన సాధన సమితి సభ్యులు పాల్గొన్నారు.

## 9 నుండి 18 వరకు బీజేపీ విజయోత్సవాలు

### బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: భారత ప్రధానిగా నరేంద్ర మోడీ పదవీ బాధ్యతలు చేపట్టి 11 ఏళ్లు పూర్తయిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఈనెల 9వ తేదీ నుండి 18 వ తేదీ వరకు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి ఓ ప్రకటనలు తెలిపారు.
భారతీయ జనతా పార్టీ కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో 11 సంవత్సరాలు అభివృద్ధి సంక్షేమం తో పాటు దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ సమర్థవంత నాయకత్వాన్ని అందిస్తున్న శుభ తరుణంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కార్యక్రమాలు చేపట్టాలని జూన్ 9నుండి 18 వరకు భారతీయ జనతా పార్టీ నిర్ణయించిందన్నారు. జూన్ 5వ తారీఖు నుండి ఆగస్టు 15వ తారీకు వరకు ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా కార్యకర్తలందరూ ప్రజలతో మమేకముకు చెట్లు నాటే కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టాలని నిర్ణయించడం జరిగిందన్నారు. జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా అందరూ యోగా దినోత్సవం లో పాల్గొనాలి.జూన్ 25న ఎమర్జెన్సీ డే సందర్భంగా తీసుకునే కార్యక్రమాలు తదితర అంశాలపై చర్చించడం కోసం అన్ని జిల్లా లో కార్యాశాలలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా జూన్ 6న అన్ని మండల, డివిజన్ లలో పార్టీ కార్యవర్గ సమావేశాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించడం జరిగింది. స్థానిక సమస్యలు పరిష్కారం, పార్టీ కార్యక్రమాలు ఇతర సమస్యలు తదితర వాటిపై చర్చించి కార్యక్రమాలను రూపొందిస్తారు. జూన్ 7న సోషల్ మీడియాకు సంబంధించిన రాష్ట్ర స్థాయి కార్యా శాల (వర్క్ షాప్ ) హైదరాబాదులో ఉంటుందనీ తెలిపారు.

# కాళేశ్వరం కమిషన్ కాదు...అది కాంగ్రెస్ కమిషన్

● కేసీఆర్‌ను బద్నాం చేసేందుకే కాళేశ్వరం కమిషన్ ● చంద్రబాబు కాలర్ ఎగరేస్తుంటే మీకు ధైర్యం రావడం లేదా?
● లేఖ రాయడానికి సీఎం రేవంత్ రెడ్డికి ఎందుకు ధైర్యం రావడం లేదు ● 8 మంది బీజేపీ ఎంపీలున్నా తెలంగాణకు
8 రూపాయల నిధులు తేలేకపోయారు ● ఇందిరా పార్క్ ధర్నాలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాజకీయ దురుద్దేశంతోనే మాజీ సీఎం కేసీఆర్కు నోటీసులు ఇచ్చారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. నోటీసులను నిరసిస్తూ బుధవారం తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ ధర్నాచౌక్ వద్ద నిర్వహించిన మహాధర్నాలో కవిత మాట్లాడుతూ కేసీఆర్ ఏం తప్పు చేశారని నోటీసులు ఇచ్చారని ప్రశ్నించారు. ఆయనకు ఇచ్చారంటే మొత్తం తెలంగాణకు ఇచ్చినట్లే అని పేర్కొన్నారు. తెలంగాణ భూములకు నీళ్లు ఇవ్వడమే కేసీఆర్ చేసిన తప్పా అని నిలదీశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కమిషన్లు, కాంట్రాక్టర్ల కోసమే పని చేస్తోందని కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో కేసీఆర్ కు నోటీసులు ఇచ్చిన కమిషన్ ఈ ప్రాజెక్టు కోసం 90 శాతం పంప్ హౌస్ లు కట్టిన మెఘా కృష్ణారెడ్డికి ఎందుకు నోటీసులు ఇవ్వలేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు. కేవలం కుట్రపూరితంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. కేసీఆర్ ఏం తప్పు చేశారని ఆయనకు నోటీసులు ఇచ్చారని నీళ్లు తీసుకురావడం ఆయన చేసిన తప్పా? తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపించడం తప్పా అని నిలదీశారు. కాళేశ్వరం ప్రాజెక్టు అంటే కేవలం మూడు బ్యారేజీలేనా అని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం వేసిన కమిషన్ కాళేశ్వరం కమిషన్ కాదని అది కాంగ్రెస్ కమిషన్ అని ఆరోపించారు. జాతీయ హోదా తీసుకొచ్చే బాధ్యత ఈటల తీసుకోవాలి : కాంగ్రెస్ ప్రభుత్వం మేడిగడ్డకు చిన్న చిన్న మరమ్మతులు కూడా చేయట్లేదు. తెలంగాణ నీళ్లను ఏపీ తరలించుకుపోతుంటే సీఎం రేవంతడ్డి స్పందించట్లేదు. గోదావరి–పెన్నా అనుసంధానం పేరిట నీళ్ల తరలింపును అడ్డుకోవాలి. బీజేపీ లో ఉన్న తెలంగాణ బిడ్డ ఈటల రాజేందర్ కూడా మాట్లాడకపోవడం శోచనీయం అన్నారు. గోదావరి–బనకచర్లను ఆపే బాధ్యతను ఆయన తీసుకోవాలి. కాళేశ్వరానికి జాతీయ హోదా తీసుకొచ్చే బాధ్యతను కూడా ఈటల తీసుకోవాలని కవిత అన్నారు. అఫెక్స్ కౌన్సిల్ మీటింగ్ పెట్టమని ఎందుకు అడగడం లేదన్నారు. బనకచర్లను తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు. తుపాకుల గూడెం వద్దే లింకేజ్ పాయింట్ ఉండాలని తక్షణమే కేంద్ర ప్రభుత్వానికి రేవంత్ రెడ్డి లేఖ రాయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణకు ద్రోహం చేస్తుంటే బీజేపీ మౌనంగా ఉందన్నారు. చంద్రబాబుపై ఆధారపడే కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉందని అందువల్లే చంద్రబాబు తెలంగాణ జల దోపిడి చేస్తున్నా కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఒక్క మాట మాట్లాడటం లేదన్నారు. బీజేపీలో ఈటల రాజేందర్ అన్న ఒక్కరే తెలంగాణ బిడ్డ ఉన్నారు. ఆయన సైతం మాట్లాడం లేదన్నారు. పదవుల కోసం పెదవులు మూసుకున్నారన్న అపవాదు ఈటల అన్న తెచ్చుకోవద్దన్నారు. గోదావరి, పెన్నా లింకేజ్ పాయింట్ తుపాకుల గూడెం వద్దనుంచే ఉండేలా ఈటల రాజేందర్ ప్రత్యేక బాధ్యతలు తీసుకోవాలన్నారు. తెలంగాణకు నీళ్ల విషయంలో జరుగుతున్న అన్యాయం విషయంలో సీఎం రేవంత్ రెడ్డి, బీజేపీ చర్యలు తీసుకోకపోతే తెలంగాణ జాగృతి తరపున కార్యాచరణ తీసుకుంటామన్నారు.

## తెలంగాణలో ఘోర రోడ్డు ప్రమాదం

యాదాద్రి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ప్రైవేట్ ట్రావెల్ బస్సు బ్రేక్ డౌన్ కావడంతో వెనుక నుంచి లారీని బలంగా ఢీ కొట్టింది. ఈ ఘటనలో ఇద్దరు మృతిచెందారు. యాదాద్రి: రోడ్డు ప్రమాదాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవగాహన కల్పిస్తున్నా నిత్యం ఏదో ఒక ప్రాంతంలో యాక్సిడెంట్లు జరుగుతూనే ఉన్నాయి. తాజాగా యాదాద్రి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. లారీని ప్రైవేట్ ట్రావెల్ బస్సు ఢీ కొట్టడంతో ఇద్దరు మృతిచెందారు. ఈ ఘటన చౌటుప్పల్ మండలం కైతపురం వద్ద హైదరాబాద్ – విజయవాడ 65వ జాతీయ రహదారిపై జరిగింది. ప్రైవేట్ ట్రావెల్ బస్సు బ్రేక్ డౌన్ కావడంతో వెనుక నుంచి లారీని బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో డ్రైవర్తో పాటు ప్రయాణికురాలు మృతిచెందారు. స్థానికులు పోలీసులకు సమాచారం అందజేశారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతుల కుటుంబ సభ్యులకు పోలీసులు సమాచారం అందజేశారు. ఈ విషయం తెలియడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. జాతీయ రహదారిపై ప్రమాదం జరగడంతో ట్రాఫిక్ స్థంభించిపోయింది. ట్రాఫిక్ను పోలీసులు క్రమబద్ధీకరిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# రాష్ట్రంలో ఉద్యానవన పంటల సాగు పెరగాలి

● రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి ● యాచారంలో పర్యటించిన రైతు కమిషన్ బృందం, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి
● పైలట్ ప్రాజెక్టు కింద మూడు గ్రామాల్లో రైతులతో కూరగాయల సాగు చేయిస్తున్న హార్టికల్చర్ డిపార్ట్మెంట్
● యాచారంలో 2వేల గజాల తన సొంత భూమిని వ్యవసాయశాఖకు అప్పగించిన కోదండరెడ్డి
● యాచారంలో మోడల్ మార్కెట్ ఏర్పాటుకు భూసేకరణ చేయాలి ● స్థలాన్ని పరిశీలించిన కమిషన్ చైర్మన్, స్థానిక ఎమ్మెల్యే

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: హైదరాబాద్ మహానగరానికి నిత్యం కూరగాయలను అందించడంలో రంగారెడ్డి జిల్లా రైతుల పాత్ర కీలకమన్నారు రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి. రాష్ట్ర వ్యాప్తంగా కూడా కూరగాయల సాగు విస్తీర్ణం పెరగాలన్నారు. ఇతర రాష్ట్రాల నుండి నిత్యం కూరగాయల దిగుమతి చేసుకుంటున్న విషయాన్నీ ఈ సందర్భంగా గుర్తు చేశారు. బుధవారం యాచారం మండల కేంద్రంలో రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి తోపాటు కమిషన్ సభ్యులు, కెవిఎన్ రెడ్డి, గోపాల్ రెడ్డి, భవానీ రెడ్డి, వ్యవసాయశాఖ డైరెక్టర్ బి గోపి, కమిషన్ మెంబర్ సెక్రెటరీ గోవిందు, మార్కెటింగ్ శాఖ అడిషనల్ డైరెక్టర్ రవికుమార్, అగ్రికల్చర్ అధికారి హరి వెంకటప్రసాద్, జిల్లా వ్యవసాయ, ఉద్యానవన, మార్కెటింగ్ శాఖల అధికారులు పర్యటించారు. ముందుగా యాచారంలోని రైతు వేదికలో స్థానిక రైతులతో కలిసి సమావేశమయ్యారు. యాచారం మండలంలోని మూడుగ్రామాలైన గడ్డమల్లయ్య గూడ, చౌదర్ పల్లి, మొండి గౌరెల్లి గ్రామాల్లో ఉద్యాన వన శాఖ ఆధ్వర్యంలో పైలట్ ప్రాజెక్టు కింద చేస్తున్న కూరగాయల సాగు పై చర్చించారు. ఈ సందర్భంగా రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి మాట్లాడుతూ.. కూరగాయలు , ఆకుకూరలు పండించే ఈ ప్రాంతాన్ని వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో హార్టికల్చర్ హబ్ గా ప్రకటించిన విషయానన్ని గుర్తుచేశారు. ప్రస్తుతం రైతు బిడ్డా ఐనా సీఎం రేవంత్ రెడ్డి కూడా రైతాంగం కోసం అనేక కార్యక్రమాలు చేస్తున్నారని తెలిపారు. చుట్టుపక్కల రైతాంగానికి ఆదర్శంగా ఉండేలా యాచారం మండలంలో మూడు గ్రామాల్ని పైలట్ గా తీసుకొని ఉద్యానవన పంటల సాగు చేస్తున్నట్లు వివరించారు. ఇక స్థానిక ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ.. యాచారం మండలంలో ఫార్మా సిటీ వస్తే ప్రజలు బతకలేరని పదేండ్లు పోరాటం చేశామన్నారు. కోదండారెడ్డి ఒత్తిడి మేరకే ఇక్కడా ఫార్మా సిటీ రాకుండా పోయిందన్నారు. ఫోర్త్ సిటీ కోసం కొత్తగా భూసేకరణ చేయమని.. ఒకవేళ భూసేకరణ చేయాల్సి వస్తే.. రైతులకు నచ్చిన ధరకే చేస్తామన్నారు. కొంతమంది బ్రోకర్లు రైతులను మోసం చేసే కుట్ర జరుగుతోందని, నానక్ నగర్, మేడిపల్లి, కురుమిద్ద గ్రామాల్లో ప్రజలు చైతన్యవంతంగా ఉండాలన్నారు. రైతు వేదికలో సమావేశం ముగియగానే రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి తన సొంత స్థలం వద్దకు ప్రజాప్రతినిధులను, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ అధికారులను తీసుకెళ్లారు. దాదావు 2వేల గజాలకు పైగా ఉన్న తన సొంత స్థలాన్ని ప్రభుత్వానికి అప్పగిస్తున్నట్లు ప్రకటించారు. వాస్తవానికి ఆ స్థలం తన బాబాయ్ గోమిడికా మల్లారెడ్డి సొంత స్థలమని, ఐతే అప్పట్లో ఊరి రైతులకోసం తన కోరిక మేరకు తన బాబాయ్



మల్లారెడ్డి కేటాయించినట్లు కోదండరెడ్డి తెలిపారు. ఆ స్థలంలో 2009లో అప్పటి రాజ్యసభ సభ్యుడు కేవీపీ రామచందర్ రావు ఎంపీ నిధులు కేటాయిస్తే.. కమ్యూనిటీ భవనం నిర్మించామని తెలిపారు. ప్రస్తుతం ఈ భవనంలో స్థానిక రైతులు వివిధ వ్యవసాయ కార్యక్రమాలు చేసుకుంటున్నారు. ఐతే దీన్ని పూర్తిగా వ్యవసాయశాఖకు ఉచితంగా ఇవ్వనున్నట్లు కోదండరెడ్డి వ్యవసాయశాఖ డైరెక్టర్ గోపికి వివరించారు. రైతు కమిషన్ కోదండరెడ్డి నిర్ణయానికి స్థానిక ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఈ విషయాన్నీ సీఎం దృష్టికి తీసుకెళ్లి, ప్రత్యేక నిధులతో అభివృద్ధి చేసి రైతులకు మరింత అందుబాటులో ఉండేలా చూస్తానని హామీ ఇచ్చారు. అక్కడి నుండి వారంతా యాచారం బస్ స్టాండ్ పక్కనే ఉన్న స్థలాన్ని పరిశీలించారు. యాచారంలో మోడల్ మార్కెట్ ఏర్పాటుకు ఆ స్థలం బాగుందని, దాదావు 2 ఎకరాలకు పైగా ఉన్న ఆ స్థలాన్ని భూసేకరణ కింద సేకరించి మోడల్ మార్కెట్ ఏర్పాటు చేసే బాగుంటదిని నిర్ణయం తీసుకున్నారు.

## ఇథనాల్ ఫ్యాక్టరీపై వ్యతిరేకత

### ప్రజల్లో ఆగ్రహావేశం వాహనాలకు నిప్పు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: పెద్ద ధన్వాడ ఇథనాల్ ఫ్యాక్టరీని వ్యతిరేకిస్తూ ప్రజలు నిరసనకు దిగారు. అయితే శాంతియుతంగా నిరసన తెలుపుతున్న వారిని పోలీసులు హౌజ్ అరెస్ట్ చేశారు. దీంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. జిల్లాలోని రాజోలి మండలంలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. పెద్ద ధన్వాడ ప్రతిపాదిత ఇథనాల్ ఫ్యాక్టరీని వ్యతిరేకిస్తూ 12 గ్రామాల ప్రజలు బుధవారం నిరసన కార్యక్రమానికి పిలుపునిచ్చారు. ఇందుకు ప్రజా సంఘాల నాయకులు మద్దతు తెలిపారు. ఈ క్రమంలో ఉదయం నుంచి పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. ఎవ్వరినీ కూడా ఇథనాల్ కంపెనీ పరిసరాల్లోకి రానీయకుండా గట్టి భద్రతను కల్పించారు. అంతేకాకుండా శాంతియుతంగా నిరసన తెలుపుతున్న వారిని హౌజ్ అరెస్ట్ చేసి ఇంట్లో నుంచి బయటకు రానీయకుండా అడ్డుకున్నారు. దీంతో పరిస్థితి ఉగ్రరూపం దాల్చింది.
తాము శాంతియుతంగా నిరసన తెలిపేందుకు ప్రయత్నిస్తుంటే పోలీసులు అరెస్టు ఎలా చేస్తారంటూ ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కంపెనీ ఏర్పాటు చేసే స్థలానికి పలు గ్రామాల ప్రజలు చేరుకున్నారు. కంపెనీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఇథనాల్ కంపెనీ కోసం ఏర్పాటు చేసిన కంటైనర్కు నిప్పు పెట్టారు. పలు వాహనాలను కూడా ధ్వంసం చేశారు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు.. ఆందోళనకారులను చెదరగొట్టే ప్రయత్నం చేశారు. ఇథనాల్ కంపెనీ వద్దంటూ ప్రజలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. శాంతియుతంగా చేసే నిరసనలకు అనుమతి ఇవ్వకపోవడంతో ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చింది.

సూర్య సంపాదకీయం
గురువారం
5 జూన్ 2025

editpage@suryaa.com

# రష్యాకి అండగా ఉండాలి భారత్!

భారతదేశం మరియు రష్యా మధ్య సంబంధాలు సామాన్యమైన ద్వైపాక్షిక సంబంధాలు కాదు. వీటి వెనుక దశాబ్దాల నమ్మకాలు, రక్షణ, సాంకేతిక, భద్రతా, అంతర్జాతీయ వ్యవహారాలలో పరస్పర మద్దతు ఉన్నాయి. ముఖ్యంగా శీతల యుద్ధ కాలం నుండి రష్యా (అప్పుడు సోవియట్ యూనియన్) భారతదేశానికి ఇచ్చిన మద్దతు అసాధారణం.1971లో బంగ్లాదేశ్ విమోచన యుద్ధ సమయంలో అమెరికా, చైనా, పాకిస్తాన్ కలిసి భారత్ను ఒంటరిగా విడదీయాలనే ప్రయత్నం చేసిన సందర్భంలో, భారత్కు సాహసోపేతంగా మద్దతుగా నిలిచింది రష్యా. అదే సమయంలో సైనికంగా, నౌకాదళంగా, మరియు రాజకీయంగా భారత్కు తోడుగా నిలిచింది. ఇది కేవలం ఒక ఉదాహరణ.

భారత్ ఇప్పటి వరకు ఉపయోగిస్తున్న అధికశాతం రక్షణ సామగ్రి ఫైటర్ జెట్లు (ఎస్ యు -30 ఎం కి ఐ ), ట్యాంకులు (టి -90), మిస్సైల్ సిస్టమ్స్ (ఎస్ -400), హెలికాప్టర్లు (కామోవ్ ), తుపాకులు,అన్నీ రష్యా లేదా రష్యా సహకారంతో తయారవుతున్నవే. ఈ పాయింట్ను బలంగా తీసుకోవాలి ఎందుకంటే భద్రత పరంగా భారత్కు బలమైన ఆధారంగా రష్యా నిలిచింది.

అంతేకాకుండా, రష్యా భారత్కు శాంతి భద్రత, తృటిపడే పాకిస్తాన్ లేదా చైనాపై స్టాండ్ తీసుకునే విషయంలో ఎప్పుడూ నమ్మకమైన భాగస్వామిగా నిలిచింది. అందుకే ఇప్పుడు రష్యా ఒంటరిగా ఉన్న, ఉక్రెయిన్ ఆధునిక డ్రోన్ యుద్ధాల ద్వారా వాయుసేనను తీవ్రంగా గాయపరచిన సమయంలో భారత్ తన భాగస్వామిక ధర్మాన్ని పాటించాల్సిన అవసరం ఉంది.

భారత్ సార్వభౌమతను, భద్రతను, అంతర్జాతీయ స్నేహ సంబంధాల విలువను తెలుసుకునే దేశంగా ఇప్పటి ఉక్రెయిన్-రష్యా యుద్ధం సందర్భంలో రాజనీతికంగా ధైర్యంగా, వ్యూహాత్మకంగా మద్దతుగా ఉండాలి. ఇది సైనికంగా కాకపోయినా, డిప్లొమాటిక్, ఆర్థిక, నూతన వ్యవస్థల అభివృద్ధి మరియు యునైటెడ్ నేషన్స్ వంటి వేదికలలో మద్దతుగా ఉండడం ద్వారా వ్యక్తమవుతుంది.

ఈ సహకారం కేవలం రష్యాకు ఋణం తీర్చడం కాదు భారత భవిష్యత్తు భద్రతకు పెట్టుబడి కూడా. ఎందుకంటే, నేడు రష్యా శత్రువులు రేపు మన శత్రువులు కావచ్చు. ఉక్రెయిన్ ఈ రోజు డ్రోన్లతో విమానాలు తగలబెడితే పాకిస్తాన్ లేదా చైనా కూడా రేపు అదే విధానాన్ని అనుసరించవచ్చు. అందువల్ల, రష్యాకు సాంకేతిక సహాయం ఇవ్వడం ద్వారా భారత్ కూడా కొత్త రక్షణ మాదిరులను నేర్చుకోవచ్చు, అభివృద్ధి చేసుకోవచ్చు.

భారతదేశం గత కొన్నేళ్లుగా రష్యాపై వ్యూహాత్మకంగా ఎంతో ఆధారపడుతోంది. ఈ ఆధారపడటం కేవలం ఆయుధ కొనుగోళ్ల పరిమితిలో మాత్రమే కాదు, సాంకేతిక పరిజ్ఞానం, శాంతి స్థాపనలో సహకారం, అంతర్జాతీయంగా భారత్కు మద్దతు లాంటి అనేక అంశాలలో ఉంది. భారత సైన్యంలో ప్రస్తుతం విస్తృతంగా ఉపయోగిస్తున్న ఆయుధాల్లో చాలా శాతం రష్యా నుంచి వచ్చినవే. ఉదాహరణకు, భారత వైమానిక దళంలో ప్రస్తుత ప్రధాన శక్తిగా ఉన్న ఎస్ యు -30 ఎం కె ఐ యుద్ధవిమానాలు, ఎం ఐ జి ఫైటర్లు, ట్యాంకులుగా పనిచేస్తున్న టి-90ల నుండి మొదలుకొని, ఐ ఎన్ ఎస్ చక్రా న్యూక్లియర్ సబ్మెరిన్ వరకుబీఇవన్నీ రష్యా దేశానికే ప్రతినిధ్యం వహిస్తున్న పరికరాలు. ఇవన్నీ భారత రక్షణ వ్యవస్థకు బలాన్ని అందించే కీలకమైన సాధనాలు. రష్యా నుంచి వస్తున్న ఆయుధాలు మాత్రమే కాకుండా, భారతదేశం సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా అనేక సందర్భాల్లో రష్యా నుంచే పొందుతోంది. బ్రహ్మోస్ క్షిపణి ప్రణాళిక వంటి ఉమ్మడి అభివృద్ధి ప్రాజెక్టులు భారత-రష్యా బంధాన్ని మరింత బలంగా తీర్చిదిద్దాయి. అంతేకాదు, ప్రపంచ దేశాలు ఆయుధాలను ఇవ్వడంలో అనేక నిబంధనలు విధించగా, రష్యా మాత్రం అలాంటి అడ్డంకులు లేకుండా అవసరమైన సమయంలో అవసరమైన ఆయుధాలను సరఫరా చేసింది. ఇది కేవలం వ్యాపార సంబంధం కాదు, అది ఒక ఆత్మీయత, అనుబంధం కలిగిన వ్యూహాత్మక భాగస్వామ్యం. ఇటీవల ఉక్రెయిన్ ద్వారా జరిగిన డ్రోన్ దాడుల్లో రష్యా సుమారు 40 యుద్ధ విమానాలను కోల్పోయింది. ఇది ఒకవైపు రష్యా సైనిక శక్తిని కొంత మేర తక్కువ చేసే ప్రమాదం కలిగిస్తే, మరోవైపు ప్రపంచానికి డ్రోన్ యుద్ధాల ధోరణిని స్పష్టం చేసింది. భారత్ ఈ పరిస్థితిని కేవలం రష్యా బలహీనతగా కాకుండా, భవిష్యత్తులో డ్రోన్ ఆధారిత యుద్ధాలకు సిద్ధంగా ఉండాల్సిన అవసరం ఉన్న సాంకేతిక హెచ్చరికగా కూడా చూడాలి. ఉక్రెయిన్ చేసే ఈ తరహా దాడులు రేపు పాకిస్తాన్, చైనా వంటి శత్రు దేశాల నుంచి కూడా వచ్చే అవకాశం ఉంది. అటువంటి సమయంలో రష్యా అనుభవం భారత్కు ఒక పాఠశాలగా పనిచేయగలదు.

ఈ సమయంలో భారత్ రష్యాకు అండగా ఉండడం ద్వారా రెండు దేశాల బంధం మరింత బలపడుతుంది. ఈ సహకారం ద్వారా రష్యా కూడా భారతదేశాన్ని ప్రపంచ పటములో మరింత బలంగా నిలబెట్టగలదు. అంతర్జాతీయంగా ఐక్యరాజ్య సమితి, బ్రిక్స్ వంటి వేదికలపై భారత్కు మద్దతు ఇచ్చే అంశాల్లో రష్యా పాత్ర కీలకంగా ఉంటుంది. మరిన్ని ఉమ్మడి ప్రాజెక్టులు, సంయుక్త వ్యూహాలు, శక్తి వనరుల మార్పిడి వంటి విషయాల్లో భారత్కు లాభం కలుగుతుంది. ఇవన్నీ కలిసి ఇప్పుడు భారత్ రష్యాకు చేయాల్సిన మద్దతు కేవలం ఒక అనుకంప కాదు, అది ఒక వ్యూహాత్మక అవసరంగా మారింది.

రష్యా ఇప్పటివరకు భారతదేశానికి ఇచ్చిన సహాయానికి ఇప్పుడు భారత్ కృతజ్ఞతగా వ్యవహరించాల్సిన సమయం ఇదే. ఇది కేవలం సైనిక సహకారం పరంగా కాకుండా, రాజకీయ, ఆర్థిక, అంతర్జాతీయ పరంగా కూడా బలాన్ని పెంచే దిశగా పరిగణించాలి. భారత్ యొక్క స్వావలంబన, సార్వభౌమతపై ఆధారపడిన విదేశాంగ విధానాన్ని కొనసాగిస్తూ, ప్రపంచ స్థాయిలో బలమైన మిత్రదేశంగా రష్యాను నిలబెట్టుకోవాల్సిన బాధ్యత భారత్దే.

# ఐపిఎల్ ఆట మాత్రమే కాదు,అంతకుమించి



- భారతదేశ క్రీడా చరిత్రలో మరొక గర్వకారణమైన ఘట్టం
- అభిమానులను ఆనందంతో ముంచెత్తిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు
- దేశానికి ఆర్థిక, వ్యాపార, మానవ వనరుల, గ్లోబల్ ఇమేజ్ పరంగా అపారమైన లాభాలు
- కేవలం ఐపీఎల్ కారణంగా కొన్ని రాష్ట్రాలకు అదనపు ట్యాక్స్ ఆదాయం
- దేశం క్రీడా, సాంకేతిక, ఆతిథ్య శక్తిని ప్రపంచానికి చాటిన ఐపిఎల్

తేజస్వి
హైదరాబాద్

2025లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు ఐపీఎల్ (ఇండియన్ ప్రీమియర్ లీగ్) ట్రోఫీ గెలుచుకొని అభిమానులను ఆనందంతో ముంచెత్తింది. ఇది కేవలం ఓ జట్టు విజయం మాత్రమే కాదు, భారత దేశ క్రీడా చరిత్రలో మరొక గర్వకారణమైన ఘట్టం. అయితే ఐపిఎల్ ప్రయోజనాలు కేవలం ఆటతో మాత్రమే పరిమితం కావు. ఇది భారత దేశానికి ఆర్థిక, వ్యాపార, మానవ వనరుల, గ్లోబల్ ఇమేజ్ పరంగా అపారమైన లాభాలను అందిస్తోంది.

2008లో ప్రారంభమైన ఐపీఎల్ చిన్నపాటి ప్రయోగంగా కనిపించినా, ఇది కొద్ది సంవత్సరాల్లోనే ప్రపంచపు అతిపెద్ద క్రీడా లీగ్గా మారింది. స్టార్ టీవీ, జియో సినిమా వంటి ప్రసారదారులు వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడంలోనూ, ఆటగాళ్ల వేలంలలో కోట్లలో ధరలు పలకడంలోనూ ఇది కనిపిస్తుంది. భారతదేశ క్రికెట్ అభివృద్ధికి ఇది బలమైన వేదికగా నిలిచింది.

ఐపీఎల్ ప్రతి సంవత్సరం భారత ఆర్థిక వ్యవస్థలో వేల కోట్ల రూపాయలు జత చేస్తుంది. టికెట్ విక్రయాలు, స్టేడియం ఖర్చులు, బ్రాండింగ్, బట్టలు, ఫుడ్ బిజినెస్, ప్రయాణాలు %-% ఇలా అనేక రంగాల్లో ఉద్యోగావకాశాలను కల్పిస్తుంది. కేవలం ఐపీఎల్ కారణంగా కొన్ని రాష్ట్రాలకు అదనపు ట్యాక్స్ ఆదాయం వస్తుంది. ఐపీఎల్ అనేది ప్రపంచంలోనే అత్యధికంగా టీవీ ప్రకటనలు వచ్చే లీగ్లలో ఒకటి. టోర్నమెంట్ సమయంలో ఎఫ్ ఎం సి జి బ్రాండ్స్, కార్ల కంపెనీలు, ఫైనాన్స్ సంస్థలు, ఓటిటి ప్లాట్ఫామ్లు తమ ఉత్పత్తులను విపరీతంగా ప్రమోట్ చేస్తాయి. ఈ ప్రకటనలు భారతీయ మార్కెటింగ్ రంగానికి ఒక జోష్ను తెస్తాయి.

ప్రతి మ్యాచ్ జరిగే నగరాల్లో పర్యాటక హొటళ్లు, రిసార్టులు, రీస్టారెంట్లు పూర్ణంగా భర్తీ అవుతాయి. విదేశాలనుంచి వచ్చే పర్యాటకులు, ఆటగాళ్లు భారత కులీనతను అనుభవిస్తూ స్థానిక ఆర్థిక వ్యవస్థకు లాభాలు అందిస్తారు.ప్రపంచంలోని అత్యుత్తమ క్రికెటర్లు భారతదేశం వచ్చే అవకాశం కోసం ఎదురుచూస్తారు. ఐపిఎల్ అనేది దేశం యొక్క క్రీడా, సాంకేతిక, ఆతిథ్య శక్తిని ప్రపంచానికి చాటింది. విదేశీ మీడియా, బోర్డులు కూడా ఐపిఎల్ ఫార్మాట్ను అనుసరిస్తున్నాయి.

ఐపిఎల్ వల్ల విదేశీ క్రికెటర్లకు భారతదేశం ప్రధాన గమ్యంగా మారింది. అబీ డి విలియర్స్, బ్రావో, గ్లెన్ మాక్స్వెల్, రషీద్ ఖాన్ వంటి ఆటగాళ్లు ఐపిఎల్ వల్ల భారతదేశాన్ని తమ రెండవ ఇల్లు అనుకుంటున్నారు. వారు స్థానిక యువ క్రికెటర్లకు గైడ్గా మారారు.ఐపిఎల్ చూసి ఎంతో మంది యువత క్రీడలపట్ల ఆకర్షితులవుతున్నారు. తమను తాము ఒక రోజు కోహ్లీ, ధోనీ, బుమ్రా స్థానంలో చూడాలని కలలు కంటు న్నారు. ఇది దేశంలో ఆరోగ్యకరమైన క్రీడా సంస్కృతికి దారితీస్తోంది.

హొటళ్ల నుండి ట్యాక్సీల వరకూ, కెమెరా టెక్నిషియన్ల నుండి మీడియా స్టాఫ్ వరకూ ఐపీఎల్ కారణంగా అనేక రంగాలకు ఉద్యోగాలు, ఆదాయ వనరులు కలుగుతున్నాయి. మీడియా కంపెనీలు, టీవీ చానళ్లు, డిజిటల్ ప్లాట్ఫామ్లు కొత్త కంటెంట్తో ముందుకు వస్తున్నాయి.చెన్నై, ముంబయి, బెంగళూరు, హైదరాబాద్ వంటి నగరాలకు ఐపీఎల్ రోజులలో ఆర్థిక కార్యకలాపాలు విపరీతంగా పెరుగుతాయి. రాష్ట్ర ప్రభుత్వాలకు వేల కోట్ల రూపాయల ఆదాయం వస్తుంది.

ఐపీఎల్ దేశ ప్రతిష్ఠను ప్రపంచ వ్యాప్తంగా పెంచింది. ప్రపంచ క్రికెట్లో భారత్కు ఉన్న ఆధిపత్యాన్ని మరింత బలంగా చాటింది. భారత బోర్డుని ప్రపంచంలో అత్యంత ధనవంతమైన క్రికెట్ బోర్డుగా నిలిపింది.భారత్ను ఆదర్శంగా తీసుకొని ఇతర దేశాలు తమ తమ లీగ్ల ప్రారంభిస్తున్నాయి. పీఎస్ఎల్, బీబీఎల్, సీపీఆర్ఎల్ వంటి లీగ్లు భారత ఐపిఎల్ కు ప్రభావితమై రూపొందించబడ్డాయి. భవిష్యత్తులో భారత్ ప్రపంచ మల్టీ లీగ్ల కేంద్రంగా మారే అవకాశముంది.

వివిధ రాష్ట్రాలకు చెందిన ఆటగాళ్లు ఒకే జట్టుగా కలిసి ఆడటంతో భారతీయులలో గౌరవభావన పెరుగుతుంది. ఇది ప్రాంతీయతను తగ్గించి దేశభక్తిని పెంచుతుంది. 2023 నుంచి ప్రారంభమైన మహిళల ఐపీఎల్ ద్వారా మహిళలకూ సమాన అవకాశాలు లభిస్తున్నాయి. ఇది మహిళా క్రీడాకారిణులకు ప్రేరణగా మారింది.

ఐపీఎల్ కేవలం క్రికెట్ ఆట మాత్రమే కాదు, అది ఒక సంస్కృతి, ఒక ఆర్థిక శక్తి, మరియు ప్రపంచానికి భారత్ను ఒక ఆట ఆధిపత్యం గల దేశంగా నిలబెట్టే ప్రాముఖ్యమైన వేదిక. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 2025లో టైటిల్ గెలవడం ఈ వేదికను మరింత శ్రద్ధతో చూడటానికి దోహదపడింది. ఇది దేశవ్యాప్తంగా ఆనందాన్ని కలిగించడమే కాకుండా, భారత దేశానికి కలిగే ప్రయోజనాలను కూడా చాటిచెప్పింది. ఆటగాళ్ల మధ్య వర్ణభేదాలు లేకుండా, మత భేదాలు లేకుండా అందరూ ఒకే టీమ్కు ప్రాతినిధ్యం వహించడం సామాజిక ఐక్యతకు దోహదపడుతుంది. దేశవ్యాప్తంగా చిన్న పట్టణాలు మరియు గ్రామాల నుండి వచ్చిన య-ువకులకు ఇది ఒక కలలా మారుతుంది. తమ జీవితం మారిపోతుందని, ఒక మార్గం ఉందని ఈ లీగ్ చూపిస్తుంది. ఆటను ప్రేమించే వారు ఇప్పుడు దాన్ని తమ వృత్తిగా మార్చుకునే అవకాశాలు పొందుతున్నారు. ఇదంతా కేవలం ఆటను ఆనందించటానికి మాత్రమే కాదు, దేశ ఆర్థిక వ్యవస్థలో కూడా భారీ స్థాయిలో వాటా కలిగి ఉంటుంది. వేల కోట్ల రూపాయల రూపంలో విదేశీ పెట్టుబడులు, బహుళ జాతీయ కంపెనీల స్పాన్సర్షిప్లు భారతదేశ ఆర్థిక వ్యవస్థకు ఊపును అందిస్తున్నాయి.

ఐపిఎల్ సమయంలో కనిపించే మార్కెటింగ్ వ్యూహాలు, వ్యాపార కలయికలు, బ్రాండ్ ప్రమోషన్లు, దేశీయ మరియు అంతర్జాతీయ మీడియా సమావేశాలు అన్నీ కలిసి భారతదేశాన్ని ఒక వ్యాపార కేంద్రంగా మారుస్తున్నాయి. అంతర్జాతీయ ఆటగాళ్లు భారత్కు రావడం, ఇక్కడ సుఖంగా గడపడం, భారత ఆటగాళ్లతో కలిసి ఆడటం ప్రపంచానికి ఓ సందేశాన్ని ఇస్తుంది %-% ఇది ఆతిథ్యానికి, శాంతికి, కలిసికట్టుగా ముందుకు పోయే సంస్కృతి గల దేశం అని.

ఇలా అనేక రంగాల్లో ఐపిఎల్ ద్వారా దేశానికి ఉపయోగాలు అందుతున్నాయి. విద్యార్థులకు అవకాశాలు, మీడియా రంగానికి వృద్ధి, య-ువతలో ఆత్మవిశ్వాసం, మహిళల పాత్ర విస్తరణ %-% ఇవన్నీ కలిసి భారతదేశాన్ని ఒక కొత్త దిశలో నడిపిస్తున్నాయి. అంతేకాకుండా ఆటతో పాటు భారతీయుడు ఆలోచించే దిశను కూడా ఈ లీగ్ ప్రభావితం చేస్తోంది.

ఈ అన్నింటి తుది ఫలితంగా, భారతదేశం కేవలం ఆటలలోనే కాదు, అభివృద్ధిలో, సమానత్వంలో, శక్తిలో, ఆత్మవిశ్వాసంలో గ్లోబల్ లీడర్గా ఎదుగుతోంది. ఐపిఎల్ ద్వారా వచ్చిన మార్పు దీర్ఘకాలికంగా దేశాన్ని ప్రభావితం చేస్తుంది. ఇది ఆట ద్వారా ఏర్పడిన ఆర్థిక, సాంకేతిక, సామాజిక ఉద్యమం. ఇది క్రికెట్ పట్ల ప్రేమను దేశపట్ల గౌరవంగా మార్చిన ఉద్యమం. ఇది యువత కలలను వాస్తవంగా మార్చిన వేదిక. ఈ క్రమంలో 2025లో ఆర్ సి బి విజయం కేవలం ఒక జట్టు గెలుపు మాత్రమే కాదు, భారతదేశం గెలుపుకి ప్రతీక. దేశం ఎప్పుడూ ముందుకు పోతుంది అనే నమ్మకానికి దారి. ఐపిఎల్ కేవలం ఆట మాత్రమే కాదు, భారత్ భవిష్యత్తు కూడా!

# మూడో ప్రపంచ యుద్ధం దిశగా దేశాల అడుగులు ?

డాక్టర్. కోలాహలం రామ్ కిశోర్
9849328496

- ఆకస్మిక భీకర దాడులు చేస్తున్న ఉక్రెయిన్
- ప్రతీకారేచ్ఛతో రగిలి పోతున్న రష్యా
- ఇదు దేశాల పంతాలతో సామాన్యులే సమిధలు
- శరణార్థ శిబిరాలపైనా దాడులు అమానుషం
- సాధారణ పౌరులు - చిన్నారులు - మహిళల మరణాలు పెరుగుతున్నాయ్
- శాంతి వచనాల వల్లెవేస్తునే పరస్పర దాడులు చేస్తున్న ఇరుదేశాలు

జూన్ 1, 2025 రాత్రి, ఉక్రెయిన్ రష్యా వైమానిక స్థావరాలపై దాడి చేసి, 40కి పైగా యుద్ధ విమానాలను ధ్వంసం చేసింది. ఈ దాడి, 18 నెలల ప్రణాళికతో డ్రోన్ల ద్వారా జరిగింది. ఈ ఘటన రష్యా ప్రతిస్పందన, పాశ్చాత్య దేశాల పాత్ర, మూడో ప్రపంచ యుద్ధ భయాల గురించి చర్చను రేకెత్తించింది. ఈ వ్యాసం ఈ అంశాలను రేఖా మాత్రంగా విశ్లేషిస్తుంది.

**రష్యా ప్రతిస్పందన: దాడి లేదా సంయమనం?:** రష్యా ఈ దాడిని "తీవ్రవాద చర్య"గా పేర్కొంది. రష్యా మీడియా, సైనిక బ్లాగర్లు అణు దాడి గురించి మాట్లాడుతున్నారు. 13 విమానాలు ధ్వంసమై, మరికొన్ని దెబ్బతిన్నాయి. రష్యా 472 డ్రోన్లతో ఉక్రెయిన్పై దాడి చేసింది, కానీ అణు ఆయుధాల వాడకం ఇప్పట్లో కనిపించడం లేదు. పుతిన్ యుద్ధ వేషంలో కనిపించినా, శాంతి చర్చలకు సిద్ధంగా ఉన్నట్లు చెబుతున్నారు.

**అమెరికా పాత్ర: రహస్య సహాయమా?:** ఉక్రెయిన్ ఈ దాడి గురించి అమెరికాతో చర్చించినట్లు %శ% పోస్టులు సూచిస్తున్నాయి. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ శాంతి దూతగా కనిపిస్తూ, ఉక్రెయిన్కు సైనిక సహాయాన్ని నిలిపివేశారు. అయినప్పటికీ, ఉక్రెయిన్కు దీర్ఘ-శ్రేణి క్షిపణుల వాడకానికి అనుమతి ఇవ్వడం వెనుక అమెరికా పాత్ర ఉందనే అనుమానాలు ఉన్నాయి. ట్రంప్ 30 రోజుల కాల్పుల విరమణ ప్రతిపాదించారు, దీన్ని ఉక్రెయిన్ ఒప్పుకున్నా, రష్యా తిరస్కరించింది.



**యూరోప్ సహాయం: సమిష్టి కృషి? :** ఈ దాడి వెనుక ఉక్రెయిన్ ఒంటరిగా ఉండకపోవచ్చు. యూకే, ఫ్రాన్స్, జర్మనీ వంటి దేశాలు గూఢచర్యం, శిక్షణ లేదా ఆయుధాల ద్వారా సహాయం చేసి ఉండవచ్చు. యూరోప్ దేశాలు ఉక్రెయిన్కు మద్దతు ఇస్తున్నాయి, కానీ ట్రంప్ రష్యా వైపు మొగ్గడంతో ఆందోళనలో ఉన్నాయి.

**అణు భయం, మూడో ప్రపంచ యుద్ధం? :** రష్యా అణు ఆయుధాలు ఉపయోగించే అవకాశం తక్కువే, కానీ భయం ఉంది. ఈ దాడి మూడో ప్రపంచ యుద్ధానికి దారితీసే అవకాశం తక్కువ, కానీ నాటో దేశాలపై రష్యా దాడి చేస్తే పరిస్థితి మారవచ్చు. అప్పుడు అమెరికా, యూరోప్ ఒకవైపు, రష్యా, చైనా, ఉత్తర కొరియా మరోవైపు నిలవవచ్చు.

**విదేశీ మీడియా, ప్రజల అభిప్రాయాలు::** పాశ్చాత్య మీడియా ఉక్రెయిన్ దాడిని ధైర్యంగా చిత్రీకరిస్తోంది. అమెరికాలో 59% మంది ఉక్రెయిన్కు మద్దతు ఇస్తున్నారు. రష్యా మీడియా ఈ దాడిని దూషిస్తూ, ప్రతీకారం తీర్చుకోవాలని పిలుపునిస్తోంది. %శ%లో కొందరు అమెరికా పాత్రను ప్రశ్నిస్తున్నారు.

చివరిగా, ఉక్రెయిన్ దాడి దాని సాహసోపేతమైన పట్టుదలను చూపిస్తుంది. కానీ యుద్ధం ముదిరే ప్రమాదం ఉంది. రష్యా దూకుడుగా స్పంది స్తోంది, కానీ అణు దాడి అవకాశం తక్కువ. అమెరికా శాంతి చర్చ లు చేస్తూనే ఉక్రెయిన్కు సహాయం చేస్తోంది. యూరోప్ ఉక్రెయిన్కు అండగా ఉంది. ఇస్తాంబుల్లో జరిగే చర్చలు శాంతికి ఆశాకిరణంగా ఉన్నాయి.

# మేఘా వేమూరి బహిష్కరణ అప్రజాస్వామికం

- జె.జె.సి.పి. బాబూరావు
94933 19690

- పాలస్తీనాపై ఇజ్రాయిల్ చేస్తున్న మారణ కాండను విమర్శించమే నేరమా?
- ఎం.ఐ.టి నుండి ఆమె వెలి అక్కడి 'అప్రజాస్వామ్యానికి నిదర్శనం
- ఇప్పటికే విశ్వవిద్యాలయాల అమెరికాలోని కళాశాల క్యాంపస్లలో నిరసనలు
- మేఘా వేమూరి చూపిన ధైర్యానికి ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు
- గ్రాడ్యుయేషన్ వేడుకలో ఆమె ప్రసంగ వీడియో సోషల్ మీడియాలో విస్తృతం

అమెరికాలోని ప్రతిష్టాత్మక మసాచుసెట్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎం.ఐ.టి) లో అభ్యసించిన భారత సంతతి విద్యార్థిని మేఘా వేమూరి గత నెల 29 నాడు 'గ్రాడ్యుయేషన్ డే' సందర్భంగా ప్రసంగిస్తూ ప్రధానంగా పాలస్తీనాపై ఇజ్రాయిల్ యుద్ధ చర్యలను 'నరమేధం'గా పేర్కొనడం తద్వారా అంతర్జాతీయ దృష్టిని ఆకర్షించారు. ఈ రకంగా పాలస్తీనాపై ఇజ్రాయిల్ చేస్తున్న మారణ కాండను విమర్శిస్తూ ప్రసంగిస్తూ పాలస్తీనాకు అండగా నిలిచిన మేఘా వేమూరిని అమెరికాలోని మసాచుసెట్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎం.ఐ.టి) గ్రాడ్యుయేషన్ వేడుకల నుండి బహిష్కరించినట్లు ఆ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ మెలిసా నోబెల్స్ ప్రక టించి ఆమెతోపాటు ఆమె తల్లితండ్రులను సైతం క్యాంపస్ నుండి బయ టకు పంపించడం అప్రజాస్వామికం. నిజానికి అతి పెద్ద ప్రజాస్వామిక దేశంగా వెలుగొందు తున్న అమెరికాలో ఈ తరహా ఘటన చోటుచేసుకో వడం 'అప్రజాస్వామ్యానికి నిదర్శనంగా నిలిచింది' అని చెప్పవచ్చు. నిజా నికి 'ప్రజాస్వామిక దేశం అని గొప్పగా చెప్పుకునే అమెరికా దేశం చరిత్ర మొత్తం అప్రజాస్వామికమయం' అని చెప్పడంలో ఏమాత్రం సందేహం లేదు.

గాజాలో ఒకపక్క ఇజ్రాయిల్ భీకర యుద్ధాన్ని కొనసాగిస్తున్న తరు ణం లోను మరియు అదే సమయంలో మరోపక్క విశ్వవిద్యాలయాల సంబంధాల గురించి అమెరికాలోని కళాశాల క్యాంపస్లలో నిరసనలు పెల్లుబిక్కుతున్న తరుణంలోను మసాచుసెట్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎం.ఐ.టి) వేదిక నుండి భారతీయ-అమెరికన్ విద్యార్థిని మేఘా వేమూ రి చేసిన ఇజ్రాయెల్ - పాలస్తీనా సంఘర్షణపై బలమైన రాజకీయ విమర్శనా త్మకమైన వ్యాఖ్యలు చేయడం ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించడమే కాకుండా విస్తృత చర్చకు దారితీస్తున్నాయి. ఈ తరుణంలో మేఘా వేమూరి చూపిన ధైర్యాన్ని ప్రపంచవ్యాప్తంగా ప్రజానీకం ప్రశంసిస్తూనే ఉన్నారు.

మేఘా వేమూరి తల్లిదండ్రులు ఆంధ్రప్రదేశ్కు చెందినవారు. అయితే ఆమె జార్జియా (అమెరికా) లోని ఆల్ఫారెట్టాలో పుట్టి పెరిగారు. ఆమె 2021లో ఆల్ఫారెట్ట హై స్కూల్ నుండి పట్టభద్రురాలయ్యారు.అదే సం వత్సరం ఆమె మసాచుసెట్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎం.ఐ.టి) లో చేరి కంప్యూటర్ సైన్స్, న్యూరోసైన్స్ మరియు భాషాశాస్త్రంలో ట్రిపుల్ మేజర్తో తన అండర్ గ్రాడ్యుయేట్ డిగ్రీని పూర్తి చేశారు. గ్రాడ్యుయేటింగ్ క్లాస్ అధ్యక్షురాలిగాను ఆమె కొనసాగుతున్నారు. మెక్గోవర్న్ ఇన్స్టిట్యూట్ ఫర్ బ్రెయిన్ రీసెర్చ్లో రీసెర్చ్ అసిస్టెంట్గాను ఆమె వ్యవహరించారు. మేఘా వేమూరి 2021 లో నేషనల్ మెరిట్ స్కాలర్ అవార్డు పొందారు. తన విద్యా విజయాలకు మించి విప్లవాత్మక ఆలోచన లకు వేదికను అందిం చాలనే లక్ష్యంతో ఉన్న ఆమె మసాచుసెట్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎం.ఐ.టి) విద్యార్థి బృందం అయిన రిటర్న్ రెవల్యూ షన్ లోను సభ్యురాలుగా ఉన్నారు.ఇటీవలి కాలంలో పాలస్తీనా అనుకూల మరియు ఇజ్రాయి ల్ వ్యతిరేక నిరసనలు తీవ్రతరం అవుతూనే ఉన్నాయి. ఈ క్రమంలోనే మేఘా వేమూరి 'స్వేచ్ఛా పాలస్తీనా' కోసం గళమెత్తారు. పాలస్తీనా సంఘీభా వాని కి ప్రతీకగా మేఘా వేమూరి ఎరుపు కెఫియే ( హిజాబ్ వంటిది ) ధరించి గ్రాడ్యుయేషన్ వేడుకలో పాల్గొన్నారు. ఆమె ప్రసంగ వీడియో సోషల్ మీడియాలో విస్తృతంగా వైరల్ అయింది. ఈ రకంగా ఇజ్రాయెల్కు వ్యతిరేకంగా మేఘా వేమూరి చేసిన విమర్శలను కొందరు వ్యతిరేకించారు. అయితే మసాచుసెట్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎం.ఐ.టి) గ్రాడ్యుయేషన్ వేడుకను రాజకీయ మైదానంగా ఆమె ఉపయోగించారని మరికొందరు అభ్యంతరాలు వ్యక్తీకరించారు.



మేఘా వేమూరి తన ప్రసంగంలో పాలస్తీనియన్లకు బలంగా సంఘీభావాన్ని ప్రకటించారు. 'పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ దాడికి అమెరికా మాత్రమే కారణం కాదు. మన యూనివర్సిటీ కూడా సహాయం చేస్తూ ప్రోత్సహిస్తూనే ఉంది. కాని ఇది సరైన విధానం ఏమాత్రం కాదు' అని మేఘా వేమూరి తీవ్రంగా విమర్శించారు. ఇజ్రాయిల్ తో తమ వర్సిటీ చేసుకున్న ఒప్పందాలను ఆమె అంతే తీవ్రంగా వ్యతిరేకించారు. ఇజ్రాయెల్ పాలస్తీనాను భూమి నుండి పూర్తిగా తుడిచిపెట్టడానికి ప్రయత్నిస్తుంది. ఆ ప్రయత్నాలలో మసాచుసెట్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎం.ఐ.టి) భాగం కావడం సిగ్గుచేటు. అలాగే ఇజ్రాయెల్ సైనిక సంస్థలతో రీసెర్చ్ సంబంధాలను కొనసాగిస్తుంది. ఇది గాజాలో జరుగుతున్న హింసకు సహాయం చేస్తుందని ఆమె ఘాటుగా విమర్శించారు. మసాచుసెట్స్ వర్సిటీ విద్యార్థులు అటువంటి హింసాకాండను ఎటువంటి పరిస్థితుల్లోనూ సహించే ప్రసక్తే లేదు. జాతి విధ్వంసాన్ని అసలే హర్షించరు. అలాంటి జాతి విధ్వంసక ఇజ్రాయెల్ సైన్యంతో సంబంధాలను తెంచుకోవాలి' అని ఆమె స్పష్టంగా పేర్కొనడం గమనార్హం.

గాజాలో శాశ్వత కాల్పుల విరమణకు మసాచుసెట్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎం.ఐ.టి) విద్యార్థులు పిలుపు ఇవ్వడం శుభపరిణామం. ఈ ఈ క్రమంలోనే విద్యార్థులు శాంతికోసం ముందుకు సాగడం గమనార్హం. 'మసాచుసెట్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎం.ఐ.టి) యాజమాన్యం ప్రో-పాలస్తీనా ఉద్యమకారులను బెదిరింపులు, భయపెట్టడం, అణచివేతల ద్వారా అడ్డుకుంటూనే ఉంది.

అయిననూ వారు వెనకడుగు వేయడం లేదు. ఇజ్రాయెల్ దాడిలో పాలస్తీనా ఒక రకంగా నాశనం అయిపోయింది. అక్కడి ప్రజలు బాంబు దాడులతో, ఆకలి కొరతతో చనిపోతూ ఉన్నారు. మేము గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి జీవితాలను మరింతగా ముందుకు కొనసాగిస్తున్నాము. మా జీవితాలను శాస్త్రవేత్తలుగా, ఇంజనీర్లు గాను, విద్యావేత్తలు గాను, నాయకులు గాను తీర్చిదిద్దుకుటున్నాం. కాని గాజాలో ఇప్పుడు ఒక్క విశ్వవిద్యాలయం కూడా మిగలలేదు. అందువలన పూర్వ విద్యార్థులుగా ఇజ్రాయిల్ తో సంబంధాలను తెంచుకోవాలి అని వర్సిటీని డిమాండ్ చేస్తూనే ఉంటాము' అని మేఘా వేమూరి పేర్కొన్నారు. విశ్వవిద్యాలయ అధికారుల నుండి బెదిరింపులు మరియు అణచివేతలను ఎదుర్కొంటున్నప్పటికీ 'విద్యార్థులు పాలస్తీనాకు మద్దతుగా నిలబడడం నూతన సమాజ నిర్మాణానికి బాటలు వేయనుంది' అని నిర్దిష్టంగా చెప్పవచ్చు. 'అమెరికాలోని చాలా మంది విద్యార్థుల హృదయాలలో భయాందోళనలు గూడుకట్టుకుని ఉండేవి. మీరు ఇంతకు ముందు భయం అనే అడ్డంకిని ఎదుర్కొన్నారు. సరైన దాని కోసం నిలబడటానికి మీరు దానిని ఇంధనంగా మార్చారు. ఒక జాతి విధ్వంసాన్ని ప్రజలు ఏమాత్రం సహించలేరు. మసాచుసెట్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎం.ఐ.టి) స్వేచ్ఛా పాలస్తీనాను కోరుకుంటుందని మీరు ప్రపంచానికి చూపించారు' అని మేఘా వేమూరి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించడం నిజంగా అద్భుతం. అంతిమంగా మేఘా వేమూరి అమెరికాలోని మసాచుసెట్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎం.ఐ.టి) గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా 'స్వేచ్ఛా పాలస్తీనా కోసం చేసిన ప్రసంగం ప్రపంచ చరిత్రలో సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది' అని సగర్వంగా చెప్పవచ్చు.

## టైటాన్ ఎడ్జ్ ఆఫ్ న్యూ మ్యూరల్స్ కలెక్షన్



ఇండియా ఆఫ్ టు ఆల్ థిన్ వాచ్ బ్రాండ్ టైటానియం ఎడ్జ్ బై దిన్ హీట్ సొంతం చేసుకున్న న్యూ మ్యూరల్స్ కలెక్షన్ ఆఫ్ ఫ్యాషన్ అండ్ ఇంజనీరింగ్ తో అత్యుత్తమంగా ప్రకటించింది. 'కళాత్మకంగా ఇంజనీరింగ్ చేయబడింది' అంటే 'వెంట్ డిజైన్ నుండి కళాత్మక రూపం' ఈ కొత్త కలెక్షన్ వేసవిలో రంగు, తేలిక మరియు అధునికత యొక్క ఇర్రెసిస్టిబుల్ మిశ్రమం. కేవలం 4.3 మిమీ సన్నగా ఉన్న ఈ వాచ్ అందం యొక్క దాని సాదా కానీ ఆకట్టుకునే డిజైన్లో ఉంది. ఈ ఉపయోగంలో జరిగినది టైటాన్ ఆఫ్ స్పెషల్ 1.15 మిమీ ఎడ్జ్ 9081 మూవ్మెంట్, ఈ టెక్నాలజీ రూపం చాలా ప్రత్యేకంగా ఉంటుంది. దీని సన్నని మరియు స్టైలిష్ లుక్ వేసవిలో తేలికపాటి హోల్డ్ డ్రెస్సింగ్ ఫర్ఫెక్ట్ ఫర్ఫెక్ట్ - మీరు పని చేసే ప్రదేశం అయినా లేదా ఏదైనా బ్రంచ్ అయినా. స్పెషల్ టాక్ యొక్క మ్యూరల్స్ కలెక్షన్ దాని డయల్స్ ఆఫ్ కలర్- పింక్ బ్లూ (బ్లష్ బ్లూ), సేజ్ గ్రీన్ మరియు లైట్ ఎల్లో - జో సమ్మర్ ఆఫ్ స్వీట్నెస్, ఐస్ క్రీం కూల్నెస్ మరియు సాఫ్ట్ లైట్ల సూర్యకాంతి ఇన్స్పైర్ అర్ నుండి.

టైటాన్ ఆఫ్ చీఫ్ సేల్స్ ఎండ్ మార్కెటింగ్ ఆఫీసర్ ఇమాజినేషన్ కలర్ఫుల్ ఆఫ్ వర్థ్ ఇన్ విత్ వి మినిమలిజం టు వన్ న్యూ ప్యూపాయింట్స్ ఫ్రమ్ సా అంటే - ఇలా హూ షేడ్స్, ఎమోషన్స్ అండ్ సమ్మర్ ఆఫ్ కిన్ స్పొంటేనిటీ టు వన్ మా విత్ బీటింగ్ వాక్స్. ఈ క్యాంపెయిన్ కలెక్షన్ వెస్ట్ కలర్ఫుల్ మరియు లివింగ్ ఫీలింగ్ ఇమేజెస్ ఎవర్ సమ్మర్ ఆఫ్ ఫ్రీడం, డెలికేసీ అండ్ సెల్ఫ్-లైటింగ్ చాలా బాగా ప్రతిబింబిస్తుంది. ఈ కొత్త ఆఫర్ యొక్క టైటాన్ ఎడ్జ్ ఒకే ఒక వాచ్ నంబర్, బదులుగా వన్ ఎక్స్పీరియన్స్ అంటే- ఒక సీజన్, వన్ ఫీలింగ్ అండ్ వన్ స్టైల్ స్టేట్మెంట్.

## సౌర సామర్థ్యాన్ని విస్తరించిన మారుతి సుజుకి



న్యూఢిల్లీ : తన కార్యకలాపాలలో పునరుత్పాదక ఇంధన వినియోగాన్ని పెంచాలనే తన నిబద్ధతను బలోపేతం చేస్తూ, మారుతి సుజుకి ఇండియా లిమిటెడ్ తన సౌర సామర్థ్యాన్ని రెండు కొత్త ప్రాజెక్టులతో 30 మెగా వాట్స్ పవర్ విస్తరించినట్లు ప్రకటించింది. కంపెనీ హర్యానాలోని ఖార్ఖోదాలోని తన కొత్త సౌకర్యంలో 20 మెగా వాట్స్ పవర్ సౌర విద్యుత్ ప్రాజెక్టు ప్రారంభించింది మరియు దాని మనేసర్ సౌకర్యంలో మరో 10 మెగా వాట్స్ పవర్ సౌర సామర్థ్యాన్ని జోడించింది. ఈ అదనపు ప్రాజెక్టులతో, గత ఏడాది కాలంలో ఎంఎస్ఐఎల్ తన అన్ని ప్రాంతాలలో మొత్తం సౌరశక్తి సామర్థ్యం 49 మెగా వాట్స్ పవర్ నుండి 79మెగా వాట్స్ పవర్ కి పెరిగింది.

మారుతి సుజుకి ఇండియా లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ - సీఈఓ శ్రీ హిసాషి టకేయుచి మాట్లాడుతూ, "మా మాతృ సంస్థ సుజుకి మోటార్ కార్పొరేషన్ యొక్క ఎన్విరాన్మెంట్ విజన్ 2050 మరియు భారత ప్రభుత్వం పునరుత్పాదక శక్తిపై దృష్టి సారించడంతో, మేము మా కార్యకలాపాలలో పునరుత్పాదక శక్తి వినియోగాన్ని క్రమపద్ధతిలో పెంచుతున్నాము. 2030-31 నాటికి, మారుతి సుజుకి రూ 925 కోట్లకు పైగా పెట్టుబడితో 319 మెగా వాట్స్ పవర్ సౌర సామర్థ్యాన్ని చేరుకోవాలని యోచిస్తోంది. మేము ఉత్పత్తిని నాలుగు మిలియన్ యూనిట్లకు పెంచుతున్నప్పుడు, ఆ వృద్ధిని సమానమైన ప్రతిష్టాత్మకమైన స్థిరమైన ఇంధన పద్ధతులతో సరిపోల్చడానికి మేము కట్టుబడి ఉన్నాము. ఈ సౌర విద్యుత్ విస్తరణ ఉద్గారాలను తగ్గించడమే కాకుండా, స్థిరమైన ఇంధన పర్యావరణ వ్యవస్థను సృష్టించే దిశగా కీలకమైన అడుగు మరియు పర్యావరణానికి సానుకూలంగా దోహదపడుతుంది." అన్నారు.

## పారస్ హెల్త్కేర్లో 360 వన్ అసెట్ ఇన్వెస్ట్



ముంబై: 360 వన్ వామ్ అనుబంధ సంస్థ 360 వన్ అసెట్ ఉత్తర భారతదేశంలో అగ్రగామి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ చెయిన్ అయిన పారస్ హెల్త్లో రూ. 170.60 కోట్ల పెట్టుబడి ప్రక్రియను పూర్తి చేసింది. ప్రాథమిక పెట్టుబడితో పాటు, ప్రస్తుత ఇన్వెస్టరు పాక్షిక నిష్క్రమణతో సెకండరీ పెట్టుబడి పెట్టడం ఇందులో భాగంగా నిల్వాయి.

హెల్త్కేర్ సేవల్లో అపార అనుభవమున్న ఎంట్రప్రెన్యూర్ , ధర్మేందర్ నాగర్ నెలకొల్పిన పారస్ హెల్త్కేర్ ఉత్తర భారతదేశంలోని ప్రథమ శ్రేణి, ద్వితీయ శ్రేణి నగరాలవ్యాప్తంగా ఎనిమిది ఆస్పత్రుల్లో 2,000 పైగా పడకలను నిర్వహిస్తోంది. అందుబాటు ధరల్లో, అత్యంత నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో గ్రూప్ పేరొందింది.

"భారతీయ హెల్త్కేర్ సర్వీసెస్ విభాగంలో ఇది మాకు ఏడో పెట్టుబడి. దీర్ఘకాలికంగా ఈ రంగం గణనీయంగా వృద్ధి చెందుతుందన్న మా నమ్మకానికి ఇది నిదర్శనం. అంతగా సేవలు అందని కష్టమర్లకు నాణ్యమైన వైద్య సేవలను అందుబాటు వ్యయాల్లో అందించే క్రమంలో పారస్ హెల్త్తో జట్టు కట్టడం మాకు గర్వకారణం. మార్కెట్లో అగ్రగామి అయిన మా ఫ్రీ-ఐపీవో ప్యూహంలో ఈ పెట్టుబడి భాగంగా ఉంటుంది" అని 360 వన్ అసెట్ సీనియర్ ఫండ్ మేనేజర్ (ప్రైవేట్ హెడ్ ఉమేష్ అగ్రవాల్ తెలిపారు.

## ఇన్ఫినిక్స్ ప్రో గేమింగ్ స్మార్ట్ ఫోన్ జీటీ 30 ప్రో లాంచ్



న్యూ ఢిల్లీ : కొత్త తరం స్మార్ట్ ఫోన్ బ్రాండ్ ఇన్ఫినిక్స్ జీ టి 3 ప్రో ని ఇండియా లో లాంచ్ చేసింది. అసలైన గేమింగ్ ఫిలాసఫీ తో ఇన్ఫినిక్స్ జీ టి 30 ప్రో మెరుగైన పనితీరు ని అద్భుతమైన థర్మల్ డిజైన్ ని మరియు ఆకట్టుకునే కంట్రోల్ ఫీచర్ లను అందిస్తూ మెరుగైన పనితీరు ని అందిస్తుంది. ప్రత్యేకమైన లాంచ్ రోజు ఆఫర్ ధర అనగా 22,999 రూపాయలు (ఆఫర్స్ తో పాటు) తో మొదలుపెట్టి జీ టి 30 ప్రో జూన్ 12 2025 నుండి ఫ్లిప్కార్ట్ లో కొనుగోలు కోసం అందుబాటులో ఉంటుంది. డార్క్ ఫ్లేర్ (ఆర్ జి బి ఎల్ ఈ డి లైట్ ల తో) మరియు బ్లేడ్ వైట్( వైట్ ఎల్ ఈ డి లైటింగ్) తో అందుబాటులో ఉంటుంది. ఈ పరికరం గేమింగ్ ని మిడ్ ప్రీమియం విభాగం లో పునర్నిర్వచిస్తూ పరిశ్రమ లో మొదటి అధునీకరణ ల ను మరియు పనితీరు తో కూడిన గేమింగ్ డిజైన్ ని కావాలి అనుకునే వారికి తప్పకుండా అందిస్తుంది.

"జీ టి 30 ప్రో ఇన్ఫినిక్స్ మరియు ఇండియా గేమింగ్ అనుభవానికి మంచి లాంచ్ స్పేస్ ని అందిస్తాం. మొబైల్ గేమింగ్ అనేది ముఖ్యం అవ్వడం వల్ల ఆటగాళ్లు ఈరోజు కాన్సెటిక్ అప్డేట్ ల కన్నా మెరుగైన వాటిని ఆశిస్తున్నారు. వారు సాటిలేని పనితీరు ని. ఆధునిక థర్మల్ డిజైన్ ని మరియు మునిగిపోయే గేమింగ్ అనుభవాన్ని అందిస్తారు. సాటిలేని చొరవ తో జీ టి 30 ప్రో ఈ అవసరాలను చేరుకుంటుంది మరియు అది ప్రపంచంలో మొదటి మీడియా టెక్ డిమెన్సిటీ 8350 అల్టిమేట్ ప్రాసెసర్. అది క్రాఫ్టన్ సర్టిఫై చేసిన 120 ఎఫ్ పి ఎస్ బి జి ఎం ఐ మద్దతు, జీ టి షోల్డర్ ట్రిగ్గర్ లు మరియు బోల్డ్ సైబర్ మెచ డిజైన్ తో మనకు నచ్చిన ఆర్ జి బి లైటింగ్ ని అందిస్తుంది. గేమింగ్ అనుభవాన్ని మెరుగుపరచడానికి ఈ స్మార్ట్ మోడ్, ఎక్స్ బూస్ట్, ఏ ఐ ఆధారిత ని మెరుగుపరచడం మరియు హాప్టిక్స్ ని జోడించి మరింత మెరుగైన మరియు మెరుగైన గేమ్ ప్లే ని అందిస్తుంది. అని ఇన్ఫినిక్స్ ఇండియా యొక్క సి ఈ ఓ అనీష్ కపూర్ లాంచ్ లో మాట్లాడుతూ అన్నారు.

## జెఈఈ-2025లో అన్అకాడమీ లెర్నర్స్ అద్భుత ఫలితాలు



జెఈఈ అడ్వాన్స్ 2025 ఫలితం వెలువడింది ఎ మరియు ఈ సంవత్సరం, అన్అకాడమీ కొత్త విజయగాథను సృష్టించింది. 4129 కంటే ఎక్కువ అన్అకాడమీ విద్యార్థులు జెఈఈ అడ్వాన్స్ 2025లో ఉత్తీర్ణులయ్యారు, సరైన మార్గదర్శకత్వం, కృషి మరియు సాంకేతికతతో ఏ లక్ష్యాన్ని అయినా సాధించవచ్చని నిరూపించారు.

ఉనాకాడమీ సహ వ్యవస్థాపకుడు సుమిత్ జైన్, విజయం సాధించిన విద్యార్థులందరినీ అభినందించారు మరియు ఇలా అన్నారు: "మా విద్యార్థులు ఇంత పెద్ద సంఖ్యలో జెఈఈ అడ్వాన్స్ 2025లో అద్భుతంగా రాణించడం చూసి మేము చాలా సంతోషంగా ఉన్నాము. ఉజ్వల్ కేసరిని మరియు ఇతర విజేతలను మేము హృదయపూర్వకంగా అభినందిస్తున్నాము. ఈ విజయం విద్యార్థుల కృషి ఫలితమే కాదు, మా అంకితభావంతో కూడిన ఉపాధ్యాయులు మరియు పగలు మరియు రాత్రి పనిచేసే మొత్తం ఉ నాకాడమీ బృందం యొక్క ఫలితం. విద్యార్థులు తమ కలలను నిజం చేసుకునేలా మేము అదే అభిరుచి మరియు నిబద్ధతతో వారికి మద్దతు ఇస్తూనే ఉంటాము." అన్నారు.

## మే నెలలో ఎన్ ఎం డి సి అత్యుత్తమ పనితీరు

NMDC

హైదరాబాద్ : దేశంలో అతిపెద్ద ఇనుప ఖనిజ ఉత్పత్తిదారు ఎన్ ఎం డి సి , కంపెనీ ప్రారంభం నుండి మే నెలలో అత్యుత్తమ భౌతిక పనితీరును నమోదు చేసింది. జాతీయ మైనర్ మే నెలలో 4.43 ఎంటి ఉత్పత్తి చేసి 4.34 ఎంటి ఇనుప ఖనిజాన్ని విక్రయించింది, ఇది ఉత్పత్తి మరియు అమ్మకాలలో అసాధారణ వృద్ధిని సూచిస్తుంది. ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ మరియు మే నెలల్లో సంచిత ఉత్పత్తి మరియు అమ్మకాలు 8.43 ఎంటి మరియు 7.94 ఎంటి గా ఉన్నాయి, వీటిలో ఏప్రిల్లో అత్యధికంగా 4.00 ఎంటి మరియు 3.63 ఎంటి ఉత్పత్తి మరియు అమ్మకాల గణాంకాలు ఉన్నాయి, ఇవి %6%268 బలమైన పునాదిని వేసాయి, ఇది ఎన్ ఎం డి సి యొక్క చారిత్రాత్మక వాల్యూమ్లను స్థిరంగా అధిగమించే సామర్థ్యాన్ని మరియు స్థిరమైన వృద్ధిని హైలైట్ చేస్తుంది.

ఎన్ ఎండి అమితవ ముఖర్జీ, "ఎన్ ఎం డిసి కంపెనీ చరిత్రలో మే నెలలో అత్యుత్తమ పనితీరును నమోదు చేసింది, ఉత్పత్తి మరియు అమ్మకాలలో అసాధారణ పెరుగుదల మా కార్యాచరణ నైపుణ్యాన్ని మరియు సరిహద్దులను అధిగమించే, అవసరాలను చేసే మరియు నిరంతరం అభివృద్ధి చెందుతున్న ప్రశ్రుతి దృశ్యంలో అభివృద్ధి చెందే సామర్థ్యాన్ని ప్రతిబింబిస్తుంది. ఈ ఆర్థిక సంవత్సరానికి బలమైన స్వరంతో, మేము వృద్ధిని వేగవంతం చేయడం, స్మార్ట్ టెక్నాలజీలను స్వీకరించడం మరియు మైనింగ్ రంగానికి స్థిరమైన, స్వావలంబన భవిష్యత్తును నిర్మించడంపై దృష్టి సారించాము."

2030 నాటికి దాని వార్షిక ఇనుప ఖనిజ ఉత్పత్తి సామర్థ్యాన్ని 100ఎంటి కి రెట్టింపు చేయాలనే ఎన్ ఎం డిసి వ్యూహాత్మక దార్శనికతకు ఈ మైలురాయి అనుగుణంగా ఉంది. ఈ ప్రతిష్టాత్మక లక్ష్యాన్ని సాధించడానికి, కంపెనీ స్లర్రీ పైప్లైన్లు, బెనిఫిషియేషన్ ప్లాంట్లు మరియు స్లాట్యార్డ్ యొక్క దేశవ్యాప్తంగా నెట్వర్క్తో సహా అధునాతన మౌలిక సదుపాయాలలో భారీగా పెట్టుబడి పెడుతోంది.

ప్రపంచ మైనింగ్ ప్రకృతి దృశ్యం సాంకేతికత మరియు అంతర్జాతీయ సహకారం ద్వారా అభివృద్ధి చెందుతున్నందున, ఎన్ ఎం డిసి భారతదేశం మరియు ప్రపంచం కోసం స్థిరమైన మరియు స్థితిస్థాపక వనరుల అభివృద్ధికి కట్టుబడి ఉన్న భవిష్యత్తుకు సిద్ధంగా

## ఐఎస్ బి మరియు సమున్నాటి అగ్రి-టెక్ లెర్నింగ్

Samunnati | ISB

హైదరాబాద్ : భారతీయ వ్యవసాయంలో సమ్మిళిత ఆవిష్కరణలను వేగవంతం చేసే వ్యూహాత్మక చర్యలో భాగంగా, సమున్నాటి అగ్రి ఇన్నోవేషన్ ల్యాబ్ సహకారంతో ఐఎస్ బి సెంటర్ ఫర్ బిజినెస్ ఇన్నోవేషన్, జూన్ 9, 2025న హైదరాబాద్లోని ఐఎస్ బి క్యాంపస్లో అగ్రి-టెక్ లెర్నింగ్ టేబుల్ను నిర్వహిస్తుంది.

ఆలోచనా నాయకులు మరియు అభ్యాసకుల ఉన్నత స్థాయి సమావేశంగా నిర్వహించబడిన ఈ రౌండ్టేబుల్, %6%4% పర్యావరణ వ్యవస్థలో స్కేలింగ్ టెక్నాలజీ స్వీకరణ కోసం కార్యాచరణ మార్గాలను అన్వేషించడానికి జాగ్రత్తగా ఎంపిక చేసిన 50 మందికి పైగా పాల్గొనేవారిని ఒకచోట చేర్చుతుంది. " ఎఫ్ పిఓ ల కోసం స్కేలింగ్ అగ్రి-టెక్ - వృద్ధి స్థిరత్వం కోసం ఆవిష్కరణలు" అనే శీర్షికతో ఈ కార్యక్రమం మూడు ముఖ్యమైన ఇతివృత్తాల చుట్టూ పరిష్కారాలను అభివృద్ధి చేయడానికి ఒక వేదికగా పనిచేస్తుంది: వ్యవసాయ సాంకేతికతను మరింత సరసమైనదిగా మరియు స్కేలబుల్గా మార్చడం, డిజిటల్ పబ్లిక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ను బలోపేతం చేయడం మరియు వాతావరణ-స్మార్ట్ ఆవిష్కరణలను ముందుకు తీసుకెళ్లడం.

"లోతైన ప్రభావం ఉద్దేశపూర్వక సంభాషణను కలుసుకున్నప్పుడు నిజమైన మార్పు జరుగుతుందని మేము విశ్వసిస్తున్నాము" అని ఐఎస్ బిలో మార్కెటింగ్ స్ట్రాటజీ అండ్ ఇన్నోవేషన్ మాజీ డీన్ మరియు నోవార్టిస్ చైర్ ప్రొఫెసర్ ప్రొఫెసర్ రాజేంద్ర శ్రీవాస్తవ అన్నారు. "ఈ లెర్నింగ్ టేబుల్ చర్యకు మించి కార్యాచరణ సహకారంగా మారడానికి రూపొందించబడింది - ఆవిష్కరణ, విధానం మరియు గ్రామీణ మార్కెట్ల మధ్య చుక్కలను అనుసంధానిస్తుంది." అన్నారు.

## విత్తన సరఫరా చెయిన్ లో కనీసవేతనాలపై

### ఈసీహెచ్ ఒచర్చ నిర్వహించిన



హైదరాబాద్ : ఎనేబ్లింగ్ చైల్డ్ అండ్ హ్యూమన్ రైట్స్ విత్ సీడ్ ఆర్గనైజేషన్ (ఈసీహెచ్ఓ) విత్తన రంగ ప్రతినిధులతో సీడ్ సప్లై చెయిన్ లో కనీస వేతనాలు అనే అంశంపై చర్చా కార్యక్రమాన్ని నిర్వహించింది. జూన్ 4న హైదరాబాద్ లోని బీహెచ్ లోని ఒయాసిస్ కాన్ఫరెన్స్ రూమ్ లో ఈ కార్యక్రమం జరిగింది. ప్రముఖ విత్తన కంపెనీలు, పౌర సమాజ సంస్థలు, పరిశ్రమ ప్రతినిధులు ఇందులో పాల్గొన్నారు. పలు సీజన్లకు సంబంధించి మక్కజొన్న విత్తనోత్పత్తిలో కనీస వేతనాల పైలట్ ప్రాజెక్ట్ ఫలితాలు, దాని నుంచి నేర్చుకున్న ఉత్తమ విధానాల గురించి చర్చ జరిగింది.

ఈసీహెచ్ఓ వ్యవస్థాపక సభ్యులైన బాయర్, సింజెంటా, ఈస్ట్ వెస్ట్ సీడ్ ఇండియా, బీఏఎస్ఎఫ్ నన్హెమ్స్, అడ్వాంటా, హెచ్ఎం. క్లాజ్, సీడ్ వర్క్స్, గ్లోబల్ రీసెర్చ్ ఈ కన్సల్టేషన్ కార్యక్రమానికి అండగా నిలిచాయి. విత్తనోత్పత్తి రంగంలో వేతన నిబంధనలు అమలయ్యేలా చేయడంలో తాము చేపట్టిన కార్యక్రమాలు, ఫలితాలు, నేర్చుకున్న అంశాలను వివరించాయి. సాధించిన ప్రగతిని వివరించాయి. ఎదురైన సవాళ్లను తెలిపాయి. మక్కజొన్న విత్తనోత్పత్తిలో కనీస వేతనాల పైలట్ ప్రాజెక్ట్ (2022-2025) అందించిన ఫలితాలపై ఈ కార్యక్రమం ప్రధానంగా దృష్టి పెట్టింది. విత్తనోత్పత్తిదారులు, లేబర్ కాంట్రాక్టర్లు, రైతులు నెట్ వర్క్ లు, స్థానిక ప్రభుత్వ సంస్థలు ఈ పైలట్ ప్రాజెక్టులో పాల్గొన్నాయి. నిర్మాణాత్మక ప్రణాళికల ద్వారా ఆయా కంపెనీలు ఈ పైలట్ ప్రాజెక్ట్ గురించి వివరించాయి. కనీస వేతనాల అమలుకు సంబంధించినుల నిబంధనలు పాటించేలా చేయడం, ఫీల్డ్ బృందాలకు సంబంధించి సామర్థ్యం నిర్మాణం, మెరుగైన డాక్యుమెంటేషన్, క్రమంగా మెరుగుదలకు చర్యల గుర్తింపు లాంటి అంశాలు ప్రస్తావించాయి ఈసీహెచ్ఓ ప్రధాన కార్యదర్శి డాక్టర్ దవులూరి వెంకటేశ్వర్లు తెలిపారు.

## లార్జ్ & మిడ్-క్యాప్ ఫండ్ను ఆవిష్కరించిన శామ్కో ఎంఎఫ్

SAMCO MUTUAL FUND

ముంబై: గత ఎనిమిది నెలలుగా గణనీయంగా కరెక్షన్ల లోనైన మార్కెట్లు క్రమంగా రికవరీ సంకేతాలు కనపరుస్తున్నాయి. మూమెంటం ఇన్వెస్టింగ్ వ్యూహాలను అమలు చేసేందుకు అనువైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో శామ్కో అసెట్ మేనేజ్మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ (SAMCO Asset Management Private Limited) తమ శామ్కో లార్జ్ మిడ్ క్యాప్ ఫండ్ను ఆవిష్కరించింది. స్థిరత్వం అందించే లార్జ్ క్యాప్ స్టాక్స్, వృద్ధి అవకాశాలు కల్పించే మిడ్ క్యాప్ కంపెనీల్లో పెట్టుబడుల మేళవింపుతో ఈ ఫండ్ ఉంటుంది. ఈ న్యూ ఫండ్ ఆఫర్ (ఎన్ఎఫ్ఓ) 2025 జూన్ 05న ప్రారంభమై 2025 జూన్ 19న ముగుస్తుంది. సంస్థకు చెందిన స్వంత సిఏ ఆర్ ఈ మూమెంటం (క్రాస్ సెక్షనల్, అబ్సల్యూట్, రెవెన్యూ, ఎర్నింగ్స్ మూమెంటం) వ్యూహంతో ఇది పనిచేస్తుంది. ఈ కేటగిరీలో ఈ తరహా వ్యూహంతో పనిచేసే ఏకైక ఫండ్ ఇదే. ఈ ఎన్ఎఫ్ఓలో ఇన్వెస్టర్లు ఏకమొత్తంగా కనీసం రూ. 5,000 నుంచి పెట్టుబడి పెట్టొచ్చు. లేదా నెలకు రూ. 500 నుంచి సిప్ రూపంలో ఇన్వెస్ట్ చేయొచ్చు (కనీసం 12 వాయిదాలు కట్టాలి). దీనికి నిఫ్టీ లార్జ్మిడ్క్యాప్ 250 టోటల్ రిటర్న్ ఇండెక్స్ (టీఆర్ఐ) బెంచ్మార్క్గా ఉంటుంది. . నిరాలీ భన్సాలీ, . ఉమేశ్ కుమార్ మెహతా, ధవల్ జి. ధనానీ దీన్ని సంయుక్తంగా నిర్వహిస్తారు.

మార్కెట్ క్యాపిటలైజేషన్పరంగా టాప్ 250 కంపెనీల నుంచి ఎంపిక చేసిన సంస్థల స్టాక్స్ ఈ ఫండ్ పోర్ట్ఫోలియో వైవిధ్యంగా ఉంటుంది. మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ మార్గదర్శకాలకు అనుగుణంగా లార్జ్ మరియు మిడ్క్యాప్ స్టాక్స్లో కనీసం చెరో 35 శాతం పెట్టుబడులను కేటాయించేలా ఈ ఫండ్ ఉంటుంది.

"హైట్-బాల్ క్రికెట్లో బ్యాటింగ్ యావరేజ్ మరియు స్ట్రైక్ రేట్ మేళవింపు డాబీఎస్ ఆర్ ఏ పదజాలం, ఒక ఆటగాడు చూపే ప్రభావాన్ని నిర్ధారిస్తుంది. అలాగే, పెట్టుబడి విజయవంతం కావాలంటే స్థిరత్వం (యావరేజ్), మూమెంటం (స్ట్రైక్ రేట్) మధ్య సమతౌల్యత ఉండాలి. మా కొత్త ఫండ్ మధ్యేమార్గంగా, అప్పంగా ఇదే మేళవింపుతో సుస్థిరమైన దీర్ఘకాలిక వృద్ధికి తోడ్పడే సాధనంగా ఉపయోగపడుతుంది. మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా సర్దుకుంటూ, నిలకడగా ఫలితాలనిచ్చే విధంగా మా సిఏఆర్ ఈ మూమెంటం ప్రొసెస్ రూపొందించబడింది" అని శామ్కో అసెట్ మేనేజ్మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో విరాజ్ గాంధీ తెలిపారు.

## జిఈ హెల్త్కేర్ తో టాటా మెమోరియల్ సెంటర్ ఒప్పందం



బెంగళూరు : భారత ప్రభుత్వ అణుశక్తి శాఖ పరిధిలోని గ్రాంట్-ఇన్-ఎయిడ్ సంస్థ అయిన టాటా మెమోరియల్ సెంటర్ , ప్రముఖ ప్రపంచ వైద్య సాంకేతికత, ఫార్మాస్యూటికల్ డయాగ్నోస్టిక్స్ మరియు డిజిటల్ సొల్యూషన్స్ ఇన్నోవేటర్ అయిన జిఈ హెల్త్కేర్ టెక్నాలజీస్ ఇంక్.తో ఒక అవగాహనా ఒప్పందం పై సంతకం చేసింది. దీని ద్వారా జిఈ హెల్త్కేర్ టెక్నాలజీ భాగస్వామిగా మరియు టాటా మెమోరియల్ సెంటర్ క్లినికల్ అంకాలజీ భాగస్వామిగా అత్యాధునిక క్యాన్సర్ రీసెర్చ్ ఇన్నోవేషన్ సెంటర్ను స్థాపించారు. రాబోయే ఐదు సంవత్సరాలకు కీలకమైన ప్రాజెక్ట్ ప్రాంతాలు మరియు సహకార రోడ్మ్యాప్ను నిర్ణయించడానికి 'జాయింట్ వర్కింగ్ గ్రూప్'ను ఏర్పాటు చేయడం ద్వారా క్లినికల్ పరిశోధన మరియు విద్యాపరమైన ఎంగేజ్మెంట్ కార్యకలాపాలను బలోపేతం చేయడం ఈ సహకారం లక్ష్యం. టాటా మెమోరియల్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ సి.ఎస్. ప్రమేష్ మాట్లాడుతూ, "ప్రభుత్వం దీ కేర్ సెంటర్ల స్థాపన, క్యాన్సర్ కేర్ పర్యావరణ వ్యవస్థను విస్తరించడం, క్యాన్సర్ స్క్రీనింగ్ మరియు అవగాహన కార్యక్రమాలను ప్రోత్సహించడం ద్వారా క్యాన్సర్తో పోరాడటానికి వ్యూహాత్మక, విధాన ఆధారిత విధానాన్ని అవలంబిస్తోంది. అయితే, ముందస్తుగా గుర్తించడం, సమానమైన యాక్సెస్ మరియు నివారణ సంరక్షణ ఒక సవాలుగా మిగిలిపోయింది. జిఈ హెల్త్కేర్ వెద్దెక్ట్ ప్రపంచ అగ్రగామిగా ఉండటం మరియు ఆవిష్కరణలు చేసే పరిశోధనను మెరుగుపరచడం మరియు క్యాన్సర్ నిర్ధారణను మెరుగుపరచడం మరియు క్యాన్సర్.

## సైబర్ మోసాల నివారణ కు క్విక్ హీల్ టెక్నాలజీస్ రెడీ





హైదరాబాద్ : సరిహద్దుల మధ్య సైబర్ బెదిరింపులు పెరుగుతున్న నేపథ్యంలో మరియు పౌరులలో డిజిటల్ పాదముద్ర పెరుగుతున్న నేపథ్యంలో, సైబర్ భద్రతలో భారతదేశంలో అత్యంత విశ్వసనీయమైన పేరు క్విక్ హీల్ టెక్నాలజీస్ లిమిటెడ్, దాని ప్రధాన మోసాల నివారణ పరిష్కారం యాంటీఫ్రాడ్.ఏఐ యొక్క ఫ్రీమియం వెర్షన్ను అందించడానికి వ్యూహాత్మక చర్యను ప్రకటించింది. ఈ సాహసోపేతమైన మరియు సకాలంలో నిర్ణయం పెరిగిన సైబర్ యుద్ధ కార్యకలాపాల మధ్య, ముఖ్యంగా భారతదేశం-పాకిస్తాన్ ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో, డిజిటల్ ఫ్రంట్ భౌతికంగా కీలకమైనది. మోసాలు, స్పైవేర్ మరియు సైబర్ మోసాల నుండి పౌరులను రక్షించడం యొక్క ఆవశ్యకతను గుర్తించి, క్విక్ హీల్ ఈ పరిష్కారాన్ని ఫ్రీమియం ఆఫర్గా విస్తరించింది, వినియోగదారులు నిర్భయంగా డిజిటల్లోకి వెళ్లగలరని నిర్ధారించుకోవడానికి అవసరమైన రక్షణ సాధనాలకు ఎటువంటి ఖర్చు లేకుండా ప్రాప్యతను నిర్ధారిస్తుంది.

"క్విక్ హీల్లో, సైబర్ భద్రత అందరికీ ప్రాథమిక హక్కు అని మేము విశ్వసిస్తున్నాము. డిజిటల్ బెదిరింపులు తరచుగా వాస్తవ ప్రపంచ సంఘర్షణలకు అద్దం పడుతున్న ఈ ఉద్రిక్త కాలంలో, దేశంతో నిలబడటం మన కర్తవ్యం. యాంటీఫ్రాడ్. ఏఐ ఫ్రీమియం వెర్షన్ను అందరికీ ఉచితంగా అందుబాటులో ఉంచడం ద్వారా, జాతీయ ప్రయోజనాలకు మా నిబద్ధతను బలోపేతం చేస్తున్నాము - ప్రతి పౌరుడు సైబర్ నేరస్తులు మరియు మోసగాళ్ల అభివృద్ధి చెందుతున్న వ్యూహాల నుండి రక్షించబడటానికి సహాయం చేస్తున్నాము." అన్నారు.

## ట్రాపికల్ కలెక్షన్ను విడుదల చేసిన మార్క్స్ ఫ్యాషన్



ముంబయి: అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు కలిగిన సంస్థ డిస్నీ, అలాంటి డిస్నీ యొక్క లిలో స్టిచ్ యొక్క ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు ప్రేక్షకులు. అలాంటి షో రిలీజ్ కు ముందు, మార్క్స్ ఫ్యాషన్ యొక్క లేటెస్ట్ కలెక్షన్ ను పిల్లలు, టీన్స్ యువత కోసం ఆవిష్కరించింది. ఈ ఉత్తేజకరమైన కొత్త కలెక్షన్ ట్రాపికల్ ఛార్మ్ ని మరియు ఐల్యాండ్ స్పిరిట్ ను ఆవిష్కరిస్తుంది. ఇది అభిమానులకు లేటెస్ట్ మరియు ఉల్లాసభరితమైన స్టైల్స్ ని అందిస్తుంది.

ట్రెండీ మరియు అందరూ చాలా హ్యాపీగా యాక్సెస్ చేయగల దుస్తులకు ప్రసిద్ధి చెందిన ప్రముఖ ఫ్యాషన్ బ్రాండ్ మార్క్స్ ఫ్యాషన్. మార్క్స్ యొక్క ఉత్సాహభరితమైన కలెక్షన్, మే 24న ముంబయిలోని మెగామాల్ లో జరిగిన ఉత్సాహభరితమైన ప్రదర్శనలో మొదలైంది. ఈ కార్యక్రమంలో ప్రముఖ పేరెంటింగ్ ఇన్ఫ్లుయెన్సర్లు మరియు వారి పిల్లలతో ఒక సరదా ఫ్యాషన్ వాక్ జరిగింది. ఇది స్టోరీ యొక్క ఐలాండ్ స్పిరిట్ కు ప్రాణం పోసింది. నటి బిపాషా బసు షో స్టాపర్గా షోను అలంకరించారు.

"మేము దాదాపు ఒక దశాబ్దం క్రితం మా మొదటి డిస్నీ-థీమ్ డ్ కలెక్షన్ ను ప్రారంభించాము. మేము ఎల్లప్పుడూ డిస్నీ యొక్క టైంలెస్ కథల నుండి ప్రేరణ పొందాము" అని అన్నారు మార్క్స్ ఫ్యాషన్ డిప్యూటీ సీఈఓ సుమిత్ చంద్నా. ఆయన మాట్లాడుతూ... "క్లాసిక్ నుండి ప్రేరణ పొందడం ఎల్లప్పుడూ మా యువ వినియోగదారులతో కనెక్ట్ అవ్వడానికి సహాయపడుతుంది. మా తాజా 'లిలో %6% స్టిచ్-థీమ్ కలెక్షన్ డిస్నీతో మా బలమైన సృజనాత్మక సహకారానికి నిదర్శనంగా నిలుస్తుంది." అని అన్నారు ఆయన.

## 'ఇండియాఎడ్'ను ప్రారంభించిన ఆక్సిలో ఫిన్సర్వ్



భారతదేశంలో విద్యపై దృష్టి సారించిన ఎన్ బి ఎఫ్ సి, ఆక్సిలో ఫిన్సర్వ్, వడ్డీ లేని పాఠశాల మరియు ట్యూషన్ ఫీజు ఫైనాన్సింగ్ సొల్యూషన్ అయిన 'ఇండియాఎడ్'ను ప్రారంభించినట్లు ప్రకటించింది. భారతదేశంలో విద్యకు నిధులు అందించే విధానాన్ని పునర్నిర్వచించడానికి రూపొందించబడిన ఇండియాఎడ్, విద్యార్థులు మరియు విద్యా సంస్థలు ఎదుర్కొంటున్న ఆర్థిక సవాళ్లను పరిష్కరిస్తుంది.

"సంస్థాగత భాగస్వామ్యాలతో ప్రారంభించి, అభ్యాసకులు మరియు విద్యా నిర్వాహకులు ఇద్దరికీ ప్రయోజనం చేకూర్చే రీతిలో అనుకూలీకరించిన ఫైనాన్సింగ్ పరిష్కారాలతో మేము పాఠశాలలు, కళాశాలలు, కోచింగ్ సెంటర్లు, ఎడ్టెక్ ప్లాట్ఫామ్లతో నేరుగా భాగస్వామ్యం చేసుకుంటున్నాము" అని ఆక్సిలో ఫిన్సర్వ్, దేశీయ రుణాల చీఫ్ బిజినెస్ ఆఫీసర్ ఆనంద్ సుబ్రమణ్యం తెలిపారు.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

### సెన్సెక్స్ 260 పాయింట్లు, నిఫ్టీ 77 పాయింట్లు చొప్పున లాభం



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లలో సానుకూల సంకేతాల నడుమ ఉదయం ఫ్లాట్గా ప్రారంభమైన సూచీలు రోజంతా లాభాల్లోనే ట్రేడయ్యాయి. దీంతో వరుసగా మూడు రోజులు నష్టాల్లో ముగిసిన సూచీలకు నేడు బ్రేక్ పడింది. సెన్సెక్స్ ఉదయం 80,777.65 పాయింట్ల (క్రితం ముగింపు 80,737.51) వద్ద ఫ్లాట్గా ప్రారంభమైంది. ఓ మోస్తరు శ్రేణిలో కదలాడిన సూచీ ఇంట్రాడేలో 80,705.18- 81,087.29 మధ్య కదలాడింది. చివరికి ప్రధాన షేర్లలో కొనుగోళ్లతో రాణించిన సూచీ చివరకు 260 పాయింట్ల లాభంతో 80,998 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో 24,644.25 వద్ద గరిష్ఠాన్ని తాకిన నిఫ్టీ చివరకు 77 పాయింట్ల లాభంతో 24,620.20 వద్ద ముగిసింది.

సెన్సెక్స్ 30 సూచీలో ఎటర్నల్, ఇండస్ఇండ్ బ్యాంక్, భారతీ ఎయిర్టెల్, టెక్ మహీంద్రా, రిలయన్స్ ఇండస్ట్రీస్, టాటా మోటార్స్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్, టాటా స్టీల్, హిందుస్థాన్, ఇన్ఫోసిస్, మారుతీ సుజుకీ షేర్లు లాభపడ్డాయి. బజాజ్ఫిన్సర్వ్, యాక్సిస్ బ్యాంక్, టీసీఎస్, టైటాన్, ఎల్అండ్టీ, హెచ్సీఎల్ టెక్నాలజీస్, ఎన్టీపీసీ షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 65.93 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 3,387 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

**లిస్టింగ్ల ఇవే..**

ప్రధాన బోర్డు నుంచి వచ్చిన స్కోడా ట్యూబ్స్ ఐపీఓకు షేర్లు నేడు స్టాక్ మార్కెట్లో ఎంట్రీ ఇచ్చాయి. ఇష్యూ ధర 140 కాగా ఆ ధర వద్దే షేర్లు లిస్ట్ అయ్యాయి. ఇంట్రాడేలో 5 శాతం షేర్లు రాణించాయి. మార్కెట్ ముగిసే సమయానికి ఎన్ఎస్ఈలో కంపెనీ షేర్లు 5 శాతం లాభంతో రూ.147 వద్ద ముగిశాయి. ఎస్ఎంఈ విభాగం నుంచి వచ్చిన నెప్ట్యూన్ పెట్రోకెమికల్ షేర్లు నేడు దలాల్ స్ట్రీట్లో లిస్ట్ అయ్యాయి. ఎన్ఎస్ఈలో 9 శాతం ప్రీమియంతో స్టాక్ ఎక్స్చేంజ్లో ఎంట్రీ ఇచ్చాయి. ఇష్యూ ధర రూ.122 కాగా ఎన్ఎస్ఈలో రూ.132.75 వద్ద ట్రేడింగ్ మొదలు పెట్టాయి. ఇంట్రాడేలో రాణించిన షేర్లు మార్కెట్ ముగిసే సమయానికి ఎన్ఎస్ఈలో 14 శాతం లాభంతో రూ.139 వద్ద ముగిశాయి.



# 4,302కు చేరిన కొవిడ్ కేసులు

● 24 గంటల్లో ఏడుగురు మృతి ● పశ్చిమబెంగాల్లో కొత్తగా 60 కేసులు ఢిల్లీలో కొత్తగా 64 కేసులు

న్యూఢిల్లీ: దేశంలో మరోసారి కొవిడ్ కేసుల సంఖ్య పెరుగుతోంది. కొవిడ్ యాక్టివ్ కేసుల సంఖ్య 4,302కు చేరినట్టు కేంద్ర ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ తెలిపింది. గత 24 గంటల్లో ఏడుగురు మృతి చెందినట్టు సమాచారం. వీరిలో ముగ్గురు 22-27 ఏళ్ల మధ్యలో ఉన్నారని, వీరిలో శ్వాస సంబంధిత సమస్యలు, మధుమేహం వంటి సమస్యలు ఉన్నాయని చెబుతున్నారు. మహారాష్ట్రలో 4, తమిళనాడు, ఢిల్లీలో ఒక్కొక్కరు చొప్పున మరణించారు. కొవిడ్ యాక్టివ్ కేసుల్లో ముందున్న కేరళలో తాజాగా 43 కేసులు వెలుగుచూడటంతో మొత్తం కేసుల సంఖ్య 1,373కు చేరింది. పశ్చిమబెంగాల్లో కొత్తగా 60 కేసులు నమోదై 432కు చేరుకున్నాయి. ఢిల్లీలో కొత్తగా 64 కేసులు నమోదై 457కు చేరింది. గత కరోనా మహమ్మారి సమయంలో తీవ్ర ప్రభావం కనిపించిన మహారాష్ట్రలో కొత్తగా 16 యాక్టివ్ కేసులు నమోదు కావడంతో మొత్తం కేసుల సంఖ్య 510కి చేరింది.వ్యాధి లక్షణాలు కనిపించిన వారిలో సబ్వేరియంట్స్ ఎల్.7, ఎన్బీ.1.8.1లు వేరియంట్లుగా గుర్తించామని, అయితే ఇవి ఆందోళన కలిగించే వేరియంట్లా కాదా అనేది మానిటర్ చేస్తున్నామని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇటీవల తెలిపింది.కాగా, కొత్త సబ్ వేరియంట్లు వెలుగుచూస్తున్నప్పటికీ జేఎన్-1 వేరియంట్ ఎక్కువ మందిలో కనిపిస్తోందని, 53 శాతం పాజిటివ్ కేసుల్లో ఈ వేరియంట్ కనిపిస్తోందని అధికారులు చెబుతున్నారు. ఏప్రిల్లో తమిళనాడులో ఎన్బీ.1.8.1 వేరియంట్ కనిపించగా, ఈ నెల ప్రారంభంలో గుజరాత్లో నాలుగు కేసుల్లో ఎల్ఎఫ్.7 ఉన్నట్టు గుర్తించారు. ప్రజలు ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, రద్దీ ప్రాంతాల్లో మాస్కులు ధరించాలని, శ్వాససంబంధిత ఇబ్బందులు, గొంతు సమస్యలు, జీర్ణాశయంలో ఇబ్బందులు ఉంటే సకాలంలో పరీక్షలు చేయించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఆసుపత్రుల్లో మాక్ డ్రిల్స్ నిర్వహించాలని రాష్ట్రాలకు కేంద్ర సూచనలిస్తోంది.



# కమల్ హాసన్ రాజ్యసభ నామినేషన్ వాయిదా

**చెన్నై:** 'థగ్ లైఫ్' సినిమా ఈవెంట్లో కన్నడ భాషపై మక్కల్ నీది మయ్యం పార్టీ అధినేత, ప్రముఖ నటుడు కమల్ హాసన్ చేసిన వ్యాఖ్యలపై దుమారం రేగిన సంగతి తెలిసిందే. ఈ భాషా వివాదం నేపథ్యంలో ఆయన రాజ్యసభ స్థానానికి నామినేషన్ దాఖలు చేయడాన్ని వాయిదా వేసుకున్నట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. త్వరలో విడుదల కాబోయే తన చిత్రం 'థగ్ లైఫ్' వ్యవహారాలు పూర్తయిన తర్వాతే నామినేషన్ వేయాలని భావిస్తున్నట్లు తెలిపాయి.

**'థగ్లైఫ్' రిలీజ్ ఇష్యూ..** కమల్ మరో పోస్ట్ వైరల్ కమల్ 2018లో ఎంఎన్ఎం పార్టీని స్థాపించారు. విపక్ష ఇండియా కూటమిలో ఇది భాగం. గతేడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తమిళనాడులో డీఎంకే, కాంగ్రెస్ కూటమికి మద్దతు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఒప్పందంలో భాగంగా రాష్ట్రంలోని 39 లోక్సభ స్థానాలు, పుదుచ్చేరిలోని ఒక స్థానంలో ఎంఎన్ఎం ప్రచారం చేసింది. 2025 ఎగువసభ ఎన్నికల్లో ఎంఎన్ఎం పార్టీకి రాజ్యసభ స్థానం ఇచ్చేందుకు డీఎంకే నేతృత్వంలోని కూటమి అంగీకరించింది. 2024 లోక్సభ ఎన్నికల సమయంలో డీఎంకేతో కుదిరిన ఈ ఒప్పందం ప్రకారం ఎంఎన్ఎంకు ఎగువసభ స్థానం కేటాయించారు. దీంతో కమల్ హాసన్ రాజ్యసభకు వెళ్లనున్నారనే విషయాన్ని డీఎంకే-ఎంఎన్ఎం ఇటీవల ఖరారు చేశాయి.

ఇటీవల నిర్వహించిన 'థగ్లైఫ్' సినిమా ఈవెంట్లో తమిళం నుంచే కన్నడ పుట్టిందని కమల్ వ్యాఖ్యానించడంతో భాషా వివాదం మొదలయ్యింది. కమల్ వ్యాఖ్యలను కన్నడ ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించారు. దీంతో కర్ణాటకలో థగ్లైఫ్ చిత్రాన్ని నిషేధించాలని కోరుతూ ఆ రాష్ట్ర ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ (కేఎఫ్సీసీ) హైకోర్టును ఆశ్రయించింది. ఆ పిటిషన్ను మంగళవారం విచారించిన న్యాయస్థానం కమల్పై ఆగ్రహం వ్యక్తం చేసింది. క్షమాపణ చెబితే అన్నీ పరిష్కారమయ్యేవని వ్యాఖ్యానించింది. దీంతో ఈ చిత్రాన్ని కర్ణాటకలో ప్రస్తుతానికి విడుదల చేయకూడదని కమల్హాసన్ నిర్ణయించారు. అనంతరం, తన వ్యాఖ్యలను అపార్థం చేసుకున్నారంటూ 'కేఎఫ్సీసీ'కి కమల్ లేఖ రాశారు. అయితే, అందులోనూ సారీ చెప్పకపోవడం గమనార్హం.

## జులై 21 నుంచి పార్లమెంటు
# వర్షాకాల సమావేశాలు



న్యూఢిల్లీ : పార్లమెంటు వర్షాకాల సమావేశాల తేదీలు ఖరారయ్యాయి. జులై 21 నుంచి ఆగస్టు 12 వరకు జరగనున్నాయి. రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ నేతృత్వంలోని పార్లమెంటరీ వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశమై వర్షాకాల సమావేశాల తేదీలను ఖరారు చేసింది. ఈ మేరకు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు బుధవారం వెల్లడించారు.

పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్పై చర్చించేందుకు పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని విపక్షాలు డిమాండ్ చేస్తూ వస్తున్నాయి. ఈ మేరకు కాంగ్రెస్ సహా 16 పార్టీల ఎంపీలు మంగళవారం ప్రధాని నరేంద్రమోదీకి లేఖ కూడా రాశాయి. అలా ప్రత్యేక సమావేశాల కోసం డిమాండ్ పెరుగుతున్న వేళ వర్షాకాల సమావేశాలపై కేంద్ర నిర్ణయం తీసుకుంది.

నిబంధనల ప్రకారం అన్ని అంశాలపై వర్షాకాల సమావేశాల్లో చర్చిస్తామని కిరణ్ రిజిజు స్పష్టం చేశారు. ఎప్పటిలాగే లోక్సభ, రాజ్యసభ రెండూ ఉదయం 11 గంటలకు సమావేశమవుతాయని చెప్పారు. కాగా, పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్పై చర్చలకు ప్రతిపక్షాలు పిలుపునిచ్చిన నేపథ్యంలో వర్షాకాల సమావేశాలు వాడీవేడీగా సాగే అవకాశం ఉంది.

అయితే 2025లో జనవరి 31వ తేదీ- ఏప్రిల్ 4వ తేదీ మధ్యలో రెండు దశల్లో బడ్జెట్ సమావేశాలు జరిగాయి. అప్పుడే ఉభయసభల్లో వక్ఫ్ సవరణ బిల్లు ఆమెదం పొందింది. ఆ తర్వాత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోదంతో బిల్లుగా మారింది. ఏప్రిల్ 8వ తేదీ నుంచి అమల్లోకి వచ్చింది. ఆ సమావేశాల్లో త్రిభువన్ సహకారి విశ్వవిద్యాలయ బిల్లు 2025 కూడా ఆమెదం పొందింది.

# అవినీతి వల్ల న్యాయవ్యవస్థపై విశ్వాసం పోతుంది

● "న్యాయవ్యవస్థ చట్టబద్ధత, ప్రజా విశ్వాసాన్ని కాపాడుకోవడం" రౌండ్ టేబుల్లో సిజేఐ ● పదవీ విరమణ అనంతరం న్యాయమూర్తులు పదవులు స్వీకరించడంపై వ్యాఖ్యలు ● సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్



న్యూఢిల్లీ : అవినీతి, దుష్ప్రవర్తన ఘటనల వల్ల న్యాయవ్యవస్థపై ప్రజల్లో ప్రతికూల ప్రభావం పడుతుందని సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ అన్నారు. ఇలాంటి ఘటనల వల్ల ప్రజల్లో న్యాయవ్యవస్థపై ఉన్న విశ్వాసం దెబ్బతినే అవకాశం ఉందని చెప్పారు. బ్రిటన్ సుప్రీంకోర్టులో జరిగిన "న్యాయవ్యవస్థ చట్టబద్ధత, ప్రజా విశ్వాసాన్ని కాపాడుకోవడం" అనే అంశంపై చేపట్టిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేశారు.

పదవీ విరమణ అనంతరం న్యాయమూర్తులు పదవులు స్వీకరించే అంశంపైనా ఆయన మాట్లాడారు. ఒక జడ్జీ రిటైర్ అయిన వెంటనే ప్రభుత్వ పదవుల్లో నియామకం, ఎన్నికల్లో పోటీ చేయడం వల్ల నైతిక విలువలను దెబ్బతింటాయని అభిప్రాయపడ్డారు. న్యాయవ్యవస్థలో అవినీతి ఎప్పుడు వెలుగులోకి వచ్చినా, సుప్రీం కోర్టు కఠినంగా వ్యవహరించిందని తెలిపారు. దుష్ప్రవర్తన అంశంపైనా తక్షణమే సరైన చర్యలు తీసుకుందని చెప్పారు. చట్టబద్ధత, ప్రజా విశ్వాసం అనేవి ఆదేశాలు ఇవ్వడం ద్వారా రావని కోర్టుల పనితీరు వల్ల లభిస్తాయని సీజేఐ జస్టిస్ గవాయ్ చెప్పారు.

"ప్రతి వ్యవస్థ ఎంత దృఢంగా ఉన్నా కొన్ని దుష్ప్రవర్తనలు, అవినీతి జరుగుతుంది. విచారకరమైన విషయం ఏంటంటే ఇది న్యాయవ్యవస్థలోనూ ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయి. వీటి వల్ల ప్రజల్లో న్యాయవస్థపై ప్రతికూల ప్రభావం పడుతుంది. కొందరి వల్ల మొత్తం న్యాయవ్యవస్థపైనే విశ్వాసం పోతుంది. అయితే, ఇలాంటి ఘటనలపై ఎంత వేగంగా, పారదర్శకంగా నిర్ణయాలు తీసుకున్నామన్న విషయాన్ని బట్టి ప్రజల్లో నమ్మకం ఏర్పడుతుంది. ముఖ్యంగా భారతదేశంలో ఇలాంటి ఘటన తలెత్తినప్పుడు వెంటనే సరైన చర్యలు తీసుకున్నాం" అని సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి అన్నారు.జడ్జీలు ఎన్నికల్లో పోటీ చేయడం, ప్రభుత్వ పదవులు పొందడం వల్ల న్యాయవ్యవస్థపైనా అనుమానాలు వస్తాయని సీజేఐ జస్టిస్ గవాయ్ అన్నారు. అందుకోసమే తనతో పాటు చాలా మంది న్యాయమూర్తులు ప్రభుత్వ పదవులు, ఎన్నికల్లో పోటీ చేయమని ప్రమాణం చేసినట్లు గుర్తు చేశారు. ఇలాంటి నిర్ణయాల వల్లే ప్రజల్లో న్యాయవ్యవస్థపై నమ్మకం పెరుగుతుందని తెలిపారు. ఇంకా ప్రజా పారదర్శకతను పెంపొందించడానికి సుప్రీం కోర్టు రాజ్యాంగ ధర్మాసనాల విచారణను లైవ్ స్ట్రీమింగ్ చేపట్టినట్లు చెప్పారు. ప్రజలకు జవాబుదారీగా ఉండేందుకు న్యాయమూర్తుల వివరాలను వెబ్సైట్లో బహిరంగంగా ప్రదర్శిస్తున్నట్లు వివరించారు.



# కాంగ్రెస్, బీజేపీ మధ్య మాటల యుద్ధం

● 'నరేందర్ కా సరెండర్' అంటూ కాంగ్రెస్ విమర్శలు ● రాహుల్ వ్యాఖ్యలపై రాజకీయ దుమారం ● చైనా, పాక్ల పెయిడ్ ఏజెంట్లా రాహుల్ మాట్లాడుతున్నారని బీజేపీ ఎద్దేవా

న్యూఢిల్లీ : ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఉద్దేశించి 'నరేందర్, సరెండర్' అంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారానికి తెరలేపాయి. దీనిపై బుధవారం కాంగ్రెస్, బీజేపీ మధ్య వాగ్యుద్ధం నడిచింది. మంగళవారం భోపాల్లో జరిగిన కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో రాహుల్ ప్రసంగించారు. భారత్-పాకిస్థాన్ సైనిక ఘర్షణ సమయంలో ట్రంప్ పిలుపు తర్వాత మోదీ లొంగిపోయారని ఆయన ఆరోపించారు. "ట్రంప్ ఫోన్ చేసి, మోదీజీ మీరేం చేస్తున్నారు? నరేందర్ లొంగిపోండి అని అన్నారు. ఆ మాటలనే ప్రధాని మోదీ పాటించారు. గత చరిత్రలోనూ ఇలాంటి ఉదాహరణలు ఉన్నాయి. ఇది బీజేపీ -ఆర్ఎస్ఎస్ల లక్షణం. వాళ్లు ఎల్లప్పుడూ తలవంచుకొని లొంగిపోతారు" అని రాహుల్ వ్యాఖ్యానించారు. ఈ కామెంట్స్ ద్వారా భారత సాయుధ దళాలను రాహుల్ అవమానించారని బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి సుధాంశు త్రివేది మండిపడ్డారు. ఆపరేషన్ సిందూర్ విజయాన్ని చిన్నబుచ్చేలా ఆయన మాటలు ఉన్నాయన్నారు.

రాహుల్ మునీర్, రాహుల్ షరీఫ్ అని పిలవాల్సి ఉంటుంది : సుధాంశు త్రివేది, బీజేపీ

పాక్కు మద్దతుగా మాట్లాడటంలో పాక్ ఆర్మీ చీఫ్, దాని ప్రధాన మంత్రి, ఉగ్రవాద సంస్థల సూత్రధారులను రాహుల్ గాంధీ మించిపోయారని సుధాంశు త్రివేది ధ్వజమెత్తారు. భారతదేశ సాయుధ దళాల పరాక్రమాన్ని కించపరిచేలా మాట్లాడుతున్న రాహుల్ గాంధీని రాహుల్ మునీర్, రాహుల్ షరీఫ్ అని పిలవాల్సి ఉంటుందన్నారు. రాహుల్ వ్యాఖ్యలు అనారోగ్యకరమైన, ప్రమాదకరమైన మనస్తత్వాన్ని ప్రతిబింబిస్తున్నాయని ఆరోపించారు. "విపక్ష పార్టీలది పేరుకే ఇండియా కూటమి. కానీ వాళ్ల మనసుల్లో పాకిస్థాన్ ఉంది. పరిపక్వత లేని విధంగా రాహుల్ నోరుపారేసుకుంటున్నారు. లోక్సభ విపక్ష నేత హోదాకు తగిన విధంగా ఆయన ప్రవర్తన లేదు" అని సుధాంశు త్రివేది అభిప్రాయపడ్డారు. ఆపరేషన్ సిందూర్పై పార్లమెంటు ప్రత్యేక సెషన్ను నిర్వహించాలని కోరుతూ మంగళవారం జరిగిన ఇండియా కూటమి భేటీలోనూ విపక్ష నేతలు ఇలాగే మాట్లాడారని విరుచుకుపడ్డారు. ఇలాంటి విషపూరిత వ్యాఖ్యలు చేయడం ద్వారా విపక్ష నేతల ముసుగులు తొలగిపోయి నిజస్వరూపాలు బయటపడ్డాయన్నారు.

నమ్మశక్యం కాని వ్యాఖ్యలు చేయడం ట్రంప్నకు అలవాటే : సుధాంశు త్రివేది, బీజేపీ

భారత్, పాక్ సైనిక ఘర్షణల సమయంలో మధ్యవర్తిత్వం వహిస్తాననే ట్రంప్ ప్రతిపాదనను భారత ప్రభుత్వం తిరస్కరించిందని సుధాంశు త్రివేది స్పష్టం చేశారు. "నమ్మశక్యం కాని వ్యాఖ్యలు చేయడం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్నకు మొదటి నుంచే అలవాటు. 2020లోనే అప్పటి అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ చనిపోయారని, ఆయన స్థానంలో రోబోటిక్ క్లోన్ను అందరికీ చూపిస్తున్నారనే ఒక కుట్ర సిద్ధాంతాన్ని గతంలో ట్రంప్ తెరపైకి తెచ్చారు" అని సుధాంశు గుర్తుచేశారు. కాగా, చైనా, పాకిస్థాన్లకు పెయిడ్ ఏజెంట్ అనే అనుమానాన్ని రేకెత్తించేలా రాహుల్ వ్యాఖ్యలు ఉన్నాయని బీజేపీ ఎంపీ, పార్టీ జాతీయ అధికార ప్రతినిధి సంబిత్ పాత్రా కామెంట్ చేశారు.

ట్రంప్ కాల్కు మోదీజీ బెదిరిపోయారు : పవన్ ఖేరా, కాంగ్రెస్

బీజేపీ విమర్శలను కాంగ్రెస్ పార్టీ బలంగా తిప్పికొట్టింది. "గత 11 సంవత్సరాలుగా బీజేపీ వాళ్లు 'ముఖద్దర్ కా సికందర్' సినిమా తీస్తున్నారు. తీరా సినిమా రెడీ అయ్యాక అది 'నరేందర్ కా సరెండర్' అని తేలింది. నిజానికి ధైర్యం అనేది బీజేపీ నేతలకు లేదు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ నేతల చరిత్ర పిరికితనంతో కూడుకున్నది. అలాంటి వ్యక్తుల వల్ల దేశ భవిష్యత్తు ప్రమాదంలో పడుతుంది. అదే ఇప్పుడు మనం చూస్తున్నాం" అని పేర్కొంటూ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పవన్ ఖేరా కౌంటర్ ఇచ్చారు. "ధైర్యం కలిగిన భారత సైన్యం పాకిస్థాన్ను మోకాళ్లపై కూర్చోబెట్టింది. మోదీ మాత్రం ట్రంప్ చేసిన ఫోన్ కాల్కు బెదిరిపోయారు. వాణిజ్య అంశాలతో బెదిరించి, భారత్ - పాక్ కాల్పుల విరమణను చేయించామని ట్రంప్ ఇప్పటివరకు చాలాసార్లు చెప్పారు. దీనిపై ట్రంప్కు మోదీ ఇప్పటివరకు కౌంటర్ ఇవ్వలేదు. మోదీజీ సమాధానం కూడా చెప్పరు. ఎందుకంటే ఆయన పేరు సరేందర్, పని సరెండర్. ఇదే నిజం" అని ఖేరా విమర్శలు గుప్పించారు.

# 2027, మార్చి ఒకటి నుంచి కులగణన

● సామాజిక, ఆర్థిక వివరాలసైతం సేకరణ ● ఎవరెవరికి వాస్తవంగా సరైన అవకాశాలు లభిస్తున్నాయో లెక్కించే అవకాశం ● 2026 అక్టోబర్ నుంచి జనగణనకు సర్వం సిద్ధం ● అధికారులకు పలు సూచనలు చేసిన కేంద్రం



న్యూఢిల్లీ: జనాభా లెక్కలకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఈ లెక్కలు దేశాభివృద్ధికి పలు విధాలుగా దోహదపడనున్నాయి. తదుపరి దేశ జనాభా గణన 2027, మార్చి ఒకటి నుంచి ప్రారంభం కానున్నదని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. దీనిలో కుల గణనతో పాటు కీలకమైన సామాజిక, ఆర్థిక వివరాలను సేకరించనున్నారు.

ఈ జనాభా గణన 2026 అక్టోబర్ నుంచే లడఖ్, జమ్ముకశ్మీర్ , హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ తదితర ప్రాంతాలలో ప్రారంభం కానుంది. జనగణనను రెండు దశల్లో నిర్వహించనున్నారు. దేశవ్యాప్తంగా ఉన్న పురుషులు, మహిళల గణాంకాలతో పాటు, వారి కులం, ఉపకులాలపై ప్రభుత్వం సమాచారం సేకరించనుంది. కులాల వారీగా జనాభా గణన చేయడం వలన ఎవరెవరికి వాస్తవంగా సరైన అవకాశాలు లభిస్తున్నాయో, ఎవరు ఇంకా వెనుకబడి ఉన్నారో లాంటి విషయాలు వెల్లడి కానున్నాయి. విద్య, ఉపాధి, ఆరోగ్యం, ప్రభుత్వ సహాయాలు తదితర అంశాల్లో సమానత్వాన్ని తీసుకొచ్చేందుకు ఇది ఎంతో కీలకంగా మారనుంది. దీని ఆధారంగానే ప్రభుత్వం విధానాలను రూపొందించాల్సి ఉంటుంది.

కుల గణనకు పలు రాజకీయ పార్టీలు మద్దతునిస్తున్నాయి. దేశంలో చివరిసారి అధికారికంగా కులాల వారీగా జనాభా గణన 1931లో చేపట్టారు. ఆ తర్వాత 1941లో మళ్లీ చేయాలనుకున్నా, రెండో ప్రపంచ యుద్ధం కారణంగా కులగణన నిర్వహించలేకపోయారు. దీంతో నాటి గణనలే ఇప్పటికీ రిఫరెన్స్ పాయింట్గా కొనసాగుతున్నాయి. కాంగ్రెస్ హయాంలో 2011లో కుల గణన జరిగింది. అయితే ఇది పూర్తి వివరాలతో బయటకు రాలేదు. 1948 జనాభా చట్టం ప్రకారం వ్యక్తిగత వివరాలు గోప్యంగా ఉంచాలి. ఈ కారణంగానే నాటి గణాంకాలపై స్పష్టత రాలేదు.

# అమర్నాథ్ యాత్రకు ఉగ్ర ముప్పు

## ఆపరేషన్ శివను చేపట్టనున్న కేంద్రం



న్యూఢిల్లీ: జమ్మూ కాశ్మీర్లోని పహల్గాంలో ఉగ్రదాడి నేపథ్యంలో 26 మంది మరణించారు. ఈ నేపథ్యంలో మరికొద్ది రోజుల్లో అమర్నాథ్ యాత్ర ప్రారంభం కానుంది. ఈ యాత్రకు ముందు ఉగ్రదాడి జరిగే అవకాశముందని కేంద్రం భావిస్తుంది. అలాంటి తరుణంలో అమర్నాథ్ యాత్రికుల భద్రత కోసం ఆపరేషన్ శివను కేంద్రం చేపట్టనుంది. ఈ ఆపరేషన్లో భాగంగా అమరనాథ్ యాత్ర ప్రారంభం నుంచి ముగింపు వరకు ఈ యాత్రికులకు పటిష్టమైన భద్రత కల్పించనున్నారు.

ఈ అమర్నాథ్ యాత్ర సమయంలో ఆ మార్గంలో హై అలర్ట్ కొనసాగించాలని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఇప్పటికే ఉన్నతాధికారులను స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఆ క్రమంలో యాత్రా నివాస్ నుంచి ఈ యాత్ర కొనసాగే ప్రాంతమంతా అత్యంత భద్రతను ఏర్పాటు చేయనున్నారు. దీంతో ఉన్నతాధికారులు, పోలీస్, పారా మిలటరీ ఉన్నతాధికారులు ఇప్పటికే ఈ మార్గంలో భద్రత చర్యలను నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. మరోవైపు లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా సైతం ఈ యాత్ర భద్రతపై ఉన్నతాధికారులతో ఇప్పటికే సమీక్ష నిర్వహించారు. ఈ మార్గంలో, బేస్ క్యాంపులు, సున్నితమైన ప్రాంతాలలో దాదాపు 50 వేల మందికిపైగా సైనికులను మోహరించనున్నారు. అలాగే డ్రోన్లు, హెలికాప్టర్లతో నిరంతర నిఘా కొనసాగించనున్నారు. మూడంచెల భద్రతను ఏర్పాటు చేస్తున్నారు. ఇక ఈ మార్గం మొత్తం సీసీ టీవీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నారు. యాత్రికుల భద్రతే లక్ష్యంగా చర్యలు చేపడుతున్నారు. అమరనాథ్ ప్రాంతానికి వెళ్లే మార్గంలో భద్రతా బలగాలు ఇప్పటికే 3డీ మ్యాపింగ్ నిర్వహించాయి. గుహలోకి వెళ్లే భక్తులు.. తిరిగి బయటకు వచ్చే మార్గాల వద్ద భద్రతను మదింపు చేస్తున్నారు. ఈ యాత్రలో యాత్రికుల భద్రత కోసం దాదాపు 50 కంపెనీలకు చెందిన పారా మిలటరీ బలగాలను రంగంలోకి దింపనున్నారు.ఈ ఏడాది అమర్నాథ్ యాత్ర జులై 3న ప్రారంభమై.. ఆగస్ట్ 9వ తేదీతో ముగియనుంది. జులై 3వ తేదీన తొలి బ్యాచ్ యాత్రికులు శ్రీనగర్ నుంచి బస్సుల్లో ఈ యాత్రకు బయలుదేరి వెళ్లనున్నారు. హిమాలయాల్లో దాదాపు 3880 మీటర్ల ఎత్తులోని అమర్నాథ్ గుహలో శివుడిని దర్శించుకునేందుకు ఇప్పటికే వేలాది మంది భక్తులు తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకున్న సంగతి తెలిసిందే.

# హద్దులు మీరొద్దు

## రాహుల్ పై అలహాబాద్ హైకోర్టు ఆగ్రహం



అలహాబాద్: ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీపై అలహాబాద్ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆర్మీపై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని.. భావ ప్రకటన స్వేచ్ఛ పేరుతో హద్దులు మీరొద్దని హైకోర్టు స్పష్టం చేసింది. వాక్ స్వాతంత్ర్యానికి కూడా పరిమితులు ఉంటాయని.. సైన్యాన్ని కించపరచకూడదని పేర్కొంది. చైనాతో గాల్వాన్ ఘర్షణలపై రాహుల్ చేసిన కామెంట్స్ను అలహాబాద్ హైకోర్టు తప్పుబట్టింది. 2022లో భారత్ జోడో యాత్ర సందర్భంగా రాహుల్ చేసిన వ్యాఖ్యలకు సంబంధించి లక్నో కోర్టు సమన్లను జారీ చేసిన సంగతి తెలిసిందే. ఆ ఉత్తర్వులకు వ్యతిరేకంగా కాంగ్రెస్ దాఖలు చేసిన పిటిషన్పై జస్టిస్ సుభాష్ విద్యార్థితో కూడిన సింగిల్ బెంచ్ ధర్మాసనం ఇవాళ విచారణ జరిపింది.రాహుల్ పిటిషన్ను తోసిపుచ్చిన ధర్మాసనం.. వాక్ స్వాతంత్ర్యం హక్కులో ఏ వ్యక్తికైనా, సైన్యానికి అయినా పరువు నష్టం కలిగించే ప్రకటనలు చేసే స్వేచ్ఛ లేదంటూ స్పష్టం చేసింది. భవిష్యత్ లో సైన్యం గురించి అనుచిత వ్యాఖ్యలు చేయవద్దని రాహుల్ గాంధీని హైకోర్టు మందలించింది.

# 'తత్కాల్' స్కాంకు చెక్

## 2.5 కోట్ల నకిలీ యూజర్ ఐడీలు డియాక్టివేట్



న్యూఢిల్లీ: మనదేశంలో ప్రతిరోజూ ఉదయం 10 గంటలకు లక్షలాది మంది ఒక అసాధ్యమైన పనిని సాధ్యం చేసేందుకు ప్రయత్నిస్తుంటారు. అదే.. ఇండియన్ రైల్వే కు చెందిన ఐఆర్సీటీసీ పోర్టల్ ద్వారా తత్కాల్ టికెట్ బుక్ చేసుకోవడం. అత్యవసర ప్రయాణానికి పరిష్కారంగా భావించే ఈ సదుపాయం ఇప్పుడు డిజిటల్ తొక్కిసలాటకు దారితీసింది. చెల్లింపు గేట్వేలు క్రాష్ కావడం, అందుబాటులో ఉన్న సీట్లు సెకన్లలోనే మాయమైపోవడం మొదలైనవి ఇటీవలి కాలంలో సర్వ సాధారణంగా మారాయి.

దీనిని గుర్తించిన భారతీయ రైల్వే ఇందుకు గల మూలకారణాలను గుర్తించింది. బాట్లు, నకిలీ యూజర్ ఐడీలతో తత్కాల్ టిక్కెట్ల స్కాంనకు పాల్పడుతున్న మోసగాళ్ల ఆటలకు చెక్ పెట్టేపనిలో పడింది. 2025 జనవరి- మే మధ్య కాలంలో తత్కాల్ బుకింగ్ విండోలు తెరిచిన ఐదు నిమిషాల్లోనే ప్రత్యక్షమవుతున్న 2.9 లక్షల అనుమానాస్పద పీఎన్ఆర్లను ఐఆర్సీటీసీ గుర్తించింది. పలువురు మోసగాళ్లు తత్కాల్ టిక్కెట్ల సదుపాయానికి తూట్లు పొడుస్తున్నారని గమనించింది. ఈ నేపథ్యంలో రైల్వేశాఖ కఠినమైన చర్యలు చేపడుతూ, 2.5 కోట్ల నకిలీ యూజర్ ఐడీలను డియాక్టివేట్ చేసింది. మరో 20 లక్షలను ఐడీలను రీవాలిడేషన్ జాబితాలో ఉంచింది.మోసగాళ్లు నకిలీ చిరుమాలతో కూడిన ఈ మెయిల్ ఐడీ లను ఉపయోగించి, ఐఆర్సీటీసీ తనిఖీల నుంచి తప్పించుకునేందుకు లేక్కలేనన్ని నకిలీ ఖాతాలను సృష్టించారు.ఈ విధంగా చిక్కిన మొత్తం 6,800 డొమైన్లను రైల్వే అధికారులు బ్లాక్ చేశారు. ఇటువంటి ఉదంతాలపై జాతీయ సైబర్ క్రైమ్ పోర్టల్లో 134 ఫిర్యాదులు నమోదయ్యాయి. లోకల్ సర్కిల్స్ సర్వే ప్రకారం తత్కాల్ టికెట్ల బ్లాక్ మార్కెట్ కారణంగా 73 శాతం మంది వినియోగదారులు మొదటి నిమిషంలోనే వెయిటింగ్ లిస్టోకి చేరుతున్నారు. మరో 30 శాతం మంది తమ ప్రయత్నాలను విరమించుకుని, ఏజెంట్ల వైపు మొగ్గు చూపుతున్నారని తేలింది.ఐఆర్సీటీసీ తెలిపిన వివరాల ప్రకారం 2025, మే 22న ఉదయం 10 గంటలకు నిమిషానికి అత్యధికంగా 31,814 టిక్కెట్లు బుక్ అయ్యాయి. అయితే ఐఆర్సీటీసీ అధికారులు తత్కాల్ టిక్కెట్ల మోసగాళ్ల ఆటకట్టిన దరిమిలా 2024 అక్టోబర్-2025 మే మధ్య జరిగిన తత్కాల్ టిక్కెట్ల బుకింగ్ సక్సెస్ నిష్పత్తి 43.1శాతం నుండి 62.2 శాతానికి మెరుగుపడిందని మోసగాళ్ల ఆటలకు అడ్డుకట్ట పడిందని ఐఆర్సీటీసీ అధికారులు చెబుతున్నారు.

# పాక్కు ఏడీబీ 800 మిలియన్ డాలర్ల సాయం

## భారత్ తీవ్ర అభ్యంతరం



న్యూఢిల్లీ: ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్ వంటి దేశాలకు సాయం చేస్తే ముప్పు కొని తెచ్చుకున్నట్టేనని భారత్ చేసిన అభ్యంతరాలను బేఖాతరు చేస్తూ దాయాది దేశానికి ఏషియన్ డవలప్మెంట్ బ్యాంకు భారీ ఆర్థిక ప్యాకేజీని ప్రకటించింది. 800 మిలియన్ డాలర్ల ఆర్థిక ప్యాకేజీకి ఆమోదం తెలిపింది. ఈ విషయాన్ని ఆర్థిక మంత్రి సలహాదారు ఖుర్రం షాజాద్ సామాజిక మాధ్యమంలో ధ్రువీకరించారు. పాలసీ ఆధారిత లోన్ (పీబీఎల్) కింది 300 మిలియన్ డాలర్లు, ప్రోగ్రాం ఆధారిత గ్యారెంటీ (పీజీబీ) కింద 500 మిలియన్ డాలర్ల ఆర్థిక సాయాన్ని ఏడీబీ మంజూరు చేసినట్టు ఆయన తెలిపారు.

పాక్కు ఆర్థిక ప్యాకేజీ విషయాన్ని ఫిలిప్పీన్స్లోని ఏడీబీ సైతం ఒక ప్రకటనలో ధ్రువీకరించింది. 'ఇంప్రూవ్డ్ రిసోర్స్ మొబిలైజేషన్ అండ్ యుటిలైజేషన్ రిఫార్మ్ ప్రోగ్రాం'లోని సబ్ ప్రోగ్రాం 2 కింద ఈ ఆర్థిక సాయం అందిస్తున్నట్టు చెప్పింది. పాకిస్థాన్ స్థూల ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచుకోవడంలో గణనీయ ప్రగతి సాధించిందని పాక్ ఏడీబీ కంట్రీ డైరెక్టర్ ఎమ్మా ఫ్యాన్ తెలిపారు. విధానపరమైన, వ్యవస్థాపరమైన సంస్కరణలతో పబ్లిక్ ఫైనాన్స్ పటిష్టత, స్థిరమైన వృద్ధి సాధించేందుకు పాక్ కట్టుబడి ఉందని, దానికి ఈ ఆర్థిక ప్యాకేజీ బలం చేకూరుస్తుందని చెప్పారు. ఇందువల్ల పన్నుల విధానం మెరుగుపరచుకునేందుకు వీలుకలుగుతుందని, డిజిటలైజేషన్, ఇన్వెస్టిమెంట్ ఫెసిలిటేషన్, ప్రైవేటు రంగ అభివృద్ధిని ప్రమోట్ చేయడం వల్ల ఆర్థిక లోటు, ప్రభుత్వ రుణాల భారం తగ్గుతుందని అన్నారు.

**భారత్ తీవ్ర అభ్యంతరం:**

కాగా, పాకిస్థాన్కు ఏడీబీ భారీ ఆర్థిక సాయంపై ఇండియా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. మిలటరీ అవసరాల పేరుతో అభివృద్ధి నిధులను పాక్ దుర్వినియోగం చేసే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. ఆర్థిక సంస్కరణలపై పాక్ చిత్తశుద్ధిని ప్రశ్నించింది. పాకిస్థాన్ జీడీపీలో పన్నుల వసూళ్లు గత కొంతకాలంగా తగ్గిపోయాయని తెలిపింది. పన్నుల వసూళ్లు 2018లో 13 శాతం ఉండగా, 2023 ఆర్థిక సంవత్సరానికి 9.2 శాతానికి పడిపోయాయని, ఇదే కాలానికి రక్షణ వ్యయాన్ని పాకిస్థాన్ గణనీయంగా పెంచుకుంటూ పోతోందని భారత్ వివరించింది.




# భారత్ దౌత్య బృందాన్ని అడ్డుకునేందుకు పాక్ కుట్ర

## తిప్పికొట్టిన మలేషియా ప్రభుత్వం

న్యూఢిల్లీ : పాకిస్థాన్ తీరును అంతర్జాతీయంగా ఎండగట్టేందుకు భారతదేశానికి చెందిన ఏడు దౌత్య బృందాలు ఆయా దేశాల్లో పర్యటిస్తున్నాయి. దాయాది దేశం యొక్క ఉగ్రవాద వైఖరిని ప్రపంచ నేతలకు వివరిస్తున్నాయి. అయితే జేడీయూ ఎంపీ సంజయ్ ఝా నేతృత్వంలోని ప్రతినిధి బృందం.. అపరాజిత సారంగి, బ్రిజ్లాల్, ప్రధాన్ బారువా, హేమంగ్ జోషి, కాంగ్రెస్ నేత సల్మాన్ ఖుర్షీద్, టీఎంసీ ఎంపీ అభిషేక్ బెనర్జీ, సీపీఐ నేత జాన్ బ్రిట్టాస్, మాజీ రాయబారి మోహన్ కుమార్ మలేషయాలో పర్యటించడానికి సిద్ధపడుతుండగా పాకిస్థాన్ అడ్డుకునే ప్రయత్నం చేసింది."మనది ఇస్లామిక్ దేశం.. మీరు ఇస్లామిక్ దేశం భారత ప్రతినిధి బృందం మాట వినకండి. మలేషియాలో వారి కార్యక్రమాలను రద్దు చేసుకోండి." అని మలేషియాను పాకిస్తాన్ రాయబార కార్యాలయం కోరింది. కానీ అందుకు మలేషియా ప్రభుత్వం తిరస్కరించింది. పాకిస్థాన్ ప్రతిపాదనను తోసిపుచ్చింది. దీంతో దాయాది దేశానికి చెంపదెబ్బ కొట్టినట్లైంది. భారత దౌత్య బృందానికి పూర్తి మద్దతు లభించింది. అన్ని కార్యక్రమాలను భారత బృందం యథావిధిగా కొనసాగించింది.ఈ బృందం అప్పటికే జపాన్, దక్షిణ కొరియా, సింగపూర్, ఇండోనేషియాలో పర్యటించింది. చివరి పర్యటన మలేషియానే. శనివారమే మలేషియా రాజధాని కౌలాలంపూర్ చేరుకుంది. ఇంతలోనే పాకిస్థాన్ కుట్ర పన్నింది. భారతదేశం పంపించిన ఉద్దేశాలను ఆయా దేశాధినేతలకు వివరించినట్లు దౌత్య బృందం తెలిపింది. ప్రపంచ దేశాలన్ని ఉగ్రవాదాన్ని తీవ్రంగా ఖండించాయని చెప్పుకొచ్చారు.

ఇక ఆయా దేశాలకు వెళ్లిన దౌత్య బృందాలతో తిరిగి వచ్చాక ప్రధాని మోడీ అఖిలపక్ష ప్రతినిధుల బృందాన్ని కలిసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ సమావేశం జూన్ 9 లేదా 10న జరిగే అవకాశాలు ఉన్నట్లు సమాచారం.ఏప్రిల్ 22న పహల్గామ్ ఉగ్ర దాడిలో 26 మంది చనిపోయారు. అనంతరం భారత్.. పాకిస్థాన్పై ఆపరేషన్ సిందూర్ చేపట్టింది.

# అన్ని గ్రామాలలో పీఎండీఎస్ అమలు చేయండి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి ప్రకృతి వ్యవసాయ కార్యక్రమం అమలులో లేని గ్రామాలలో ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ విధానం అమలు చేసి ఏడాది పొడవునా నేల పచ్చదనంతో నిండి ఉండేలా చూడాలని, రైతు సంక్షేమానికి ప్రకృతి వ్యవసాయమే ఏకైక మార్గమని ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్ తెలిపారు .

బుదవారం రాష్ట్రంలోని 26 జిల్లాలలో ప్రకృతి వ్యవసాయంపై మూడు రోజుల పాటు శిక్షణా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ శిక్షణా కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ శాఖ మరియు ఉద్యాన శాఖ అధికారులు హాజరయ్యారు. ప్రకృతి వ్యవసాయంపై రాష్ట్రంలోని అన్ని రైతు సేవ కేంద్రాలలో పనిచేసే సిబ్బందికి సంపూర్ణ అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో శిక్షకులను తయారు చేసేందుకు అన్ని జిల్లా కేంద్రాలలో రైతు సాధికార సంస్థ 3 రోజుల శిక్షణ కార్యక్రమం ఏర్పాటుచేసింది. ఈ శిక్షణ అనంతరం ఈ నెల 3 వ వారంలో రాష్ట్ర వ్యాప్తంగా 10 వేల మందికి పైగా ఉన్న వీ ఏ ఏ (విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ ) , వీ హెచ్ ఏ (విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్ ) లకు ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ ఇవ్వనున్నారు. మూడు రోజుల ఈ జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమంలో తరగతి బోధనతో పాటు క్షేత్రస్థాయి సందర్శనలు కూడా ఏర్పాటు చేశారు. ఈ మూడు రోజుల శిక్షణకు హాజరైన వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులను ఉద్దేశించి వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ బుడితి రాజశేఖర్ ,

ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ శాఖ డైరెక్టర్ శ్రీ డిల్లి రావు, ఉద్యాన వన శాఖ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాసులు, రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ శ్రీ టి. విజయ కుమార్ , రైతు సాధికార సంస్థ ముఖ్య కార్యనిర్వాహణాధికారి శ్రీ రామారావు , రైతు సాధికార సంస్థ సలహాదారులు డాక్టర్ శ్రీ డి.వి.రాయుడు వర్చువల్ గా పాల్గొని మాట్లాడారు. అన్ని జిల్లా కేంద్రాలలో జరిగే శిక్షణా కార్యక్రమంలో వ్యవసాయ శాఖ విభాగాధిపతుల సెషన్స్ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

2025-26 సంవత్సరంలో 15.40 లక్షలమంది రైతులను ప్రకృతి వ్యవసాయంలోకి మార్చాలనే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రయత్నాలు మొదలుపెట్టింది.

ఈ మార్పును సాఫీగా అమలు చేయడానికి, రైతులలో పరివర్తన తెచ్చేలా సంబంధిత వ్యవసాయ, ఉద్యాన శాఖ సిబ్బంది సామర్థ్యాన్ని పెంచడంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది.



# ప్రజా విప్లవానికి నియంత
# కొట్టుకుపోయిన రోజు

- రాష్ట్ర రాజకీయాల్లో చరిత్ర సృష్టించిన రోజు
- తప్పు చేసినవారు తప్పించుకోలేరు
- ఎంతటివారైనా ఉపేక్షించేది లేదన్న సీఎం
- పసుపు సైనికుల పోరాటాలు ఎనలేనివి
- జనసైనికుల ఉద్యమాలు ఊపునిచ్చాయి
- కమలనాథుల మద్దతు మరింత కలసివచ్చింది
- సీఎం చంద్రబాబు నాయుడు

అమరావతి: జూన్ 4.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో చరిత్ర సృష్టించిన రోజు అని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ప్రజా విప్లవానికి నియంత పాలకులు కొట్టుకుపోయిన రోజు అని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు. అధికారం పేరుతో ఊరేగిన ఉన్మాదాన్ని ప్రజలు తరిమికొట్టిన రోజు. సైకో పాలనకు అంతం పలికి.. ప్రతి పౌరుడూ స్వేచ్ఛ, ప్రశాంతత పొందిన రోజు. ఉద్యమంలా ఓట్లేసి తిరిగి రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టిన రోజు. ప్రభుత్వ ఉగ్రవాదంతో గాయపడ్డ రాష్ట్రాన్ని కూటమి చేతిలో పెట్టి సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనకు నాంది పలికిన రోజు. పసుపు సైనికుల పోరాటాలు, జనసైనికుల ఉద్యమాలు, కమలనాథుల మద్దతుతో రాష్ట్రం గెలిచిన రోజు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో చరిత్ర సృష్టించిన రోజు అని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ప్రజా విప్లవానికి నియంత పాలకులు కొట్టుకుపోయిన రోజు అని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు. అధికారం పేరుతో ఊరేగిన ఉన్మాదాన్ని ప్రజలు తరిమికొట్టిన రోజు. సైకో పాలనకు అంతం పలికి.. ప్రతి పౌరుడూ స్వేచ్ఛ, ప్రశాంతత పొందిన రోజు. ఉద్యమంలా ఓట్లేసి తిరిగి రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టిన రోజు. ప్రభుత్వ ఉగ్రవాదంతో గాయపడ్డ రాష్ట్రాన్ని కూటమి చేతిలో పెట్టి సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనకు నాంది పలికిన రోజు. పసువు సైనికుల పోరాటాలు, జనసైనికుల ఉద్యమాలు, కమలనాథుల మద్దతుతో రాష్ట్రం గెలిచిన రోజు. ఏడాది క్రితం ప్రజలు ఇచ్చిన అధికారాన్ని రాష్ట్ర పునర్నిర్మాణ బాధ్యతగా భావించి ప్రతి రోజూ పనిచేస్తున్నాం. ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చేందుకు పాలనను గాడిన పెట్టాం. సంక్షేమాన్ని అందిస్తూ అభివృద్ధిని పట్టాలెక్కించాం. రాష్ట్ర దశ, దిశను మార్చేందుకు ఇచ్చిన ఏకపక్ష తీర్పునకు ఏడాది పూర్తయిన సందర్భంగా నాటి విజయాన్ని గుర్తుచేసుకుంటూ ప్రజలకు శిరసు వంచి నమస్కారాలు తెలియజేస్తున్నాను. వచ్చే 4 ఏళ్లలో మరెన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని మాట ఇస్తున్నాం. విధ్వంస పాలకులపై రాజీలేని పోరాటంతో కూటమి విజయానికి నాంది పలికిన తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీల కార్యకర్తలు, నాయకులకు అభినందనలు.. ధన్యవాదాలు. జై ఆంధ్ర ప్రదేశ్.. జై జై ఆంధ్రప్రదేశ్! అని చంద్రబాబు పేర్కొన్నారు తప్పు చేసినవారు తప్పించుకోలేరు.. ఎంతటివారైనా ఉపేక్షిం చేది లేదని స్పష్టం చేశారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. ఏపీ కేబినెట్ సమావేశంలో మంత్రులతో చర్చల సందర్భంగా.. వైసీపీ ప్రభుత్వంలో తప్పులు చేసిన పెద్దలు ఇంకా బయటే తిరగటం సబబు కాదని అభిప్రాయపడ్డారు పలువురు మంత్రులు.. ఏ తప్పూ చేయకుండానే తెలుగుదేశం నాయకుల్ని జైలుకు పంపారని మంత్రి సంధ్యారాణి ఆవేదన వ్యక్తం చేయగా.. సీఎం చంద్రబాబు స్పందిస్తూ.. తప్పు చేసిన వారు శిక్ష నుంచి తప్పించు కోలేరని స్పష్టం చేశారు.. వైసీపీ ప్రభుత్వం లో మనల్ని అన్యాయంగా వేధించారని మనమూ వేధించటం సరికాదని హితవు చెప్పారు.. గత ప్రభుత్వ అవినీతి అక్రమాలపై పారదర్శక విచారణ జరుగుతోంది.. నేరం రుజువయ్యాక ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని వార్నింగ్ ఇచ్చారు.. తప్పు చేసిన వారిని శిక్షించటమే మన విధానం, రాజకీయ కక్ష సాధింపులు మన ధోరణి కాదు.. ఈ తేడాను ప్రతి ఒక్కరూ గమనించాలని సూచించారు సీఎం చంద్రబాబు.. ఏపీ కేబినెట్ సమావేశంలో మంత్రులతో పలు విషయాలు చర్చించారు సీఎం చంద్రబాబు.

# ప్రజాస్వామ్యానికి కొత్త దిశను ఇచ్చిన రోజు జూన్ 4

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఒక సంవత్సరం పూర్తన ఈ సర్వప్రత్యేక రోజున, మనం ప్రజాస్వామ్యానికి నాంది పలికిన మహత్తర ఘట్టాన్ని గుర్తు చేసుకుంటున్నామని మంత్రి కింజరావు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. మన రాష్ట్ర ప్రజాస్వామ్యానికి మార్గదర్శకంగా నిలిచిన రోజు నేడు. ఎన్డీఏ ప్రభుత్వ తపన, ప్రజల మద్దతుతో ఏర్పడిన విశ్వాసం విజయాల వనరుగా మారింది. ఇది కేవలం పాలన కాదు ఇది ఒక శ్రద్ధ, ఒక సంకల్పం, ఒక ప్రజా పోరాట ఫలితం. ఈ ఏడాది కాల ంలో ప్రభుత్వం అభివృద్ధి, సమగ్ర ప్రగతి, ఆర్థిక పురోగతి, పారదర్శక పాలనతో అనేక విజయాలను సాధించింది. ఈ ఏడాది ప్రజల విశ్వాసానికి తగిన విధంగా రాష్ట్ర పునఃనిర్మాణానికి ప్రభుత్వం పూనుకుంది. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పాలన సాగించేందుకు ప్రభుత్వం అంకితభావంతో పనిచేస్తోంది. ఈ రోజు, ప్రజాస్వామ్యానికి కొత్త దిశను ఇచ్చిన రోజు. ఇది కేవలం కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టిన రోజు మాత్రమే కాదు.. జనసామాన్యానికి సేవ చేయాలనే సంకల్పానికి స్వరం ఇచ్చిన రోజు. రాష్ట్రంలో ఏ శాఖలో చూసినా అప్పులు, అర్జీలు తప్పించి ఆదాయం వచ్చే వనరులు ఏమీ లేని దశలో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన చంద్రబాబు అనుభవం, కఠోర కష్టంతో తొలి ఏడాదిలోనే 700లకు పైగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు హామీలను అమలు చేసిందన్నారు. తొలి మాసంలోనే రూ.3 వేలు పెన్షన్‌ను రూ.4 వేలకు పెంచాం, పేదవారి ఆకలి తీర్చేందుకు 204 అన్న క్యాంటీన్లను పునరుద్ధరించాం, 16,347 టీచర్ పోస్టుల భర్తీకి డీఎస్సీ, రికార్డు స్థాయిలో 54 లక్షల ధాన్యం సేకరించి, 24 గంటల్లోనే డబ్బులు చెల్లించాం, 20 వేల కి.మీ రోడ్లు మరమత్తులు చేసి గుంతల రహిత రోడ్లుగా తీర్చిదిద్దాం, ప్రజా రాజధానిని పునఃప్రారంభించాం, భయంకరమైన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేశాం, ఆధునిక సాంకేతికతతో వ్యవసాయ రంగంలో నూతన వెలుగులు నింపాం, మత్స్యకార భరోసా కింద రూ.20 వేలు వేట నిషేధ భృతి అందిస్తున్నామని చెప్పారు. సేద్యానికి ఉచిత విద్యుత్, ఆక్వా రైతులకు విద్యుత్ రాయితీ అందిస్తున్నాం, 90 శాతం సబ్సిడీతో డ్రిప్ ఇరిగేషన్ పునరుద్ధరించాం, 80 శాతం రాయితీతో రైతులకు విత్తనాలు పంపిణీ చేశాం, రూ.9.40 లక్షల కోట్లు పెట్టుబడులు సాధించి 6 లక్షల ఉద్యోగాలు తీసుకొచ్చాం... ఇలా ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను సైతం కూటమి ప్రభుత్వం అమలు చేసుకుంటూ పోతుంది.

# సీఎం దార్శనికతను కొనియాడిన మంత్రి మండలి

- రాష్ట్ర ప్రగతికి పని చేస్తున్న పవన్, లోకేష్ లను అభినందించిన సహచర మంత్రులు
- వివరాలను వెల్లడించిన మంత్రి సారధి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో జరిగిన ఇ-క్యాబినెట్ సమావేశంలో పలు అంశాలపై నిర్ణయాలు తీసుకున్నది. వీటిని సచివాలయం నాల్గవ భవనం ప్రచార విభాగంలో రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థ సారధి మీడియాకు వివరించారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి అయ్యే సమయానికి 25 కాగిత రహిత ఇ-క్యాబినెట్ లను నిర్వహించిన దార్శనిక ముఖ్యమంత్రికి మంత్రి వర్గం అభినందనలు తెల్పింది. రాష్ట్ర ప్రగతికి దిశానిర్దేశం చేసేటటు వంటి ఎన్నో కీలక మరియు సాహసోపేత నిర్ణయాలను తీసుకున్న ముఖ్యమంత్రి, వారి దార్శనికతను మంత్రి వర్గం అభినందించింది. అదే విధంగా ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కి, రాష్ట్ర ఐటి, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ కి మంత్రి మండలి అభినందల తెలిపింది. ఎన్టీఆర్ సుజల పథకం కింద శ్రీకాకుళం జిల్లా ఉద్దానం ప్రాంతం మరియు ఆదివాసీ ప్రాంతాలకు ఆర్ఓ ప్లాంట్ ద్వారా సురక్షితమైన తాగునీటి సరఫరా కోసం రూ.575.75 లక్షల వన్ టైమ్ సెటిల్మెంట్‌కు మరియు చిత్తూరు జిల్లా కుప్పం నియోజక వర్గంలోని 4 మండలాల్లో 533 నీటి కొరత ఉన్న జనావాసాల్లో కవరేజీ కోసం క్లస్టర్ ఆధారిత విధానంలో 15 వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లకు రూ.822.86 లక్షల వన్ టైమ్ సెటిల్మెంట్‌కు పంచాయితీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది. ఈ నిర్ణయం వల్ల శ్రీకాకుళం జిల్లాలోని పలాస, వజ్రపుకొత్తూరు, కవిటి, సోంపేట, కంచిలి, ఇచ్ఛాపురం, మందస తదితర ఏడు మండలాల్లో సీతంపేట మండలంలోని ఆదివాసీ ప్రాంతాలతో సహా 341 జనావాసాల్లోని 2.42 లక్షల మంది ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందుతుంది. అలాగే చిత్తూరు జిల్లా కుప్పం, గుడిపల్లె, శాంతిపురం, రామకుప్పం మండలాల్లోని 533 జనావాసాల్లోని 2.85 లక్షల మంది ప్రజలకు పరిశుభ్రమైన తాగునీరు అందుబాటులోకి వస్తుంది. భారత సుప్రీంకోర్టు ఎస్ఎల్‌పి (క్రిమినల్) నంబర్ 529/2021లోని ఆదేశాలకు అనుగుణంగా యావజ్జీవ ఖైదీల ముందస్తు విడుదలకు శాశ్వత మార్గదర్శకాలను జారీ చేసిన నేపథ్యంలో ఫిబ్రవరి 1, 2025 నాటికి అర్హులైన పదిహేడు (17) మంది యావజ్జీవ ఖైదీలకు ప్రత్యేక క్షమాభిక్ష మంజూరు చేయడానికి హోం శాఖ చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది. మరణశిక్ష విధించబడే నేరాలకుగాను 14 సంవత్సరాలు మరియు జీవిత ఖైదు విధించబడే నేరాలకు 7 సంవత్సరాలు వాస్తవ శిక్ష అనుభవించిన ఖైదీలు ఈ క్షమాభిక్షకు అర్హులు. జీవిత ఖైదీల పునరావాసం మరియు సమాజంలో పరివర్తనతో జీవించడానికి తీసుకున్న ఈ నిర్ణయం దిద్దుబాటు వ్యవస్థకు కొత్త దిశానిర్దేశం చేస్తుంది.



# కూటమి చారిత్రక విజయానికి ఏడాది పూర్తి



అమరావతి: ప్రజా తీర్పునకు, ప్రజా చైతన్యానికి ఏడాది పూర్తయింది. ప్రజాస్వామ్య పరిరక్షణకు, ఎన్డీఏ కూటమి చారిత్రక విజయానికి ఏడాది పూర్తయిందని..జనసేన పార్టీ 100% స్ట్రైక్ రేట్ విజయానికి ఏడాదైందని ఏపీ డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ అన్నారు. జూన్ నెల నాల్గో తేదీ 2024 అనేది భారతదేశ రాజకీయ చరిత్రలో నిలిచిపోయే రోజన్నారు. ఐదేళ్ళ ఏళ్ల అరాచక పాలనను తరిమికొట్టి, నిరంకుశ ఫ్యూడలిస్టిక్ కోటలను ప్రజలు తమ ఓటు హక్కుతో బద్దలు కొట్టి, ప్రజాస్వామ్య పరిరక్షణకు నాంది పలికిన రోజుగా అంటూ సోషల్ మీడియా 'ఎక్స్' లో జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పోస్టు చేశారు. దేశాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్న నవ భారత్ నిర్మాత నరేంద్ర మోదీ దృఢమైన నాయకత్వంలో, నాలుగున్నర దశాబ్దాల రాజకీయ అనుభవం, ఎన్నో ఆటుపోటులను ఎదుర్కొని ప్రజాక్షేత్రంలో దృఢంగా నిలచిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నుండి, దశాబ్ద కాలంగా ఎన్నో పోరాటాలు చేసి, మరెన్నో దాష్టికాలను తట్టుకుని అడ్డుగోడగా నిలచిన జనసైని కులు, వీరమహిళల పోరాట స్ఫూర్తి, వ్యవస్థలో మార్పు తీసుకురావాలంటే జనసేన పార్టీ సంకల్పానికి ప్రజలకు అండగా నిలిచి చరిత్రాత్మక విజయాన్ని అందించిన రోజుగా వివరించారు. ప్రజలు ఇచ్చిన తీర్పును బాధ్యతగా తీసుకున్నామని, గత తప్పిదాలను సరిచేస్తూ, భావితరాలకు బంగారు భవిష్యత్తు అందించాలనే దిశగా అడుగులేస్తున్నామని తెలిపారు. రాష్ట్రాన్ని స్వర్ణ ఆంధ్ర 2047 దిశగా నడిపించడానికి, వికసిత్ భారత్ 2047 లో కీలక భాగస్వామిగా అయ్యేందుకు ఉమ్మడి ప్రణాళికతో, రాజకీయాలకు అతీతంగా ఆంధ్రప్రజల ఆకాంక్షలే లక్ష్యంగా జనసేన పార్టీ - తెలుగుదేశం - బీజేపీ పార్టీల ఎన్డీయే కూటమి ప్రభుత్వం ప్రజా పరిపాలనను అందిస్తుందన్నారు.


తెలంగాణ ప్రభుత్వం
రెవెన్యూ (భూసేకరణ) శాఖ

ఫారం-6
(ప్రాథమిక ప్రకటన)
(తెలంగాణ సవరణ చట్టం 2016లోని చాప్టర్ III ఎ లోని 10 ఎ అనుసరించి)
(చట్టంలోని సెక్షన్-11 క్రింద దీనిలో 10ఎ మినహాయింపు కలదు)
(నిబంధన 6/12 చూడుము)

గెజిట్ నెం. 41/2025 తేది: 04.06.2025
జిల్లా కలెక్టర్ యాదాద్రి భువనగిరి
ఫైల్ నెం. జి/2603/2025 తేది: 04.06.2025
స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (ఎల్.ఎ)
యాదాద్రి భువనగిరి ఫైల్ నెం. ఎ/12/2025 తేది:04.06.2025

తెలంగాణ ప్రభుత్వము/ జిల్లా కలెక్టర్, యాదాద్రి-భువనగిరి గారి ఆదేశానుసారం యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలం, మోత్కూర్ గ్రామములో విస్తీర్ణం ఎ. $22.00^{1}/_{2}$ గుంటల భూమి ప్రజా ప్రయోజనార్థం బునాదిగాని కాలువ నిర్మాణములో భాగముగా దిగువ చూపిన భూమి అవసరమైయున్నదని భావించినందున సదరు భూసేకరణ ప్రకటన జారీచేయనైనది.

ప్రభుత్వము ఉత్తర్వుల నెం. 108 I & CAD (LA.R&R/A2) Department Dt: 31.10.2017 ద్వారా బునాదిగాని కాలువ కొరకు భూసేకరణ నష్టపరిహారం మరియు పునరుపాది కల్పన (పారదర్శకత మరియు న్యాయబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు) చట్టం-2013 లోని చాప్టర్-II (సామాజిక ప్రభావ లెక్కింపు అధ్యయనం) మరియు చాప్టర్-III (ఆహార భద్రత పరిరక్షణ) వర్తింపు నుండి మినహాయింపు ఇవ్వనైనది.

ఇట్టి ప్రాజెక్టు పునరావాసం మరియు పునరుపాది కల్పనకు అదనపు కలెక్టర్ (రెవెన్యూ) యాదాద్రి భువనగిరి గారిని కార్యనిర్వాహకునిగా (అడ్మినిస్ట్రేటర్) గా నియమించనైనది.

కావున, పైన తెలిపిన బునాదిగాని కాలువ నిర్మాణ నిమిత్తం యాదాద్రి భువనగిరి జిల్లా, మోత్కూర్ మండలం, బిజిలపురం గ్రామములో విస్తీర్ణం ఎ. $22.00^{1}/_{2}$ గుంటల భూమి యొక్క వివరములు ఈ దిగువ చూపిన విధముగా భూసేకరణ నిమిత్తం ప్రాథమిక ప్రకటన జారీచేయనైనది.

జిల్లా: యాదాద్రి భువనగిరి మండలము: మోత్కూర్ (యం)
గ్రామం: మోత్కూర్

| సర్వే నెం./ భూమి స్వభావం విస్తీర్ణం (ఎ.గుం) | పట్టాదారుని పేరు మరియు తండ్రి/ భర్త పేరు | అనుభవదారుని పేరు మరియు తండ్రి/ భర్త పేరు | విస్తీర్ణం (ఎ.గుం) | చెట్లు / కట్టడములు |
|---|---|---|---|---|
| 828 ఖుష్కి/పట్టా ఎ 0.06 గుంటలు | మరుపాక నర్సమ్మ భర్త చంద్రయ్య | మరుపాక నర్సమ్మ భర్త చంద్రయ్య | 0-06 | |
| 827 ఖుష్కి/పట్టా ఎ 1.11.5 గుంటలు | మహ్మద్ అబ్బాస్ అలీ తండ్రి చాంద్ సాహెబ్ లేట్ | మహ్మద్ అబ్బాస్ అలీ తండ్రి చాంద్ సాహెబ్ లేట్ | 0-10.5 | |
| | సాబేర బేగం భర్త మహమ్మద్ యూసుఫ్ అలీ (లేట్) | సాబేర బేగం భర్త మహమ్మద్ యూసుఫ్ అలీ (లేట్) | 0-10.5 | |
| | మహ్మద్ మహబూబ్ అలీ తండ్రి చాంద్ సాహెబ్ | మహ్మద్ మహబూబ్ అలీ తండ్రి చాంద్ సాహెబ్ | 0-10.5 | |
| | వహీదా బేగం భర్త బషీర్ (లేట్) | వహీదా బేగం భర్త బషీర్ (లేట్) | 0-10 | |
| | మహమ్మద్ సాహెబ్ బీబీ భర్త సాహెబ్ హుస్సేన్ (లేట్) | మహమ్మద్ సాహెబ్ బీబీ భర్త సాహెబ్ హుస్సేన్ (లేట్) | 0-10 | |
| 826 ఖుష్కి/పట్టా ఎ 1.27.5 గుంటలు | మహేశ్వరం వెంకటయ్య తండ్రి రాములు | మహేశ్వరం వెంకటయ్య తండ్రి రాములు | 0-36.5 | |
| | బద్దం మహేందర్ రెడ్డి తండ్రి యాకుబ్ రెడ్డి | బద్దం మహేందర్ రెడ్డి తండ్రి యాకుబ్ రెడ్డి | 0-31 | |
| 820 ఖుష్కి/పట్టా ఎ 1.04 గుంటలు | బద్దం మదుసూదన్ రెడ్డి తండ్రి రాంరెడ్డి | బద్దం మదుసూదన్ రెడ్డి తండ్రి రాంరెడ్డి | 0-09.5 | |
| | వెంగళ్ శంకర్ రెడ్డి తండ్రి రాంరెడ్డి | వెంగళ్ శంకర్ రెడ్డి తండ్రి రాంరెడ్డి | 0-22.5 | |
| | ఒర్సు ఇద్దమ్మ భర్త ఇద్దయ్య | ఒర్సు ఇద్దమ్మ భర్త ఇద్దయ్య | 0-12 | |
| 817 ఖుష్కి/పట్టా ఎ 0-32.5 గుంటలు | సోక్కుల బాల్ రెడ్డి తండ్రి లక్ష్మారెడ్డి | సోక్కుల బాల్ రెడ్డి తండ్రి లక్ష్మారెడ్డి | 0-14 | |
| | మామిడి క్రిష్ణారెడ్డి తండ్రి వీరారెడ్డి | మామిడి క్రిష్ణారెడ్డి తండ్రి వీరారెడ్డి | 0-05 | |
| | బద్దం పుష్పమ్మ భర్త రాజిరెడ్డి | బద్దం పుష్పమ్మ భర్త రాజిరెడ్డి | 0-05 | |
| | | కొణతం బిక్షం రెడ్డి తండ్రి మల్లారెడ్డి | 0-08.5 | |
| 816 ఖుష్కి/పట్టా ఎ 1-23.5 గుంటలు | కొనతం బిక్షం రెడ్డి తండ్రి మల్లారెడ్డి | కొనతం బిక్షం రెడ్డి తండ్రి మల్లారెడ్డి | 0-20 | |
| | సోక్కుల బాల్ రెడ్డి తండ్రి లక్ష్మా రెడ్డి | సోక్కుల బాల్ రెడ్డి తండ్రి లక్ష్మా రెడ్డి | 0-04 | |
| | | కన్నెబోయిన శంకరయ్య తండ్రి మల్లయ్య | 0-27.5 | |
| | కన్నెబోయిన పరమేష్ తండ్రి మల్లయ్య | కన్నెబోయిన పరమేష్ తండ్రి మల్లయ్య | 0-02 | |
| 815 ఖుష్కి/పట్టా ఎ 0-02.5 గుంటలు | దేవర పద్మ భర్త వెంకటయ్య | కన్నెబోయిన పరమేష్ తండ్రి మల్లయ్య | 0-02 | |
| | | దేవర పద్మ భర్త వెంకటయ్య | | |
| 814 ఖుష్కి/పట్టా ఎ 0-21.5 గుంటలు | కొంతం సత్తమ్మ భర్త ఇద్దయ్య | కొంతం సత్తమ్మ భర్త ఇద్దయ్య | 0-01 | |
| | బాషబోయిన శేఖర్ తండ్రి లింగయ్య | బాషబోయిన శేఖర్ తండ్రి లింగయ్య | 0-05.5 | |
| | గజ్జి మంజుల భర్త రాములు | గజ్జి మంజుల భర్త రాములు | 0-07 | |
| | | గజ్జి నరసింహ తండ్రి గంగయ్య | 0-07 | |
| | గజ్జి మల్లేశ్ మల్లయ్య తండ్రి వెంకటయ్య | గజ్జి మల్లేశ్ మల్లయ్య తండ్రి వెంకటయ్య | 0-01 | |
| 797 ఖుష్కి/పట్టా ఎ 0-05.5 గుంటలు | గజ్జి రమేష్ యాదవ్ తండ్రి స్వామి | గజ్జి రమేష్ యాదవ్ తండ్రి స్వామి | 0-04 | |
| | నాగుల నర్సింహా తండ్రి యాదయ్య | నాగుల నర్సింహా తండ్రి యాదయ్య | | |
| 790 ఖుష్కి/పట్టా ఎ 0-13 గుంటలు | కోణతం రాంరెడ్డి తండ్రి మల్లారెడ్డి | కోణతం రాంరెడ్డి తండ్రి మల్లారెడ్డి | 0-13 | |
| 789 ఖుష్కి/పట్టా | పేలపూడి వెంకటేశ్వర్లు తండ్రి అంతయ్య | పేలపూడి వెంకటేశ్వర్లు తండ్రి అంతయ్య | 0-01.5 | |
| | కన్నెబోయిన యశోద భర్త లింగయ్య | కన్నెబోయిన యశోద భర్త లింగయ్య | 0-03.5 | |
| 745 ఖుష్కి/పట్టా ఎ 0-33.5 గుంటలు | గజ్జి శ్రీధర్ తండ్రి గంగయ్య | గజ్జి శ్రీధర్ తండ్రి గంగయ్య | 0-12 | |
| | గజ్జి మల్లేష్ తండ్రి గంగయ్య | గజ్జి మల్లేష్ తండ్రి గంగయ్య | 0-06 | |
| | కొంతం మహేష్ భర్త మల్లారెడ్డి | కొంతం మహేష్ భర్త మల్లారెడ్డి | 0-05 | |
| | కలకూరి యాదయ్య తండ్రి చిన్న మల్లయ్య | కలకూరి యాదయ్య తండ్రి చిన్న మల్లయ్య | 0-02 | |
| | నల్ల భాగ్యలక్ష్మి భర్త ప్రభు | నల్ల భాగ్యలక్ష్మి భర్త ప్రభు | 0-08.5 | |
| 735 ఖుష్కి/పట్టా ఎ 0-02.5 గుంటలు | నల్ల భాగ్యలక్ష్మి భర్త ప్రభు | నల్ల భాగ్యలక్ష్మి భర్త ప్రభు | 0-02.5 | |
| 744 ఖుష్కి/పట్టా ఎ 0-18.5 గుంటలు | జిట్ట మల్లేశం తండ్రి బాలయ్య | జిట్ట మల్లేశం తండ్రి బాలయ్య | 0-18.5 | |
| 739 ఖుష్కి/పట్టా ఎ 0-23.5 గుంటలు | కందుకూరి లక్ష్మమ్మ భర్త నర్సింహ | కందుకూరి లక్ష్మమ్మ భర్త నర్సింహ | 0-15 | |
| | జిట్ట రాములు తండ్రి మల్లయ్య | జిట్ట రాములు తండ్రి మల్లయ్య | 0-08 | |
| | కుమ్మరికుంట్ల దయాకర్ రెడ్డి తండ్రి చంద్రారెడ్డి | కుమ్మరికుంట్ల దయాకర్ రెడ్డి తండ్రి చంద్రారెడ్డి | 0-01.5 | |
| | భిక్షపతి స్వామి తండ్రి నర్సయ్య | భిక్షపతి స్వామి తండ్రి నర్సయ్య | 0-04 | |
| 738 ఖుష్కి/పట్టా ఎ 1-02 గుంటలు | కొంతం నాగార్జున రెడ్డి తండ్రి రామనరసింహా రెడ్డి | కొంతం నాగార్జున రెడ్డి తండ్రి రామనరసింహా రెడ్డి | 0-21 | |
| | కొంతం సుదర్శన్ రెడ్డి తండ్రి రామనర్సింహా రెడ్డి | కొంతం సుదర్శన్ రెడ్డి తండ్రి రామనర్సింహా రెడ్డి | 0-10.5 | |
| | కొంతం కృష్ణారెడ్డి తండ్రి రామనర్సింహా రెడ్డి | కొంతం కృష్ణారెడ్డి తండ్రి రామనర్సింహా రెడ్డి | 0-10.5 | |
| 575 ఖుష్కి/పట్టా ఎ 0-02 గుంటలు | కొంతం ఉపేందర్ రెడ్డి తండ్రి నర్సింహ్మా రెడ్డి | కొంతం ఉపేందర్ రెడ్డి తండ్రి నర్సింహ్మా రెడ్డి | 40 చ.మీ.లు | లే అవుట్ ప్లాట్స్ |
| | కొంతం మల్లారెడ్డి తండ్రి నర్సింహ్మా రెడ్డి | కొంతం మల్లారెడ్డి తండ్రి నర్సింహ్మా రెడ్డి | | |
| | రోడ్డు (పొత్కూర్ నుండి అడ్డగూడూరు) | రోడ్డు | 0-01.5 | |
| 574 ఖుష్కి/పట్టా ఎ 0-31 గుంటలు | దాసరి ఎల్లయ్య తండ్రి సాయిలు | దాసరి ఎల్లయ్య తండ్రి సాయిలు | 0-12 | |
| | దాసరి యాదయ్య తండ్రి రాజయ్య | దాసరి యాదయ్య తండ్రి రాజయ్య | 0-12 | |
| | బద్దం వెంకట్ రెడ్డి తండ్రి యాది రెడ్డి | బద్దం వెంకట్ రెడ్డి తండ్రి యాది రెడ్డి | 0-07 | |
| 573ఖుష్కి/పట్టా ఎ 0-03 గుంటలు | చల్లావెంకట్ రెడ్డి తండ్రి పుల్లారెడ్డి | చల్లావెంకట్ రెడ్డి తండ్రి పుల్లారెడ్డి | 0-03 | |
| 576ఖుష్కి/పట్టా ఎ 1-01 గుంటలు | ఎద్దుళ్ళ జ్యోతి భర్త సుధీర్ రెడ్డి | ఎద్దుళ్ళ జ్యోతి భర్త సుధీర్ రెడ్డి | 0-24.5 | |
| | ఫైళ్ళ సోమిరెడ్డి తండ్రి సత్తిరెడ్డి | ఫైళ్ళ సోమిరెడ్డి తండ్రి సత్తిరెడ్డి | 64 చ.గ. | ప్లాట్లు |
| | గజ్జెల అమృత భర్త నర్సింహ్మా రెడ్డి | గజ్జెల అమృత భర్త నర్సింహ్మా రెడ్డి | 0-16 | |
| 577 ఖుష్కి/పట్టా ఎ 0-24.5 గుంటలు | నల్లమధు తండ్రి సోమయ్య | నల్లమధు తండ్రి సోమయ్య | 0-10 | |
| | ఎల్లంలా హన్మంత్ తండ్రి మల్లయ్య | ఎల్లంలా హన్మంత్ తండ్రి మల్లయ్య | 0-05 | |
| | సిరపేని సరిత భర్త మహేష్ యాదవ్ | సిరపేని సరిత భర్త మహేష్ యాదవ్ | 0-05 | |
| | ఎల్లంల భారతమ్మ తండ్రి యాదయ్య | ఎల్లంల భారతమ్మ తండ్రి యాదయ్య | 0-04 1/2 | |
| 579 ప్రభుత్వభూమి ఎ 0-09 గుంటలు | ప్రభుత్వ భూమి | ప్రభుత్వ భూమి | 0-24.5 | |
| 596ఖుష్కి/పట్టా సిలింగ్ పట్టా ఎ.1-25 గుంటలు | కందుకూరి నర్సమ్మ భర్త మల్లయ్య | కందుకూరి నర్సమ్మ భర్త మల్లయ్య | 0-01 | |
| | కందుకూరి నర్సింహా తండ్రి లచ్చయ్య | కందుకూరి నర్సింహా తండ్రి లచ్చయ్య | 0-03 | |
| | దాసరి బిక్షం తండ్రి రామయ్య | దాసరి బిక్షం తండ్రి రామయ్య | 0-12 | |
| | జిట్టా రామయ్య తండ్రి వీరయ్య | జిట్టా రామయ్య తండ్రి వీరయ్య | 0-07 1/2 | |
| | పందుల రాములు తండ్రి మారయ్య | పందుల రాములు తండ్రి మారయ్య | 0-07 1/2 | |
| | వంగాల రామయ్య తండ్రి ముత్తయ్య | వంగాల రామయ్య తండ్రి ముత్తయ్య | 0-09 | |
| | దాసరి మహేష్ తండ్రి అంజయ్య | దాసరి మహేష్ తండ్రి అంజయ్య | 0-13 | |
| | గడ్డం చిన్నమల్లయ్య తండ్రి నర్సయ్య | గడ్డం చిన్నమల్లయ్య తండ్రి నర్సయ్య | 0-12 | |
| 498 ఖుష్కి/పట్టా ఎ 1-21.5 గుంటలు | కూరాకుల హరి ప్రసాద్ తండ్రి సోమయ్య | కూరాకుల హరి ప్రసాద్ తండ్రి సోమయ్య | 1-21 1/2 | |
| 497 సిలింగ్‌పట్టా ఎ 0-09 గుంటలు | కొక్కుల సత్యనారాయణ తండ్రి వెంకయ్య | కొక్కుల సత్యనారాయణ తండ్రి వెంకయ్య | 0-04 1/2 | |
| | కొక్కుల వరలక్ష్మి భర్త సత్యనారాయణ | కొక్కుల వరలక్ష్మి భర్త సత్యనారాయణ | 0-04 1/2 | |
| 499 ఖుష్కి/పట్టా ఎ 0-19 గుంటలు | కూరాకుల హరిప్రసాద్ తండ్రి సోమయ్య | కూరాకుల హరిప్రసాద్ తండ్రి సోమయ్య | 0-19 | |
| 510 ఖుష్కి/పట్టా ఎ 1-23 గుంటలు | కూరాకుల హరిప్రసాద్ తండ్రి సోమయ్య | కూరాకుల హరిప్రసాద్ తండ్రి సోమయ్య | 0-19 | |
| | తాడూరు వేణుగోపాల్ రెడ్డి తండ్రి రాంచంద్రారెడ్డి | తాడూరు వేణుగోపాల్ రెడ్డి తండ్రి రాంచంద్రారెడ్డి | 1-04 | |
| 509 ఖుష్కి/పట్టా ఎ 0-35 గుంటలు | అడపా జనార్ధన్ తండ్రి చంద్రమౌళి | అడపా జనార్ధన్ తండ్రి చంద్రమౌళి | 0-35 | |
| 507 ఖుష్కి/పట్టా ఎ 0-32 గుంటలు | అడపా చంద్రమౌళి తండ్రి జానయ్య | అడపా చంద్రమౌళి తండ్రి జానయ్య | 0-32 | |
| 506 ఖుష్కి/పట్టా ఎ 1.13 గుంటలు | ఎన్నాపుసల నరేష్ తండ్రి కొమురయ్య | ఎన్నాపుసల నరేష్ తండ్రి కొమురయ్య | 0-18 | |
| | ఆలకుంట్ల జ్యోతి భర్త నరేశ్ | ఆలకుంట్ల జ్యోతి భర్త నరేశ్ | 0-10 | |
| | ఎన్నపూసల కొంరయ్య తండ్రి లింగయ్య | ఎన్నపూసల కొంరయ్య తండ్రి లింగయ్య | 0-25 | |
| | మొత్తము | | ఎ 22-00 1/2 గుం. | |

భూసేకరణ పునరావాసం మరియు పునస్థాపనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన నష్ట పరిహారాన్ని పొందే హక్కు (తెలంగాణ సవరణ) చట్టం 2016 (చట్టం 21/2017) ద్వారా సవరించబడిన భూసేకరణ పునరావాసం మరియు పునస్థాపనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన నష్ట పరిహారాన్ని పొందే హక్కు 2013 (కేంద్ర చట్టం 30/2013) యొక్క సెక్షన్ 11 (1) యొక్క నిబంధనలను అనుసరించి సంబంధిత వ్యక్తులు అందరికి తెలియజేయుటకుగాను ఈ ప్రకటన జారీ చేయడమైనది.

భూమి యొక్క ప్లాన్, ఏదైనా పని దినము మరియు పని వేళలలో జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ (భూ.సే), ఆర్ అండ్ ఆర్, విభాగము-2, ఇరిగేషన్ ప్రాజెక్ట్స్, యాదాద్రి భువనగిరి జిల్లా వారి కార్యాలయములో తనిఖీ చేసుకొనవచ్చును. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం/ జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి గారు ప్రత్యేక ఉప కలెక్టర్ (భూ.సే), విభాగము-2, యాదాద్రి భువనగిరి జిల్లా గారిని మరియు వారి సిబ్బందిని ఇట్టి భూసేకరణకు సంబంధించిన సెక్షన్ 12 ప్రకారం పై తెలిపిన భూములలో ఏదైనా ప్రదేశములో ప్రవేశించి సర్వే భూమి కొలతలు తీసుకొనుటకు మరియు ఇతర పనులు చేపట్టడానికి అనుమతించనైనది.

సెక్షన్ 11(4) ప్రకారం జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి గారి అనుమతి లేకుండా ఇట్టి ప్రకటన జారీచేసిన తేదీ నుండి నోటిఫికేషనులో ప్రకటించిన భూములకు సంబంధించి ఎవరూ ఎటువంటి లావాదేవీలు/తాకట్లు మొదలగు చర్యలు చేపట్టరాదు.

సదరు చట్టంలోని సెక్షన్ (15) అనుసరించి ప్రతిపాదిత భూసేకరణపై ఏవైనా అభ్యంతరాలుగానీ, ఆక్షేపణలుగానీ ఉన్నట్లయితే సేకరణలో ఉన్న భూమితో ఎలాంటి సంబంధం ఉన్న వ్యక్తులైనా, పరిహారం నిర్ణయం కొరకు జరిపే సంప్రదింపుల వల్ల ప్రభావితులయ్యే వారెవరైనా ఇట్టి ప్రకటన జారీచేసిన తేదీ నుండి 60 (అరవై) దినములలోపు జిల్లా కలెక్టరు/ అధీకృత అధికారి గారికి వారి అభ్యంతరములు వ్రాత పూర్వకంగా తెలియజేయవచ్చును.

సం/- ప్రత్యేక ఉప కలెక్టర్ (భూ.సే), ఆర్ అండ్ ఆర్, విభాగము-2 ఇరిగేషన్ ప్రాజెక్ట్స్, యాదాద్రి భువనగిరి జిల్లా
సం/- అదనపు కలెక్టర్, యాదాద్రి-భువనగిరి
సం/- జిల్లా కలెక్టర్ యాదాద్రి-భువనగిరి

DIPR RO No.203/LA-PP/Advt/Pub/2025-26



తెలంగాణ ప్రభుత్వము
రెవిన్యు (భూసేకరణ) శాఖ
(తెలంగాణ సవరణ చట్టం 2016 లోని ఛాప్టర్ III లోని 10ఎ అనుసరించి)
(చట్టంలోని సెక్షన్ - 11 క్రింద దీనిలో 10ఎ మినహాయింపు కలదు)
(నిబంధన 6/12 చూడుము)
ఫారం-6
ప్రాథమిక ప్రకటన

గెజిట్ నెం. 35/2025 తేది: 31-05-2025
జిల్లా కలెక్టర్ యాదాద్రి భువనగిరి
ఫైల్ నెం. జి/2498/2025 తేది: 29-05-2025
స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (భూ.సే),
యాదాద్రి భువనగిరి ఫైల్ నెం. ఎ/33/2025 తేది: 27-05-2025

తెలంగాణ ప్రభుత్వం / జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి గారి ఆదేశానుసారం యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పహిల్వాన్ పూర్ గ్రామములో విస్తీర్ణం ఏ.14-02 1/2 గుంటల భూమి ప్రజా ప్రయోజనార్థం బునాదిగాని కాలువ నిర్మాణములో భాగముగా దిగువ చూపిన భూమి అవసరమైయున్నదని భావించినందున సదరు భూసేకరణ ప్రకటన జారీచేయనైనది.

ప్రభుత్వము ఉత్తర్వుల నెం. 108 I&CAD(LA.R&R/A2) Department, తేది:31.10.2017 ద్వారా బునాదిగాని కాలువ కొరకు భూసేకరణ నష్టపరిహారం మరియు పునరుపాది కల్పన (పారదర్శకత మరియు న్యాయబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు) చట్టం- 2013 లోని ఛాప్టర్-II (సామాజిక ప్రభావ లెక్కింపు అధ్యయనం) మరియు ఛాప్టర్-III (ఆహార భద్రత పరిరక్షణ) వర్తింపు నుండి మినహాయింపు ఇవ్వనైనది.

ఇట్టి ప్రాజెక్ట్ పునరావాసం మరియు పునరుపాది కల్పనకు అదనపు కలెక్టర్ (రెవెన్యూ) యాదాద్రి భువనగిరి గారిని కార్యనిర్వాహకునిగా (అడ్మినిస్ట్రేటర్)గా నియమించనైనది.

కావున, పైన తెలిపిన బునాదిగాని కాలువ నిర్మాణ నిమిత్తం యాదాద్రి భువనగిరి జిల్లా, వలిగొండ మండలం పహిల్వాన్ పూర్ గ్రామములో విస్తీర్ణం ఏ.14-02 1/2 గుంటల భూమి యొక్క వివరములు ఈ దిగువ చూపిన విధముగా భూసేకరణ నిమిత్తం ప్రాథమిక ప్రకటన జారీచేయనైనది.

జిల్లా: యదాద్రి భువనగిరి మండలం: వలిగొండ
గ్రామం: పహిల్వాన్ పూర్

| సర్వే నెం./ భూమి స్వభావం విస్తీర్ణం (ఎ.గుం) | పట్టాదారు పేరు మరియు తండ్రి/భర్త పేరు | అనుభవదారు పేరు మరియు తండ్రి/భర్త పేరు | విస్తీర్ణం (ఎ.గుం) | చెట్లు/ కట్టడములు |
|---|---|---|---|---|
| 303 ఖుష్కి పట్టా 1.15 | ఎలిమినేటి మల్లారెడ్డి తండ్రి ఎల్లా రెడ్డి | ఎలిమినేటి మల్లారెడ్డి తండ్రి ఎల్లా రెడ్డి | 0.20 | --- |
| | పాశం రాంరెడ్డి తండ్రి యాది రెడ్డి | పాశం రాంరెడ్డి తండ్రి యాది రెడ్డి | 0.35 | |
| 304 ఖుష్కి /పట్టా 0.39 | పాశం వరమ్మ భర్త భూపాల్ రెడ్డి | పాశం వరమ్మ భర్త భూపాల్ రెడ్డి | 0.0250 | --- |
| | బాట | | 0.0150 | --- |
| | పాశం అలివేలు భర్త మైసి రెడ్డి | పాశం అలివేలు భర్త మైసి రెడ్డి | 0.08 | --- |
| | పాశం నరసింహా రెడ్డి తండ్రి అల్లారెడ్డి | పాశం నరసింహా రెడ్డి తండ్రి అల్లారెడ్డి | 0.27 | --- |
| | [illegible] | [illegible] | | |
| 300 ఖుష్కి /పట్టా 0.12 | జక్కు కృష్ణా రెడ్డి తండ్రి రామ్ రెడ్డి | జక్కు కృష్ణా రెడ్డి తండ్రి రామ్ రెడ్డి | 0.12 | --- |
| | జక్కు పాండు రంగా రెడ్డి తండ్రి కృష్ణా రెడ్డి | జక్కు పాండు రంగా రెడ్డి తండ్రి కృష్ణా రెడ్డి | | |
| 299 ఖుష్కి/పట్టా 2.04 1/2 | [illegible] | జక్కు కృష్ణా రెడ్డి తండ్రి రామ్ రెడ్డి | 0.19 | --- |
| | [illegible] | [illegible] | 0.27 | --- |
| | [illegible] | [illegible] | 0.21 | --- |
| | [illegible] | [illegible] | 0.17 1/2 | --- |
| | బాట | | 0.01 | |
| 328 ఖుష్కి /పట్టా 0.03 1/2 | [illegible] | [illegible] | 0.0250 | --- |
| 298 ఖుష్కి/పట్టా 0.34 | [illegible] | [illegible] | 0.34 | --- |
| 329 ఖుష్కి/ పట్టా 0.20 1/2 | [illegible] | [illegible] | 0.2050 | --- |
| 294 ఖుష్కి/ పట్టా 1.00 | కుంది నర్సింహ రెడ్డి | కుంది నర్సింహ రెడ్డి | 1.00 | --- |
| 293 ఖుష్కి/ పట్టా 0.10 | [illegible] | [illegible] | 0.10 | --- |
| 336 లావుణి పట్టా 0.10 | [illegible] | [illegible] | 0.10 | --- |
| 336 లావుణి పట్టా 0.07 | [illegible] | [illegible] | 0.07 | --- |
| 336 ప్రభుత్వ భూమి 0.25 | ప్రభుత్వ భూమి | | 0.25 | --- |
| 338 ఖుష్కి/పట్టా 1.14 | [illegible] | [illegible] | 0.25 | --- |
| | [illegible] | [illegible] | 0.29 | --- |
| 339 ఖుష్కి/ పట్టా 0.16 | [illegible] | [illegible] | 0.16 | --- |
| 371 ఖుష్కి/పట్టా 0.15 | [illegible] | [illegible] | 0.15 | --- |
| 371 ప్రభుత్వ భూమి 1.25 | ప్రభుత్వ భూమి | | 1.25 | --- |
| 56 ఖుష్కి/ పట్టా 0.17 | [illegible] | [illegible] | 0.12 | --- |
| | [illegible] | [illegible] | 0.05 | --- |
| 57 ఖుష్కి/ పట్టా 0.02 1/2 | [illegible] | [illegible] | 0.01 | --- |
| | [illegible] | [illegible] | 0.01 | --- |
| | [illegible] | [illegible] | 0.0050 | --- |
| 62 ఖుష్కి/ పట్టా 0.23 | [illegible] | [illegible] | 0.08 | --- |
| | [illegible] | [illegible] | 0.07 | --- |
| | గొర్ల శివ కుమార్ తండ్రి శ్రీశైలం | గొర్ల శివ కుమార్ తండ్రి శ్రీశైలం | 0.08 | --- |
| 61 ఖుష్కి/ పట్టా 0.28 1/2 | ఉంగరాల దేవేంద్రమ్మ భర్త కిష్టయ్య | ఉంగరాల దేవేంద్రమ్మ భర్త కిష్టయ్య | 0.0550 | --- |
| | ఉంగరాల దేవేంద్రమ్మ భర్త కిష్టయ్య | ఉంగరాల దేవేంద్రమ్మ భర్త కిష్టయ్య | 0.0550 | --- |
| | ఉంగరాల కిష్టయ్య తండ్రి నర్సయ్య | ఉంగరాల కిష్టయ్య తండ్రి నర్సయ్య | 0.0550 | --- |
| | ఉంగరాల మధు సూదన్ తండ్రి నర్సయ్య | గొర్ల గణేష్ తండ్రి బాలయ్య | 0.0550 | --- |
| | ఉంగరాల కిష్టయ్య తండ్రి నర్సయ్య | గొర్ల మల్లేష్ తండ్రి దానయ్య | 0.03 | --- |
| | ఉంగరాల కిష్టయ్య తండ్రి నర్సయ్య | గొర్ల అయిలయ్య తండ్రి మల్లయ్య | 0.03 | --- |
| 63 ఖుష్కి/ పట్టా 0.01 | గొర్ల శివకుమార్ తండ్రి శ్రీశైలం | గొర్ల శివకుమార్ తండ్రి శ్రీశైలం | 0.01 | --- |
| | | మొత్తం: | 14.02 1/2 | |

భూసేకరణ పునరావాసం మరియు పునస్థాపనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన నష్ట పరిహారాన్ని పొందే హక్కు (తెలంగాణ సవరణ) చట్టం, 2016 (చట్టం 21/2017) ద్వారా సవరించబడిన భూసేకరణ పునరావాసం మరియు పునస్థాపనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన నష్ట పరిహారాన్ని పొందే హక్కు 2013 (కేంద్ర చట్టం 30/2013) యొక్క సెక్షన్ 11 (1) యొక్క నిబంధనలను అనుసరించి సంబధిత వ్యక్తులు అందరికీ తెలియజేయుటకుగాను ఈ ప్రకటన జారీ చేయడమైనది.

భూమి యొక్క ప్లాన్, ఏదైనా పని దినము మరియు పని వేళలలో జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ (భూ.సే), ఆర్ అండ్ ఆర్, విభాగము-2, ఇరిగేషన్ ప్రాజెక్ట్స్, యాదాద్రి భువనగిరి జిల్లా వారి కార్యాలయములో తనిఖీ చేసుకొనవచ్చును. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం / జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి గారు, ప్రత్యేక ఉప కలెక్టర్ (భూసే), విభాగము-2, యాదాద్రి భువనగిరి జిల్లా గారిని మరియు వారి సిబ్బందిని ఇట్టి భూసేకరణకు సంబంధించిన సెక్షన్ 12 ప్రకారం పై తెలిపిన భూములలో ఏదైనా ప్రదేశములో ప్రవేశించి సర్వే భూమి కొలతలు తీసుకొనుటకు మరియు ఇతర పనులు చేపట్టడానికి అనుమతించనైనది.

సెక్షన్ 11(4) ప్రకారం జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి గారి అనుమతి లేకుండా ఇట్టి ప్రకటన జారీచేసిన తేదీ నుండి నోటిఫికేషనులో ప్రకటించిన భూములకు సంబంధించి ఎవరూ ఎటువంటి లావాదేవీలు / తాకట్లు మొదలగు చర్యలు చేపట్టరాదు.

సదరు చట్టంలోని సెక్షన్ (15) అనుసరించి ప్రతిపాదిత భూసేకరణపై ఏవైనా అభ్యంతరాలుగానీ, ఆక్షేపణలుగానీ ఉన్నట్లయితే సేకరణలో ఉన్న భూమితో ఎలాంటి సంబంధం ఉన్న వ్యక్తులైనా, పరిహారం నిర్ణయం కొరకు జరిపే సంప్రదింపుల వల్ల ప్రభావితులయ్యే వారెవరైనా ఇట్టి ప్రకటన జారీచేసిన తేదీ నుండి 60 (అరవై) దినములలోపు జిల్లా కలెక్టరు/అధీకృత అధికారి గారికి వారి అభ్యంతరములు వ్రాత పూర్వకంగా తెలియజేయవచ్చును.

సం/ ప్రత్యేక ఉప కలెక్టర్ (భూ.సే) ఆర్.అండ్ ఆర్, విభాగము - 2, ఇరిగేషన్ ప్రాజెక్టు, యాదాద్రి భువనగిరి జిల్లా
సం/ అదనపు కలెక్టర్ యాదాద్రి భువనగిరి
సం/ జిల్లా కలెక్టర్ యాదాద్రి భువనగిరి

DIPR.Ro.No.182/LA-PP/ADVT/PUB/2025-26

# విషాదంగా మారిన విక్టరీ వేడుక



**18 ఏళ్ల తర్వాత ఐపీఎల్ ట్రోఫీ గెలుచుకున్న ఆర్సీబీ సంబరాలు చేసుకుంటోంది. ట్రోఫీతో అహ్మదాబాద్ నుంచి వచ్చిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు టీంకు గ్రాండ్ వెల్కమ్ లభించింది. అయితే ఈ సెలబ్రేషన్స్లో అపశృతి చోటు చేసుకుంది. జరుగుతున్న చిన్నస్వామి స్టేడియంలో తొక్కిసలాట జరిగింది. ఈ దుర్ఘటనలో 10మంది మృతి చెందారు. మరికొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలుస్తోంది.**

## తరలివచ్చిన ఆర్సీబీ అభిమాన తరంగం
## తొక్కిసలాటతో 11 మంది మృతి - పలువురికి గాయాలు
## క్షమాపణలు చెప్పిన కర్నాటక సిఎం, డిప్యూటి సిఎంలు

18 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తరువాత రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మొదటిసారి విజేతగా నిలిచింది. దీనితో ఆర్సీబీ అభిమానులు సంబరాలు చేసుకున్నారు. విరాట్ కోహ్లీ అయితే మ్యాచ్ అనంతరం మోకాళ్లపై కూర్చుండిపోయాడు. ఆనందంతో అతని కళ్లు చెమ్మగిల్లాయి. తరువాత తన భార్య అనుష్క శర్మను ఆలింగనం చేసుకొని సంబరాలు చేసుకున్నాడు. "ఈ విజయం అభిమానులు, టీమ్తో పాటు నాకు కూడా ప్రత్యేకం. 18 ఏళ్లుగా ఆర్సీబీ టీమ్కు నా యవ్వనాన్ని, అనుభవాన్ని ఇచ్చాను. ప్రతి సీజన్లోనూ కప్పు గెలవడానికి ప్రయత్నించే వాడిని. నేను చేయాల్సినంతా చేశాను. ఈరోజు వస్తుందని ఎప్పుడూ అనుకోలేదు.









ట్రోఫీ గెలిచామంటే నమ్మశక్యం కావడం లేదు. మ్యాచ్ అనంతరం నా భావోద్వేగాన్ని కంట్రోల్ చేసుకోలేకపోయా" అని కోహ్లి అన్నాడు. మరోవైపు ఇప్పటి వరకు ఐపీఎల్ కప్పు కొట్టని పంజాబ్ కింగ్స్కు మరోసారి నిరాశ ఎదురైంది. అయితే ఆ జట్టు కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ ఈ టోర్నీలో తన నాయకత్వ ప్రతిభతో అందరి మనస్సులు గెలుచుకున్నాడు. ఈ టోర్నీలో ఛాంపియన్గా నిలిచిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు ప్రైజ్ మనీగా రూ.20 కోట్లు దక్కాయి. మరోవైపు రన్నరప్గా నిలిచిన పంజాబ్ కింగ్స్కు రూ.12.5 కోట్ల ప్రైజ్ మనీ దక్కింది. విధాన సౌధకు వెళ్లే దారిలో ఆర్సీబీ అభిమానులు ఇసుకేస్తే రాలనంతగా ఉండగా . ఆర్సీబీ సభ్యులు ప్రయాణిస్తున్న వాహనంపై పూల వర్షం కురిపించారు.. ఆర్సీబీ, విరాట్ కోహ్లి నామస్మరణతో బెంగళూరు నగర వీధులు మార్మోగిపోయాయి. ఆర్సీబీ బృంద సభ్యులు ప్రయాణిస్తున్న బస్సులో తన భార్య అనుష్కతో పాటు విరాట్ కోహ్లి ముందు కూర్చుని, అద్దాల గుండా అభిమానులకు అభివాదం చేసారు.

**బెంగళూరు విమానాశ్రయంలో ఘనస్వాగతం..**
ఎన్నో పరాభవాల తర్వాత ఆర్సీబీ కల నెరవెరడంతో దేశవ్యాప్తంగా బెంగళూరు టీమ్ అభిమానులు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకుంటున్నారు. ఆర్సీబీ టీమ్ ట్రోఫీతో తొలిసారి బెంగళూరుకు రాగా.. ఫ్యాన్స్ ఘన స్వాగతం పలికారు. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ విమానాశ్రయానికి వెళ్లి ఆర్సీబీ జట్టుకు స్వాగతం పలికారు. విరాట్ కోహ్లీ, కృనాల్ పాండ్య, టిమ్ డేవిడ్, దినేశ్ కార్తిక్లకు ఆయన పుష్పగుచ్ఛం అందించి వెల్కమ్ చెప్పారు. అనంతరం బెంగళూరు జట్టు ప్రత్యేక బస్సులో విధాన సౌధకు చేరుకుంది. ఈ క్రమంలో వేలాది అభిమానులు ఆర్సీబీ జెండాలు చేతబూని విధాన సౌధ వద్దకు చేరుకున్నారు. దీంతో ఆ ప్రాంతమంతా 'ఎర్రసముద్రాన్ని' తలపించింది. ఆర్సీబీ ఆటగాళ్లు బస్సులో వస్తున్న మార్గంలోనూ అభిమానులు సందడి చేశారు.

**ఈసీ శుభాకాంక్షలు**ఐపీఎల్ చరిత్రలో తొలిసారి కప్పు కొట్టిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు ఎలక్షన్ కమిషన్ వినూత్న రీతిలో శుభాకాంక్షలు తెలిపింది. 18 ఏళ్ల నిరీక్షణకు తెరపడిందని పేర్కొంది. అలాగే, ఆర్సీబీ విజయానికి కొత్త ఓటరను నమోదుకు లింకు పెడుతూ ఈసీ ఆసక్తికర ట్వీట్ చేసింది. ఆర్సీబీ విజయాన్ని ఉదాహరణగా తీసుకుని 18 ఏళ్లు నిండిన యువతీయువకులు ఓటర్గా నమోదు చేసుకోవాలని, ఒక ఛాంపియన్ లాగా ఓటింగ్ హక్కు వినియోగించుకునేందుకు సిద్ధంగా ఉండాలని సూచించింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఓ ట్వీట్ చేసింది.

**మరింత రాయల్గా 'రెడ్ కోచ్లు'**
రైల్వే మంత్రిత్వ శాఖ కూడా ఆర్సీబీ టీమ్కు శుభాకాంక్షలు తెలిపింది. "ఈ రోజు ప్రతి రెడ్ కోచ్ మరింత రాయల్గా కనిపిస్తోంది" అని ట్వీట్ చేసింది. రాయల్ బెంగళూరు జట్టు జెర్సీ ఎరుపు రంగులో ఉంటుందని అందరికీ తెలుసు. అందుకే వారి గెలుపునకు సూచికగా ఎర్ర రంగు ట్రైన్ కోచ్లను ఇండియన్ రైల్వేస్ అందంగా అలంకరించింది.

**కర్ణాటక విధాన సౌద లో ఆర్సీబీ ప్లేయర్లు :** విధాన సౌధలో ఆర్సీబీ ఆటగాళ్లను కర్ణాటక సీఎం సిద్దరామయ్య, గవర్నర్ సత్కరించారు. ముందుగా ఆర్సీబీ కెప్టెన్ రజత్ పటీదార్ టైటిల్ను అభిమానులకు చూపించగా.. ఆటగాళ్లంతా విధాన సౌధ వద్ద ఏర్పాటు చేసిన స్టేజీపైకి చేరుకున్నారు. జాతీయ గీతం తర్వాత ఆర్సీబీ ఆటగాళ్లను కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఆర్సీబీ జట్టు ఆటగాళ్లను సత్కరించారు. విధాన సౌధ వద్ద కార్యక్రమం అనంతరం ముఖ్యమంత్రి సిద్ధరామయ్య స్వయంగా ఒక్కో ఆటగాడిని వ్యక్తిగతంగా అభినందించారు. ఆ తర్వాత బస్సులో ఆర్సీబీ ఆటగాళ్లు చిన్నస్వామి స్టేడియంకు చేరుకున్నారు. చిన్న స్వామి స్టేడియంలో ఆర్సీబీ ఆటగాళ్లను కర్ణాటక క్రికెట్ అసోసియేషన్ సత్కరించింది. .

## 11 మంది దుర్మరణం - లాఠీ చార్జి కారణమని విమర్శలు



బెంగళూరులో జరుగుతున్న ఆర్సీబీ విజయోత్సవ సంబురాల్లో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. ఆటగాళ్ల సన్మాన కార్యక్రమం జరిగిన చిన్నస్వామి స్టేడియం వద్ద తొక్కిసలాట జరగడంతో 11 మృతి చెందినట్లు తెలుస్తుంది. 50 మందికి పైగా గాయపడ్డారని సమాచారం. ఇంకా పలువురి పరిస్థితి విషమంగా ఉందని తెలుస్తుంది. మృతుల్లో మహిళలు, పిల్లలు ఉన్నట్లు తెలుస్తుంది. స్టేడియంలోకి ఒక్కసారిగా భారీ సంఖ్యలో అభిమానులు దూసుకురావడంతో ఈ ప్రమాదం సంభవించినట్లు స్థానికులు చెబుతున్నారు. 50 మందికిపైగా గాయపడ్డారు. క్షతగాత్రులను సమీపంలోని వివిధ ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతుల్లో ఆరుగురు పురుషులు, నలుగురు మహిళలు ఉన్నారు. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్.. ఆసుపత్రికి వెళ్లి బాధితులను పరామర్శించారు. తొక్కిసలాట ఘటనతో ఆర్సీబీ క్రీడాకారులకు సన్మాన కార్యక్రమాన్ని తాత్కాలికంగా నిలిపివేశారు. చిన్నస్వామి స్టేడియంవైపు వెళ్లే మెట్రో, ఇతర వాహనాలను నిలిపివేశారు.

**యధాతథంగా సన్మాన కార్యక్రమం :** స్టేడియం బయట విషాద ఛాయలు అలుముకున్నా లోపల ఆటగాళ్ల సన్మాన కార్యక్రమం మాత్రం యధాతథంగా కొనసాగింది. ఆర్సీబీ ఆటగాళ్లంతా వేదికపై వచ్చి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 18 ఏళ్ల తమ ఐపీఎల్ టైటిల్ కలను సాకారం చేసినందుకు గాను ఆర్సీబీ ఆటగాళ్లకు ఈ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. తొలుత ఆర్సీబీ యాజమాన్యం ఓపెన్ టాప్ బస్లో విక్టరీ పరేడ్ను ప్లాన్ చేసింది. అయితే ఈ సమస్యలను ముందే ఊహించి పోలీసులు విక్టరీ పరేడ్కు అనుమతి నిరాకరించారు. అయినా అభిమానులు చిన్నస్వామి స్టేడియం వద్దకు భారీగా చేరుకున్నారు. అభిమానులు ఈ స్థాయిలో తరలి రావడంతో పోలీసులు కంట్రోల్ చేయలేకపోయారు. లాఠీచార్జ్ చేయడంతో పరిస్థితి అదుపు తప్పినట్లు తెలుస్తుంది.



**పోలీసుల లాఠీ చార్జి? :** ముఖ్యమంత్రిని కలిసిన తర్వాత, ఆర్ సిబి ఆటగాళ్లు ఎం చిన్నస్వామి స్టేడియంలో అభిమానులను ఉద్దేశించి ప్రసంగించాల్సి ఉంది. ముందు అనుకున్న షెడ్యూల్ ప్రకారం చిన్న స్వామి స్డేడియం వరకు ఓపెన్ టాప్ బస్లో ప్రజలకు అభివాదం చేస్తూ రోడ్షో ఉండాల్సింది. అయితే జనాలను కంట్రోల్ చేయడంలో ఇబ్బందులు తలెత్తుతాయని ఆ కార్యక్రమాన్ని రద్దు చేశారు. ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా సరే తొక్కిసలాట జరిగింది. క్రికెటర్లు రావడంతో స్టేడియం వద్ద ఒక్కసారిగా జనం దూసుకెళ్లారు. ఈ క్రమంలో కొందరు కిందపడిపోయారు. తమ ఛాంపియన్ జట్టును చూసేందుకు ఆర్సిబి అభిమానులు చిన్నస్వామి స్టేడియం వెలుపల పెద్ద సంఖ్యలో గుమిగూడారు. అభిమానులు ఎం. చిన్నస్వామి స్టేడియం గోడలు,, కంచెలు ఎక్కారు. అభిమానులను నియంత్రించేందుకు చిన్నస్వామి స్టేడియం దగ్గర పోలీసులు లాఠీఛార్జ్ ప్రారంభించారు. స్టేడియం ఖాళీ చేయాలని అభిమానులకు పోలీసులు విజ్ఞప్తి చేశారు. ఇదే ప్రమాదానికి కారణమైందన్న ఆరోపణలూ ఉన్నాయి.

**కర్ణాటక ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకున్న బిజెపి**
చిన్నస్వామి స్టేడియం వెలుపల జరిగిన తొక్కిసలాటపై కాంగ్రెస్ను లక్ష్యంగా చేసుకుంది బిజెపి . అమిత్ మాల్వియ మాట్లాడుతూ, "ఈ హృదయ విదారక ఘటనను నివారించవచ్చు. రాష్ట్ర ప్రభుత్వానికి పరిపాలనా దృష్టి లేకపోవడం, జనాన్ని నియంత్రించడంలో వైఫల్యం కోలుకోలేని నష్టాన్ని కలిగించాయి. ఈ ఘటనకు బాధ్యత వహించాలి. ప్రమాదవశాత్తు కాదు, నిర్లక్ష్యం వల్లే ప్రాణాలు కోల్పోయారు." అని మండిపడ్డారు.





## స్పందించిన బిసిసిఐ

చిన్నస్వామి స్టేడియం వెలుపల జరిగిన దురదృష్టకర తొక్కిసలాట సంఘటనపై భారత క్రికెట్ నియంత్రణ బోర్డు కార్యదర్శి దేవజిత్ సైకియా స్పందించారు. ఈ ఘటన చాలా దురదృష్టకరమని ఆయన వాపోయారు. వేడుకల నిర్వహనపై అసహనం వ్యక్తం చేశారు. నిర్వాహకులు వేడుకలను బాగా ప్లాన్ చేసి ఉండాల్సిందన్నారు. అభిమానులు ప్లేయర్స్ పట్ల పిచ్చిగా ఉన్నారన్నారు. ఈ తొక్కిసలాట ఘటనపై బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా మాట్లాడారు. అభిమానులు ఎక్కువగా తరలిరావడంతో ఇలాంటి పరిస్థితిని నివారించడానికి ప్రభుత్వం రోడ్షోను నిలిపివేసిందని స్పష్టం చేశారు. కానీ, స్టేడియం వెలుపల తొక్కిసలాట జరుగుతుందని ఊహించలేదన్నారు. నష్టాన్ని నియంత్రించేందుకు అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.

## డీకే శివకుమార్ క్షమాపణలు



దుర్ఘటన చాలా దురదృష్టకరమని కర్ణాటక డీసీఎం డికె శివకుమార్ అన్నారు. సరైన ఏర్పాట్లు చేసినప్పటికీ భారీ సంఖ్యలో వచ్చిన అభిమానులను కంట్రోల్ చేయలేకపోయినట్టు పేర్కొన్నారు. ఆయన ఇంకా ఏమన్నారంటే "ఆర్సిబి విజయం పట్ల చాలా గర్వంగా ఉంది. ఇది 18 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం. తొక్కిసలాట దురదృష్టకరం. జనం భారీగా తరలి వచ్చారు. వారిని కంట్రోల్ చేయడంలో కష్టం. బెంగళూరు, కర్ణాటక ప్రజలందరికీ నేను క్షమాపణలు కోరుతున్నాను, మేము ఊరేగింపు నిర్వహించాలనుకున్నాం. కానీ జనం సందోహం కంట్రోల్ తప్పింది. " అని అన్నారు.

# “ఇలాంటి ఫ్యాన్స్ ఏ జట్టుకూ ఉండరు”

## విరాట్ ఆసక్తికర వ్యాఖ్యలు..!

ఆర్సీబీ ఆటగాళ్లు ఎం. చిన్నస్వామి స్టేడియం వెలుపల జరిగిన తొక్కిసలాట గురించి ఎక్కడా ప్రస్తావించలేదు. వారికి ఇంకా పరిస్థితి తెలియకపోవచ్చు. అయితే.. సంఘటనలు జరిగినప్పటికీ వేడుకలు ప్రణాళిక ప్రకారం కొనసాగడం ఆందోళనకరంగా భావిస్తున్నారు. ఈ వేడుకలను ఉద్దేశించి విరాట్ కోహ్లీ మాట్లాడాడు. కానీ అభిమానులు పెద్ద ఎత్తున కేకలు వేశారు. కోహ్లీ.. కోహ్లీ అంటూ అరిచారు. నినాదాలను ఆపివేయమని కోరాడు.

“నా దగ్గర ఎక్కువ సమయం లేదు. ఈ కార్యక్రమాన్ని త్వరగా ముగించాలి. మీకు ట్రోఫీని చూపించాలి. కాబట్టి దయచేసి నన్ను మాట్లాడనివ్వండి. మేము ట్రోఫీని గెలిచిన తర్వాత మా కెప్టెన్ చెప్పిన మాటలను పునరావృతం చేస్తూ నేను ప్రారంభిస్తాను. ఇకపై ‘ఈ సాలా కప్ నమ్దే’ కాదు.. ‘ఈ సాలా కప్ నమ్దు’. మేము సాధించాం. ఇది 18 సంవత్సరాలుగా ఇక్కడ ఆడుతున్న ఆటగాళ్లకే సొంతం కాదు.. ఈ విజయం ఎంతో మంది అభిమానులది. ఈ విజయాన్ని 18 సంవత్సరాలుగా ఆర్సీబీకి మద్దతు ఇచ్చిన ప్రజలకి అంకితం చేస్తున్నాం. ప్రపంచంలోని ఏ జట్టుఏకూ ఇంత పెద్ద ఎత్తున అభిమానులను నేను ఎప్పుడూ చూడలేదు. మీ అందరికీ అభినందనలు.” అని విరాట్ కోహ్లీ పేర్కొన్నాడు. అనంతరం కెప్టెన్ రజత్ పాటిదార్ ను కొనియాడుతూ వేదికపైకి స్వాగతం పకికాడు.



# వీరి ఆటతీరే కాదు.. మాటతీరూ అదుర్స్!


X@IPL

ఐపీఎల్ 2025 సీజన్ ముగిసింది. 17 ఏళ్ల నిరీక్షణ తర్వాత 18వ సీజన్లో ఆర్సీబీ విజేతగా నిలిచింది. అయితే ఈ ఐపీఎల్ మెగా టోర్నీలో పలువురు ఆటగాళ్లు తమ ఆట తీరుతోనే కాకుండా.. మాట తీరుతోనూ ఆకట్టుకున్నారు. తాము స్ఫూర్తి పొందుతూ.. ఇతరుల్లోనూ ప్రేరణ కలిగించే ప్రయత్నం చేశారు. వాటిలో కొన్ని వ్యాఖ్యల మీద ఓ లుక్కేద్దామా!

**ఒకప్పుడు కష్టం.. ఇప్పుడు సులభం!**

‘నేను గత మూడు, నాలుగు సంవత్సరాలుగా సన్నద్ధమవుతున్నాను. దాని ఫలితాలను కూడా చూశా. ఒకప్పుడు కష్టంగా అనిపించిన విషయాలన్నీ ఇప్పుడు సులభంగా మారాయి. దృష్టి కేంద్రీకరించడం ముఖ్యమని నేను గ్రహించాను. జట్టుకు అవసరమైన మేరకు మాత్రమే ఆడాలి. ఈ స్థాయిలో అవసరం లేని పనులు చేయడానికి అస్సలు ప్రయత్నించకూడదు’ అని టీనేజ్ థండర్, రాజస్థాన్ రాయల్స్ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీ తాను ఐపీఎల్లో గుజరాత్ టైటాన్స్ మీద 35 బంతుల్లోనే సెంచరీ చేసిన అనంతరం అన్నాడు.

**వర్తమానంలో ఉంటాను!**

‘ఫైనల్లో ఆర్సీబీ లాంటి జట్టుకు నాయకత్వం వహిస్తున్నప్పుడు సహజంగానే ఎన్నో అంచనాలుంటాయి. కానీ, నేను ఎల్లప్పుడూ నా నియంత్రణలో ఉన్న వాటిపైనే దృష్టి సారిస్తాను. వర్తమానంలో ఉండటానికి ప్రయత్నిస్తాను. ఈ కెప్టెన్సీ ప్రయాణం నాకు గొప్ప అనుభవం. కొంతమంది అత్యుత్తమ కెప్టెన్లు, విదేశీ ఆట గాళ్లతో కలిసి ఆడటం వల్ల ఎన్నో విషయాలు నేర్చుకున్నా. ప్రశాంతమైన, సురక్షితమైన జట్టు వాతావరణాన్ని సృష్టించడంపై దృష్టిసారించాను. మా జట్టులో దేశవాళీ ప్లేయర్స్తోపాటు అంతర్జాతీయ ఆటగాళ్లు ఆత్మవిశ్వాసంతో ఉంటారు’ అని ఆర్సీబీ కెప్టెన్ రజత్ పటీదార్ ఐపీఎల్ ఫైనల్కు ముందు అన్నాడు.

**పసిపాపలా నిద్ర పోతాను!**

‘ఆర్సీబీ జట్టుకు నా యవ్వనం, శక్తి, ఉత్సాహం, అనుభవం ఇచ్చా. ప్రతి సీజన్లో గెలవడానికి ప్రయత్నించా. ఈరోజు వస్తుందని ఎప్పుడూ అనుకోలేదు. గెలిచిన తర్వాత భావోద్వేగంలో మునిగిపోయాను. ఇది చాలా ఇంటెన్సిటీ ఉన్న టోర్నమెంట్. ఇక ఈ రాత్రి, నేను పసిపిల్లాడిలా హాయిగా నిద్రపోతాను’ అని విరాట్ కోహ్లీ ఐపీఎల్ టోర్నీ గెలిచిన అనంతరం అన్నాడు.

**మానసికంగా మెరుగయ్యా**

‘బ్యాటర్గా నాలో పెద్దగా మార్పు రాలేదని నేను అనుకుంటున్నాను. కానీ మానసికంగా నేను మెరుగుపడ్డాను. దిగ్గజ ఆటగాళ్లతో పోటీ పడటం ఎప్పుడూ గొప్పగా అనిపిస్తుంది. దీన్ని నేను ఆస్వాదిస్తున్నా. కానీ జట్టుకు ఉత్తమ సేవలు అందించడమే నా ప్రథమ ప్రాధాన్యం’ అని ఈ ఐపీఎల్ సీజన్లో అత్యధిక పరుగులు చేసిన గుజరాత్ టైటాన్స్ బ్యాటర్ సాయిసుదర్శన్ అన్నాడు.

**క్రికెట్ చాలా త్యాగాలను కోరుకుంటుంది**

‘నా ఆట, ఆలోచనలు, సామర్థ్యాలపై నాకు చాలా నమ్మకం ఉంది. అంతిమంగా, నా కెరీర్ను ముందుకు తీసుకెళ్లడం నా బాధ్యత. నేను ఎంత కష్టపడి పనిచేయాలో నాకు తెలుసు. క్రికెట్ చాలా త్యాగాలను కోరుతుంది. కానీ మీరు ఏదైనా సాధించినప్పుడు లేదా బాగా రాణించినప్పుడు మాత్రమే ప్రజలు వాటిని గమనిస్తారు. నాకు, నేను విజయం సాధించాలనుకుంటే, నేను ప్రతి అంశంలోనూ కష్టపడి పనిచేయాలి. మీరు పగలు, రాత్రి అలుపెరగకుండా ప్రయత్నం చేసినప్పుడు ఫలితాలు వస్తాయి. నా మీద నేను నమ్మకం ఉంచుకోవడం పైనే ఎప్పుడూ నా దృష్టిని పెడతాను’ అని రాజస్థాన్ రాయల్స్ యువ ఆటగాడు యశస్వి జైస్వాల్ అన్నాడు.

# స్టేడియం బయట ఆర్తనాదాలు



బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో నిర్వహించిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు విజయోత్సవ ర్యాలీలో విషాదం చోటుచేసుకుంది. చిన స్వామి స్టేడియానికి ఆర్సీబీ అభిమానులు పోటెత్తడంతో వారిని అదుపు చేసేందుకు పోలీసులు లాఠీ ఛార్జ్ చేశారు. అభిమానులు పరుగులు తీయడంతో ఆరుగురు మృతి చెంది నట్లు తెలుస్తోంది. మరో 15 మందికి పైగా గాయాలైనట్లు సమా చారం. అయితే.. ఈ నేపథ్యంలో భారీ జనసమూహం కారణం గా ఆర్సీబీ ఐపీఎల్ విజయోత్సవ వేడుకల కోసం ఏర్పాటు చేసిన ఓపెన్-బస్ పరేడ్ రద్దు చేశారు. మైదానం బయట పరిస్థితి చాలా గందరగోళంగా మారింది.

కాగా.. ఆర్సీబీ జట్టు నేరుగా ఎం చిన్నస్వామి స్టేడియంకు చేరుకుంది. ఆటగాళ్లు స్టేడియం బాల్కనీ నుంచి అభిమానులను పలకరిస్తున్నారు. వేదిక వెలుపల తొక్కిసలాట జరిగినప్పటికీ.. ఐకానిక్ వేదిక వద్ద వేడుకలు కొనసాగనున్నాయి. విరాట్ కోహ్లీ తన సహచరులతో కలిసి ట్రోఫీని ఎత్తుగా పట్టుకుని ఉండటం ఫొటోల్లో చూడవచ్చు. తొక్కిసలాటలో మరణాలు సంభవించినట్లు వార్తలు వచ్చినప్పటికీ వేడుకలు కొనసాగుతున్నాయి. ఈ అంశంపై ఇప్పటికే సోషల్ మీడియాలో చర్చ మొదలైంది. ఓ వైపు స్టేడియం బయట ఆర్తనాదాలు వినిపిస్తుంటే.. లోపల వేడుకలు చేసుకోవడంపై నెటిజన్లు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

# ఆర్సీబీ జట్టుకు కర్ణాటక ప్రభుత్వం సన్మానం








# టీమిండియా స్టార్ క్రికెటర్ నిశ్చితార్థం



టీమిండియా స్టార్ క్రికెటర్ కుల్దీప్ యాదవ్ తన చిన్ననాటి స్నేహితురాలు వన్షికతో జూన్ 4 న నిశ్చితార్థం చేసుకున్నాడు. లక్నోలోని ఓ హొటల్లో కుటుంబ సభ్యులు, సన్నిహితుల సమక్షంలో ఈ వేడుక జరిగింది. కుల్దీప్-వన్షిక సంప్రదాయ బద్ధంగా ఉంగరాలు మార్చుకున్నారు. కాన్పూర్లోని శ్యామ్ నగర్ ప్రాంతానికి చెందిన వన్షిక ఎల్ఐసీలో ఉద్యోగం చేస్తుంది. కుల్దీప్-వన్షిక ఎంగేజ్మెంట్కు యూపీకి చెందిన పలువురు క్రికెటర్లు, టీమిండియా విధ్వంసకర బ్యాటర్ రింకూ సింగ్ హాజరయ్యారు. వివాహ తేదీని కుల్దీప్ త్వరలో ప్రకటించనున్నాడు.

కుల్దీప్ తాజాగా ముగిసిన ఐపీఎల్ సీజన్లో ఢిల్లీ క్యాపిటల్స్కు ప్రాతినిథ్యం వహించాడు. ఈ సీజన్లో ఢిల్లీ ఆరంభంలో అద్భుత విజయాలు సాధించినా, ఐదో స్థానంతో సరిపెట్టుకుంది. 30 ఏళ్ల కుల్దీప్ ఈ ఐపీఎల్ సీజన్లో 14 మ్యాచ్లు ఆడి 7.07 సగటున 15 వికెట్లు తీశాడు. కుల్దీప్ తర్వలో ఇంగ్లండ్తో జరుగబోయే ఐదు మ్యాచ్ల టెస్ట్ సిరీస్ కోసం ప్రకటించిన భారత జట్టుకు ఎంపికయ్యాడు. ఈ సిరీస్ కోసం ఎంపిక చేసిన ఏకైక స్పెషలిస్ట్ స్పిన్నర్ కుల్దీప్ ఒక్కడే. అశ్విన్ టెస్టకు రిటైర్మెంట్ ప్రకటించాక కుల్దీప్ భారత టెస్ట్ జట్టులో రెగ్యులర్ సభ్యుడిగా మారే అవకాశం ఉంది. ఇంగ్లండ్ పర్యటనలో రాణిస్తే అతనికి తిరుగే ఉండదు. కుల్దీప్ పరిమిత ఓవర్ల క్రికెట్లో ఇదివరకే తనను తాను నిరూపించుకున్నాడు. టీమిండియా ఛాంపియన్గా నిలిచిన 2024 టీ20 వరల్డ్కప్, 2025 ఛాంపియన్స్ ట్రోఫీలో కుల్దీప్ కీలకంగా వ్యవహరించాడు.

# అన్ లక్కీ చహాల్..

## చరిత్రలో తొలి ఆటగాడు



టాలెంట్ ఎంతున్నా ఆవగింజంతైనా అదృష్టం ఉండాలన్న నానుడు స్టార్ స్పిన్నర్ యుజ్వేంద్ర చహల్ విషయంలో మరోసారి నిరూపితమైంది. ఇతగాడు ఐపీఎల్లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్గా చలామణి అవుతున్నా (174 మ్యాచ్ల్లో 221 వికెట్లు).. ఇప్పటివరకు తాను ప్రాతినిథ్యం వహించిన ఒక్క ఫ్రాంచైజీకి కూడా టైటిల్ అం?దించలేకపోయాడు.

2013 సీజన్లో ఆర్సీబీ తరఫున ఐపీఎల్ అరంగేట్రం చేసిన యుజీ.. ఇప్పటివరకు మూడు వేర్వేరు ఫ్రాంచైజీల తరఫున ఫైనల్స్ ఆడాడు. మూడింటిలో అతన్ని అదృష్టం వెక్కిరించింది. తొలిసారి యుజీ 2016 సీజన్లో ఫైనల్ ఆడగా.. ఆ మ్యాచ్లో అతను ప్రాతినిథ్యం వహించిన ఆర్సీబీకి సన్రైజర్స్ చేతిలో భంగపాటు ఎదురైంది. రెండో సారి 2022 సీజన్లో ఫైనల్ ఆడగా.. ఆ మ్యాచ్లో అతని జట్టు రాజస్థాన్ రాయల్స్ గుజరాత్ టైటాన్స్ చేతిలో పరాజయంపాలైంది.

తాజాగా యుజీ ఆడిన మూడో ఫైనల్లో అతని కొత్త జట్టు పంజాబ్.. అతని మాజీ జట్టు ఆర్సీబీ చేతిలో ఓటమిని ఎదుర్కొంది. ఈ లెక్కన ఐపీఎల్ చరిత్రలో మూడు వేర్వేరు ఫ్రాంచైజీల తరఫున ఫైనల్స్ ఆడి ఒక్కసారి కూడా టైటిల్ గెలవలేకపోయిన ఏకైక ఆటగాడిగా చహల్ చరిత్రకెక్కాడు. ఇది తెలిసి క్రికెట్ అభిమానులు అతన్ని అన్ లక్కీ ఛార్మ్ అని అంటున్నారు. మూడు ఫైనల్స్లో అతను ఆటగాడిగా రాణించినా అతని జట్లను మాత్రం గెలిపించుకోలేకపోయాడు. మూడు ఫైనల్స్లో చహల్ పొదుపుగానే బౌలింగ్ చేసి ఒక్కో వికెట్ తీశాడు.

ఇదిలా ఉంటే, ఐపీఎల్ 2025 సీజన్లో ఆర్సీబీ ఛాంపియన్గా అవతరించింది. నిన్న (జూన్ 3) జరిగిన ఫైనల్లో పంజాబ్ కింగ్స్పై 6 పరుగుల తేడాతో విజయం సాధించి తొలి టైటిల్ను కైవసం చేసుకుంది. ఈ సీజన్లో పంజాబ్, ఆర్సీబీ పోటీపోటీగా రాణించి ఫైనల్ వరకు చేరాయి. అయితే తుది సమరంలో ఆటగాళ్ల అనుభవం ఆర్సీబీని గట్టెక్కించింది. ఫైనల్లో ఓడినా శ్రేయస్ సేన శభాష్ అనిపించు?కుంది. సీజన్ ఆద్యాంతం ఆ జట్టు ఛాంపియన్ గేమ్ ఆడింది. అనుభవలేమి ఆటగాళ్లతో శ్రేయస్ జట్టును నడిపించిన తీరు అత్యద్భుతమని విమర్శకులు సైతం ప్రశంసిస్తున్నారు. నిన్నటి ఫైనల్లో సైతం ఆ జట్టు అంత ఈజీగా ఆర్సీబీకి తలొగ్గలేదు. తొలుత అద్భుతంగా బౌలింగ్ చేసి ఆర్సీబీ ఊహించిన దానికంటే తక్కువ స్కోర్కే కట్టడి చేసింది.

ఆతర్వాత బ్యాటింగ్లో సైతం మంచి ఆరంభాన్నే పొందినప్పటికీ మధ్యలో ఒత్తిడికి లోనై వికెట్లు చేజార్చుకుంది. అయినా ఆర్సీబీకి అంత ఈజీగా గెలుపును దక్కనివ్వలేదు. చివరి ఓవర్ వరుకు ఆ జట్టు బ్యాటర్ శశాంక్ సింగ్ పోరాడాడు. ఓటమి ఖాయమైనా శశాంక్ తగ్గేదేలేదన్నాడు. హాజిల్వుడ్ వేసిన చివరి ఓవర్లో 2 సిక్సర్లు, 2 ఫోర్లు సహా 22 పరుగులు రాబట్టాడు.

అయినా పంజాబ్ గెలుపుకు ఏడు పరుగులు తక్కువయ్యాయి. ఈ ఓటమితో పంజాబ్ గుండె ముక్కలైంది. ఈ యేడు శ్రేయస్ నేతృత్వంలో టైటిల్ ఖాయమని ఆ జట్టు అభిమానులు అనుకున్నారు. కానీ తుది మెట్టుపై ఆర్సీబీ అనుభవం గెలిచింది. ఆ జట్టుకు ఇదివరకే మూడు ఫైనల్స్ ఆడిన అనుభవం? ఉండటంతో కీలక సమయంలో పరిస్థితులను బాగా హ్యాండిల్ చేసింది. ఫలితంగా 18 ఏళ్ల తమ టైటిల్ కలను సాకారం చేసుకుంది.

suryachitramagazine@gmail.com

# సూర్య సినిమా

## జూన్ 6న మ్యాడ్ నెస్ మొదలైంది



బన్నీ వాస్ వర్క్స్ తో కలిసి నవతరం నిర్మాణ సంస్థలు సప్త అశ్వ క్రియేటివ్స్ మరియు వైరా ఎంటర్టైన్మెంట్స్ ఒక ఆసక్తికర చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. తాజాగా ఈ చిత్రం నుంచి కట్టిపడేసే ప్రీ-లుక్ పోస్టర్ విడుదలైంది. ఈ పోస్టర్ సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారి, ట్రేడ్‌తో పాటు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. బన్నీ వాస్ వర్క్స్ బ్యానర్ పై బన్నీ వాస్ తొలిసారిగా సినిమాను సమర్పిస్తుండటం.. ఈ ప్రాజెక్ట్ పై నమ్మకాన్ని మరింత బలపరుస్తోంది. ఈ చిత్ర నిర్మాతలలో ఒకరైన భాను ప్రతాప గతంలో బన్నీ వాస్ తో కలిసి తండేల్ కి పని చేసి, బ్లాక్ బస్టర్‌ను అందించారు. ఈ ద్వయం 'ఆయ్', 'సింగిల్' వంటి సినిమాలతో తమ విజయ పరంపరను కొనసాగిస్తూ, ఈ ప్రాజెక్ట్ పై అంచనాలను పెంచుతున్నారు. 'హాయ్ నాన్న' వంటి బ్లాక్ బస్టర్ చిత్రాన్ని అందించిన వైరా ఎంటర్‌టైన్మెంట్స్ సంస్థ చేతులు కలపడం ఈ ప్రాజెక్ట్ కి అదనపు బలాన్ని చేకూరుస్తుంది. తాజాగా ఆవిష్కరించబడిన ఆసక్తికరమైన ప్రీ-లుక్ పోస్టర్.. ఉత్సుకతను రేకెత్తించడంతో పాటు, నవ్వులను చిందించేలా ఉంది. ఎరుపు రంగు టోపీలు, నీలి రంగు ముసుగులు ధరించి వరుసగా నిల్చొని ఉన్న కొందరు వ్యక్తులతో కూడిన ఈ పోస్టర్.. ఫన్, మిస్టరీ, మ్యాడ్‌నెస్‌తో రోలర్‌కోస్టర్‌ను సూచిస్తుంది. జూన్ 6న ఫస్ట్ లుక్ ని విడుదల చేయనున్నట్లు పోస్టర్ లో ప్రకటించిన నిర్మాతలు.. సరికొత్త వినోదాత్మక చిత్రాన్ని అందించనున్నట్లు హామీ ఇచ్చారు. ఈ చిత్రంతో విజయేంద్ర ఎస్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. కళ్యాణ్ మంతిన, భాను ప్రతాప, డా. విజయేందర్ రెడ్డి తీగల నిర్మిస్తున్న ఈ సినిమాకి సోమరాజు పెన్మెత్స సహ నిర్మాత. ఆర్.ఆర్. ధ్రువన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్‌గా సిద్ధార్థ్ ఎస్.జె, ఎడిటర్‌గా పీకే, ఆర్ట్ డైరెక్టర్‌గా గాంధీ నడికుడికర్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా రాజీవ్ కుమార్ రామా, కాస్ట్యూమ్ డిజైనర్‌గా శిల్పా టంగుటూరు వ్యవహరిస్తున్నారు.

## జూన్ 13న "కట్టప్ప జడ్జిమెంట్"

అపోలో ప్రొడక్షన్స్ పతాకంపై రావూరి వెంకటస్వామి నిర్మాతగా బాహుబలి కట్టప్ప సత్యరాజ్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం "కట్టప్ప జడ్జిమెంట్". తీర్పుగల్ విర్కపడుమ్ తమిళ చిత్రాన్ని తెలుగులో కట్టప్ప జడ్జిమెంట్ పేరుతో తెలుగు ప్రేక్షకులకు అందిస్తున్నారు నిర్మాత వెంకట స్వామి. బాహుబలి కట్టప్ప అంటే తెలుగులో తెలియని ప్రేక్షకులు వుండరు. అంతలాఎడతెగని అనుబంధం ఉంది తెలుగులో సత్య రాజ్‌కి. సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం యు/ఏ సర్టిఫికెట్ అందుకుంది. జూన్ 13న తెలుగులో విడుదల చేయడానికి నిర్మాత ఏర్పాట్లు చేస్తు న్నారు. ప్రత్యర్థి పాత్రలో మధుసూదనరావు అద్భుతంగా నటిం చారు. పూర్తి మాస్ ఎలిమెంట్స్‌తో రూపొందిన ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టు కుంటుంది అనడంలో సందేహం లేదు. కట్టప్ప ఏ విష యంలో ఎలాంటి జడ్జిమెంట్ ఇచ్చాడో వెండి తెరపై చూసి తెలుసుకోండి. ఈ చిత్రానికి ధరన్ దర్శకత్వం వహించారు.





# ఎ.ఎమ్.రత్నంకు పవన్ ఊరట

టాలీవుడ్ లో ఒకప్పుడు భారీ రెమ్యూనరేషన్ తీసుకునే హీరోగా రికార్డులు క్రియేట్ చేసిన పవన్ కళ్యాణ్ ప్రస్తుతం తన ఫోకస్ మొత్తం ఏపీ రాజకీయాలపైనే ఉంది. రాజకీయాలతో బిజీగా ఉన్న పవన్ కళ్యాణ్ కు ఇప్పుడు సినిమాలు చేసేంత తీరిక ఉండటం లేదు. అందుకే ఒప్పుకున్న సినిమాలను పూర్తి చేయడానికి కూడా పవన్ కు వీలు పడటం లేదు. పవన్ చేతిలో ప్రస్తుతం పలు ప్రాజెక్టులుండగా వాటిలో అన్నింటికంటే ముందు మొదలైన సినిమా హరి హర వీరమల్లు. ఎప్పుడో కరోనాకు ముందు మొదలైన ఈ సినిమా ప్రొడక్షన్ లోనే నాలుగేళ్లుంది. దీంతో వీరమల్లు సినిమాకు నిర్మాతకు బడ్జెట్ విపరీతంగా పెరిగింది. మొత్తానికి ఇటీవలే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా జూన్ 12న రిలీజ్ అవుతుందన్నారు. హమ్మయ్యా ఇన్నేళ్లకు వీరమల్లు రిలీజ్‌కు నోచుకుందని సంతోషించే లోపు ఇప్పుడు మరోసారి ఈ సినిమా వాయిదా పడుతుంది. సీజీ వర్క్ ఇంకా పూర్తవనందున వీరమల్లుని జులైకి వాయిదా వేసినట్టు తెలుస్తోంది. దీంతో నిర్మాతకు మరోసారి తలనొప్పి మొదలైంది. అసలే సినిమాకు భారీ ఖర్చైందనుకుంటుంటే ఇప్పుడు మరోసారి సినిమా వాయిదా పడటం వల్ల నిర్మాతకు ఆ ఖర్చు ఇంకాస్త పెరగనుంది. ఐదేళ్లుగా పవన్ కళ్యాణ్‌ను, వీరమల్లు సినిమాను మాత్రమే నమ్ముకుని దానిపైనే ఉన్న నిర్మాత రత్నం నష్టాన్ని గుర్తించి పవన్ తన వంతు సాయాన్ని చేస్తున్నట్టు తెలుస్తోంది. అందులో భాగంగానే పవన్ వీరమల్లు కోసం తీసుకున్న అడ్వాన్స్ రూ.11 కోట్లను వెనక్కి ఇవ్వనున్నాడని సమాచారం. ఇది నిర్మాత రత్నంకు ఎంతో ఊరటనిచ్చే విషయం. ఇప్పటివరకు వీరమల్లు కోసం పెట్టుబడి పెట్టడం తప్పించి లాభాలను అందుకోని ఈ సినిమాకు పవన్ తీసుకున్న అడ్వాన్సును కూడా వెనక్కి ఇవ్వడమంటే రత్నంకు ఇదెంతో పెద్ద విషయం. మామలూగా ఒక్కో సినిమాకీ రూ.75 కోట్లు తీసుకునే పవన్ ఈ సినిమా కోసం రూ.50 కోట్లే తీసుకోనుండగా, అందులో అడ్వాన్సుగా రూ.11 కోట్లు తీసుకున్నాడట.



## నా ఆలోచనలు, స్వరాలన్నీ 'సయ్యారా'లో ఉన్నాయి

యష్ రాజ్ ఫిల్మ్స్ నిర్మాణంలో మోహిత్ సూరి తెరకెక్కించిన చిత్రం 'సయ్యారా'. వైఆర్ఎఫ్ బ్యానర్ నుంచి వచ్చే ప్రేమ కథా చిత్రాలకు ఉండే ఫాలోయింగ్, క్రేజ్ అందరికీ తెలిసిందే. ప్రేక్షకుల అంచనాలకు తగ్గట్టుగానే ఈ 'సయ్యారా' చిత్రాన్ని రూపొందించారు. అహాన్ పాండేను హిందీ చిత్ర పరిశ్రమకు ఈ చిత్రంతోనే హీరోగా పరిచయం చేయనున్నారు. రీసెంట్‌గా టీజర్‌ను విడుదల చేసిన సంగతి తెలిసిందే. టీజర్ విడుదలైనప్పటి నుంచి 2025లో అందరూ ఎంతో ఆసక్తిగా ఎదరుచూసే రొమాంటిక్ మూవీగా మారింది



సైయారా. ఓ వైపు మోహి త్‌సూరి, మరోవైపు యష్ రాజ్ ఫిల్మ్స్ ..ఇద్దరూ అద్భుతమైన ప్రేమకథలను రూపొందించటంలో సుప్ర సిద్ధులు. వీరిద్దరి కలయికలో ఇప్పుడు వస్తున్న ప్రేమకథా చిత్రం సైయారా కు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన వస్తోంది. హీరోహీరోయిన్ మధ్య కెమిస్ట్రీ ఆకట్టుకుంటోంది. యష్‌రాజ్ ఫిల్మ్స్'సయ్యారా' మూవీ నుంచి టైటిల్ ట్రాక్‌ను విడుదల చేసింది. ఐదేళ్ల నుంచి ఎంతో జాగ్రత్తగా సేకరించి, శ్రద్ధగా రూపొందించిన పాటలు, ఆలోచనలు, స్వరాలన్నీ ఈ సిని మాలో ఉన్నాయని డైరెక్టర్ మోహిత్ సూరి పేర్కొన్నారు. ఇంకా ఆయన మాట్లా డుతూ "నాకు ఎంతో దగ్గరైన స్నేహితులకు మాత్రమే తెలిసిన విషయమేమంటే నేను కొత్త మ్యూజిక్ డైరెక్టర్స్, సింగర్స్‌ని కలవటానికి ఇష్టపడుతుంటాను. పుస్తకాలను ఎంతో ఇష్టంగా చదివేవాళ్లు పుస్తకాలను ఎలాగైతే సేకరిస్తారో నేను అలాగే పాటలను, స్వరాలను సేకరిస్తుంటాను. సయ్యారా సినిమా విషయానికి వస్తే నేను ఐదేళ్లుగా సేకరించిన పాటలు, ఆలోచనలు, స్వరాలన్నీ ఈ ఆల్బమ్‌లో ఉన్నాయి. మనసుని తాకేలా, సరికొత్త, ఆహ్లాదకరమైన ఆల్బమ్‌ను సయ్యారా సిని మాతో అందించాలనుకుంటున్నాను. కొత్తవారితో చేస్తున్న ఈ సినిమాలో పాట లన్నీ.. సరికొత్త రొమాంటిక్ ఆల్బమ్‌ను సిద్ధం చేయాలనుకుని చేసినవే. ఈ పాటలు నా హృదయానికెంతో దగ్గరైనవి.

## మృణాల్ ఆశలన్నీ ఆ సినిమా మీదే?

**బాలీవుడ్‌లో రాణిస్తూ సీతారామంతో తెలుగు ఎంట్రీ ఇచ్చిన భామ మృణాల్ ఠాకూర్. ఆమె చేస్తున్న సినిమాల సంఖ్య తక్కువే అయినా ఇంపాక్ట్ మాత్రం బాగుంది. తెలుగులో సీతారామం హిట్ కాగా నెక్స్ వచ్చిన హాయ్ నాన్నతో కూడా సక్సెస్ అందుకుంది. ఐతే థర్డ్ మూవీగా చేసిన ది ఫ్యామిలీ స్టార్ మాత్రం నిరాశపరిచింది. ఆ సినిమా తర్వాత మృణాల్ నెక్స్ ఛాన్స్ అందుకోవడానికి కాస్త టైం తీసుకుంది. మరి అవకాశాలు రాలేదా లేదా తనకు నచ్చిన కథలు రాలేదా అన్నది తెలియదు కానీ అమ్మడు ఏడాది దాకా టైం తీసుకుంది.**

ఐతే లేటెస్ట్ గా అడివి శేష్ హీరోగా వస్తున్న డెకాయిట్ ఛాన్స్ అందుకుంది మృణాల్ ఠాకూర్. డెకాయిట్ అంటూ ఒక లవ్ స్టోరీ విత్ యాక్షన్ మూవీతో రాబోతున్నారు. అడివి శేష్ చేస్తున్న ప్రతి సినిమా సంథింగ్ స్పెషల్ గా ఉంటుంది. ఓ పక్క గూఢచారి 2 సినిమా చేస్తూనే మరోపక్క డెకాయిట్ ని చేస్తున్నాడు అడివి శేష్. శేష్ తో మృణాల్ జత కడుతూ వస్తున్న డెకాయిట్ సినిమా నుంచి వచ్చిన టీజర్ అంచనాలను పెంచింది. ఐతే మృణాల్ చేతిలో ఉన్న ఏకైక తెలుగు సినిమా డెకాయిట్ మాత్రమే. అందుకే ఆ సినిమా మీదే తన ఆశలన్నీ పెట్టుకుంది అమ్మడు. డెకాయిట్ హిట్ పడితే మరికొన్ని అవకాశాలు వస్తాయి. ఐతే కథల ఎంపికలో మృణాల్ ఠాకూర్ కూడా తన ప్రత్యేకత చాటుతుంది. రెగ్యులర్ సినిమాల్లా కాకుండా హీరోయిన్ గా ఎంతోకొంత ఇంపాక్ట్ చూపించే కథలనే ఆమె సెలెక్ట్ చేసుకుంటుంది. ఐతే ఆ తర్వాత సినిమాలే ఆమె పాపులారిటీ కొనసాగించలేకపోయాయి. డెకాయిట్ సక్సెస్ అయితే మృణాల్ మళ్లీ టాలీవుడ్ లో వరుస సినిమాలు చేసే ఛాన్స్ ఉంటుంది. ఐతే తెలుగు సినిమాలు చేస్తున్నా కూడా బాలీవుడ్ లో కూడా ప్రాజెక్ట్ లు చేస్తుంది మృణాల్ ఠాకూర్. అమ్మడు చేస్తున్న సినిమాల మీద ఆడియన్స్ ఆసక్తిగా ఉంటున్నారు. తెలుగు, హిందీ భాషల్లో మృణాల్ కి మంచి ఫ్యాన్ బేస్ ఏర్పడింది.

## జూన్ 6న 'ఢీ' రీ రిలీజ్

డైనమిక్ స్టార్ విష్ణు మంచు హీరోగా, జెనీలియా హీరోయిన్‌గా శ్రీనువైట్ల తెరకెక్కించిన చిత్రం 'ఢీ'. 2007లో విడుదలైన ఈ మూవీ బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచింది. ఈ సినిమాలో శ్రీహరి పాత్ర, బ్రహ్మానందం కామెడీ, సునీల్ ట్రాక్ ఆడియెన్స్‌ను ఎంతగా మెప్పించిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈ చిత్రంలో విష్ణు కామెడీ టైమింగ్‌కు కాసుల వర్షం కురిసింది. విష్ణు మంచు కెరీర్‌లోనే బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచిన 'ఢీ' మూవీని జూన్ 6వ తేదీన రీ రిలీజ్ చేస్తున్నారు. ప్రస్తుతం టాలీవుడ్‌లో రీ రిలీజ్‌ల ట్రెండ్ నడుస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో విష్ణు నుంచి వచ్చిన ఈ కామెడీ బ్లాక్ బస్టర్ సినిమాను మళ్లీ ఆడియెన్స్ ముందుకు తీసుకురావాలని మేకర్లు ఫిక్స్ అయ్యారు. ఈ క్రమంలోనే ఈ వారంలో థియేటర్లోకి ఢీ మూవీని మళ్లీ అందించబోతోన్నారు. అసలే ఇప్పుడు విష్ణు తన డ్రీమ్ ప్రాజెక్ట్ అయిన 'కన్నప్ప' ప్రమోషన్స్‌లో ఉన్నారు. విష్ణు ఈ కన్నప్ప చిత్రంతో సందడి చేసే కంటే ముందే మళ్లీ 'ఢీ'తో మరోసారి అందరినీ మెప్పించనున్నారు. 'కన్నప్ప' చిత్రాన్ని జూన్ 27న భారీ ఎత్తున రిలీజ్ చేయబోతోన్న సంగతి తెలిసిందే.



## జూన్ 6న 'పాడేరు 12వ మైలు'

ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం పాడేరు శ్రీ మోదకొండమ్మ తల్లి ఆశీసులతో సాయి లక్ష్మీ గణపతి మూవీ క్రియేషన్స్ బ్యానర్ పై సత్యం రాజేష్, శ్రవణ్ , కాలకేయ ప్రభాకర్ ప్రధాన పాత్రల్లో ఎన్. కె దర్శకత్వంలో గ్రంధి త్రినాధ్ ప్రొడ్యూసర్ గా లోతేటి కృష్ణ కో ప్రొడ్యూసర్ గా సుహాన హీరోయిన్ గా నటిస్తోన్న చిత్రం 'పాడేరు 12వ



మైలు' అన్ని కార్యక్ర మాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం జూన్6న థియే టర్స్‌లో గ్రాండ్‌గా విడు దల కాబోతోంది. తాజాగా ఈ చిత్ర ట్రైలర్ ను నటకిరీటి రాజేంద్రప్రసాద్ విడుదల చేశారు. ఈ సం దర్భంగా రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ... పాడేరు 12వ మైలు సినిమా ట్రైలర్ చాలా చక్కగా ఉంది, సినిమా కూడా అందరిని అలరి స్తుందని ఆశిస్తున్నాను, డైరెక్టర్ ఎన్.కె అలాగే నిర్మాత గ్రంధి త్రినాధ్‌కు మంచి పేరు రావాలని, ఇలాంటి మరిన్ని కొత్త కాన్సెప్ట్ సినిమాలు రావాలని కోరుకుంటున్నాను, జూన్6న అందరూ ఈ సినిమాను థియేటర్స్ లో చూసి ఆనందించాలని అన్నారు. ఈ సందర్భంగా నిర్మాత గ్రంధి త్రినాధ్ మాట్లాడుతూ... పాడేరు 12వ మైలు సినిమా బాగ వచ్చింది, డైరెక్టర్, యాక్టర్స్ అందరూ బాగా సపోర్ట్ చెయ్యడంతోనే మా సినిమా ఇంత కలర్ ఫుల్ గా ఉంది, శ్రీ పాడేరు మొదకొండమ్మ తల్లి బ్లెస్సింగ్స్ మా పై ఎప్పుడూ ఇలానే ఉండాలని, ప్రేక్షకులు, మీడియా వారు మా సినిమాను తప్పకుండా పాజిటీవ్‌గా రిసీవ్ చేసుకుంటారనే నమ్మకం ఉంది, ఇదివరకు మేము విడు దల చేసిన టీజర్, సాంగ్స్‌కు మంచి రెస్పాన్స్ లభించింది, సినిమా కూడా నచ్చుతుందని నమ్మకంగా ఉందన్నారు.

## "అందాల రాక్షసి" జూన్ 13న రీరిలీజ్

ప్రేక్షకుల మనసుల్ని గెలిచిన కల్ట్ క్లాసిక్ హిట్ 'అందాల రాక్షసి' మరోసారి అలరించడానికి సిద్ధమైంది. ఈ ఎవర్ గ్రీన్ లవ్ స్టోరీ జూన్ 13న రీరిలీజ్ కాబోతోంది. నవీన్ చంద్ర, రాహుల్ రవీంద్రన్, లావణ్య త్రిపాఠి ప్రధాన పాత్రలు పోషించిన ఈ చిత్రానికి హను రాఘవపూడి దర్శకత్వం వహించారు. వారాహి చలనచిత్రం బ్యానర్‌పై సాయి కొర్రపాటి, ఎస్.ఎస్. రాజమౌళి నిర్మించిన ఈ చిత్రం ఆగస్టు 10, 2012 న విడుదలై ఘన విజయాన్ని సాధించింది. భిన్నమైన ప్రేమ కథ, లోతైన భావోద్వేగాలతో ప్రేక్షకుల మనసులో నిలిచిపోయేలా ఈ సినిమా అద్భుతంగా తెరకెక్కించారు దర్శకుడు హను రాఘవపూడి. రధన్ మ్యూజిక్ ఎవర్ గ్రీన్ గా నిలిచింది. ఇందులో పాటలన్నీ సూపర్ హిట్ గా ఆకట్టుకున్నాయి.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044